


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com





visit us @ http://epaper.suryaa.com
శనివారం | 2 డిసెంబర్ 2023 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 41
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

ఆనుగ్రహం


శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - శరత్ ఋతువు, కార్తీక మాసం బహుళ పంచమి సా.4.33, పుష్యమి రా.7.03 వర్జ్యం. లేదు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు, దుర్ముహూర్తం ఉ.6.17 నుంచి 7.54 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు


5 లో

- రాణించిన దిగ్గజ కంపెనీలు
- 493 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 135 పాయింట్లు పెరిగిన నిఫ్టీ

## తీరం దాటనున్న మిచౌంగ్ తుఫాన్


6 లో

- ఏపీ సహా మూడు రాష్ట్రాలకు తుఫాను ముప్పు
- తమిళనాడులో రెండు రోజుల నుంచి భారీ వర్షాలు
- నీట మునిగిన చెన్నై నగరంలోని పలు ప్రాంతాలు
- 4 సాయంత్రం తీరం దాటనున్న తుఫాను

# నీళ్లు ఆపేయండి

- నాగార్జునసాగర్ నుండి ఏపీకి 15 టీఎంసీల నీటిని విడుదలకు ఒప్పందం
- నవంబర్ 30 వరకు ముందు అడగకుండా ఎలా నీటిని విడుదల చేస్తారన్న కేఆర్ఎంబీ
- అక్టోబర్ 10 నుండి 20 వరకు ఐదు టీఎంసీలు, జనవరి 8 నుండి 18 వరకు 5 టీఎంసీలు
- ఏప్రిల్ 8 నుండి 24 వరకు ఐదు టీఎంసీలు వాడుకునే విధంగా ఒప్పందం చేసుకున్న ఇరు రాష్ట్రాలు


2 లో

నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి నీరు తీసుకోవడం ఆపాలని ఏపీ ప్రభుత్వాన్ని కృష్ణా బోర్డు (కేఆర్ఎంబీ) ఆదేశించింది. ఈ మేరకు ఏపీ జలవనరుల శాఖ ముఖ్యకార్యదర్శికి కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి లేఖ రాశారు. అక్టోబర్ నెల కోసం అడిగిన 5 టీఎంసీల నీటిలో ఇప్పటికే 5.01 టీఎంసీల నీటిని విడుదల చేసినట్లు లేఖలో పేర్కొన్నారు. నవంబర్ 30వ తేదీ తర్వాత నీటి విడుదలపై ఏపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి వినతి అందలేదని స్పష్టం చేశారు. మరో వైపు నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ డ్యామ్ వద్ద పోలీసు పహారా కొనసాగుతోంది.

## జాతి కోసం పనిచేసే శక్తినివ్వమని ప్రార్థించా

- ప్రపంచంలోనే భారతదేశం అగ్రస్థానంలో ఉండాలి
- తిరుమలలో శ్రీవారి దర్శనం అనంతరం మీడియాతో చంద్రబాబు నాయుడు
- తిరుమల శ్రీవారిని దర్శించుకున్న చంద్రబాబు దంపతులు

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు శుక్రవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. సతీమణి భువనేశ్వరితో కలిసి దర్శనం చేసుకున్నారు. అంతకుముందు వైకుంఠం కాంప్లెక్స్ వద్ద వారికి టీటీడీ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేశారు. శ్రీవారి దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో చంద్రబాబు దంపతులకు అర్చకులు వేదాశీర్వచనం పలికారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను వారికి అందజేశారు. చంద్రబాబు వెంట మాజీ మంత్రి అమర్నాథరెడ్డితో పాటు పలువురు నేతలు ఉన్నారు. అలిపిరి వద్ద దాడి జరిగినప్పుడు శ్రీవారే కాపాడారని చంద్రబాబు అన్నారు. తిరుమల శ్రీవారి దర్శనానంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.


2 లో

## పాక్, బంగ్లా సరిహద్దులు సురక్షితం


6 లో

- వచ్చే రెండేళ్లలో ఆ సరిహద్దుల్లో సంపూర్ణ భద్రత
- అక్కడ 60 కిమీ మేర కంచెల ఏర్పాటు జరుగుతోంది
- సరిహద్దులు సురక్షితంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం
- హెూమ్ మంత్రి స్పష్టీకరణ

## సీఎంను కలవండి

- తమిళనాడు గవర్నర్‌కు సుప్రీం కోర్టు ఆదేశం
- అసెంబ్లీ రెండోసారి ఆమోదించిన బిల్లులను గవర్నర్ రాష్ట్రపతికి పంపడమేంటి?
- విచారణను 11కు వాయిదా వేసిన ధర్మాసనం


6 లో

## రాజ్ భవన్‌లో నాగాలాండ్ వ్యవస్థాపక వేడుకలు



విజయవాడ రాజ్ భవన్ లో శుక్ర వారం నాగాలాండ్ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాజ్ భవన్‌లోని దర్బార్ హాల్‌లో జరిగిన నాగాలాండ్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ నాగాలాండ్ రాష్ట్రం ఏడాది పొడవునా ఉత్సవాలతో నిండి ఉంటుందని, అన్ని తెగలు తమ తమ పండుగలను రంగులు, సంగీతం , నృత్యాలతో జరుపుకుంటారని అన్నారు.

## సాగర్‌పై ఏపీ చర్యలు న్యాయమైనవే

- తెలుగు రాష్ట్రాల మధ్య వైరుధ్యాలు సృష్టించవద్దు
- రాష్ట్ర విభజన తరువాత నదీ జలాలను కూడా విభజించారు
- ఆంధ్రా హక్కులను నీరు గార్చేలా మాట్లాడటం దారుణం
- తెలంగాణలో ఏ పార్టీని గెలిపించాల్సిన అవసరం మాకు లేదు
- ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు

నాగార్జున సాగర్ డ్యామ్ అంశంపై తప్పుడు రాతలు రాస్తున్నారని, తెలుగు రాష్ట్రాల మధ్య వైరుధ్యాలు సృష్టించవద్దని మంత్రి అంబటి రాంబాబు కొన్ని మీడియా సంస్థలకు హితవు పలికారు. శుక్రవారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ వ్యవహారానికి రాజకీయపరమైన ముడిపెట్టడం తగదని, తెలంగాణలో ఏ పార్టీ వచ్చినా తమకు సంబంధం లేదని అన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఆ ప్రభుత్వంతో సత్సంబంధాలు ఉంటాయి. తెలంగాణలో మా పార్టీ లేదు. అక్కడ మేం పోటీ చేయలేదు. అలాంటప్పుడు ఏపార్టీని ఓడించాల్సిన అవసరం మాకు ఉండదు కదా. మా వాటాకు మించి ఒక్క నీటి బొట్టును మేము వాడుకోమ ని మంత్రి అంబటి స్పష్టం చేశారు. నాగార్జున సాగర్‌పై దండయాత్ర చేసినట్టు ఎల్లోమీడియా వార్తలు రాసింది. ఎవరిష్టం వచ్చినట్టు వారు రాశారు, టీవీల్లో చూపించారు. నిన్న మేము చేపట్టిన చర్య న్యాయమైనది, ధర్మమైనది. రాష్ట్ర విభజ తర్వాత నదీ జలాలను కూడా విభజించారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులు ఉమ్మడిగా ఉన్నాయి.


2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అంతా ఇంతే!



ఇక ఓటర్లకు భయపడాల్సిన పనేం ఉంది సార్ మనకు

# మత్స్యకారుల్ని గాలికొదిలేశారు

- మత్స్యకార యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- కాకినాడలో మత్స్యకారుల పిల్లల కోసం ప్రత్యేక రెసిడెన్షియల్ కళాశాల ఏర్పాటు చేస్తాం
- నారా లోకేష్‌ను కలిసిన కాకినాడ మత్స్యకారులు
- లోకేష్‌ను కలిసిన కాకినాడ మినీవ్యాన్ ఓనర్స్ యూనియన్ ప్రతినిధులు
- యువ గళం పాదయాత్రలో దివ్యాంగులతో సమావేశమైన లోకేష్


2 లో

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కాకినాడ మత్స్యకారులు కలిశారు. నారా లోకేష్ మీడియాతో మాట్లాడుతూ కాకినాడలో అత్యధిక జనాభా కలిగిన మత్స్యకారుల సంక్షేమాన్ని జగన్ ప్రభుత్వం గాలికొదిలేసిందన్నారు. కుర్చీలేని కార్పొరేషన్ ఏర్పాటుచేసి ఎటువంటి నిధులు కేటాయించకుండా తీవ్రంగా దగా చేసిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆదరణ పథకం కింద మత్స్యకారులకు సబ్సిడీపై బోట్లు, వలలు, ఇతర పనిముట్లు అందజేశామన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక మత్స్య సంపదను అమ్ముకునేందుకు అనువైన షెడ్లు ఏర్పాటు చేస్తామని నారా లోకేష్ తెలిపారు.

# మనకు యువతే పెద్ద బలం

- నన్ను, నా భావజాలాన్ని నమ్మే యువత వెంట వస్తున్నారు
- సినిమాలు ఆపేసినా, బెదిరించినా ఏనాడూ ఢిల్లీ పెద్దల సాయం కోరలేదు
- హైదరాబాద్‌లో యువత ఓటింగ్‌కు దూరంగా ఉండటం చాలా బాధ కలిగించింది

ఆంధ్రప్రదేశ్‌లో జనసేనకు ఇవాళ ఆరున్నర లక్షల క్యాడర్ ఉందని, యువతే పెద్ద బలమని ఆపార్టీ అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన జనసేన విస్తృత స్థాయి సమావేశంలో పవన్ పాల్గొని ప్రసంగించారు.


2 లో

సూర్య
విజయవాడ
శనివారం
2 డిసెంబర్ 2023


# రాజ్ భవన్‌లో నాగాలాండ్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : విజయవాడ రాజ్ భవన్ లో శుక్ర వారం నాగాలాండ్ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాజ్ భవన్‌లోని దర్బార్ హాల్‌లో జరిగిన నాగాలాండ్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ నాగాలాండ్ రాష్ట్రం ఏడాది పొడవునా ఉత్సవాలతో నిండి ఉంటుందని, అన్ని తెగలు తమ తమ పండుగలను రంగులు, సంగీతం , నృత్యాలతో జరుపుకుంటారని అన్నారు. ఇది శక్తివంతమైన సంస్కృతులు, సంప్రదాయాల మొజాయిక్. పండుగల పండుగగా పిలవబడే హార్న్‌బిల్ పండుగ నాగాలాండ్ యొక్క గొప్ప సంస్కృతిని, జీవనశైలిని ప్రతిబింబిస్తుందన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణం, పచ్చని కొండలు, క్రాస్ క్రాసింగ్ నదులు, విడదీయబడిన సరస్సులు, శక్తివంతమైన సంస్కృతి కారణంగా రాష్ట్రం పర్యాటకుల స్వర్గధామం అన్నారు. రంగురంగుల హస్తకళలు , అనేక పండుగలు. 'ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్'లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని, దేశంలోని ప్రజలందరి మధ్య బలమైన బంధాన్ని, బంధాన్ని పెంపొందించడంతో పాటు వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల మధ్య పరస్పర అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గవర్నర్ తెలిపారు.

# జాతి కోసం పనిచేసే శక్తినివ్వమని ప్రార్థించా


**● ప్రపంచంలోనే భారతదేశం అగ్రస్థానంలో ఉండాలి ● తిరుమలలో శ్రీవారి దర్శనం అనంతరం మీడియాతో చంద్రబాబు నాయుడు ● తిరుమల శ్రీవారిని దర్శించుకున్న చంద్రబాబు దంపతులు**





తిరుమల, సూర్య ప్రత్యేక ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు శుక్రవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. సతీమణి భువనేశ్వరితో కలిసి దర్శనం చేసుకున్నారు. అంతకుముందు వైకుంఠం కాంప్లెక్స్ వద్ద వారికి టీటీడీ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేశారు. శ్రీవారి దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో చంద్రబాబు దంపతులకు అర్చకులు వేదాశీర్వచనం పలికారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను వారికి అందజేశారు. చంద్రబాబు వెంట మాజీ మంత్రి అమర్నాథరెడ్డితో పాటు పలువురు నేతలు ఉన్నారు. అలిపిరి వద్ద దాడి జరిగినప్పుడు శ్రీవారే కాపాడారని చంద్రబాబు అన్నారు. తిరుమల శ్రీవారి దర్శనానంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. త్వరలోనే నా కార్యాచరణ ప్రకటిస్తాను. ప్రజలకు సేవ చేసే శక్తి, సామర్థ్యాలు ఇవ్వాలని శ్రీవారిని వేడుకున్నాను. కష్టం వచ్చినప్పుడు స్వామివారిని మొక్కుకున్నాను. ధర్మాన్ని కాపాడాలని ప్రార్థించాను. ప్రపంచంలోనే భారతదేశం అగ్రస్థానంలో ఉండాలి. తెలుగుజాతి ప్రపంచంలోనే నంబర్ వన్‌గా ఉండాలని కోరుకున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. వెంకటేశ్వర స్వామి పాదాల చెంత పుట్టి అంచెలంచెలుగా ఎదిగి ప్రజా సేవకు అంకితమయ్యా. వెంకటేశ్వర స్వామి మా ఇంటి దైవం, ఏ పనైనా ఆయన్ను తలచుకునే ప్రారంభిస్తా. 2003 శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో అలిపిరిలో నాపై దాడి జరిగినపుడు నాకు ఆ వెంకటేశ్వర స్వామి ప్రాణ భిక్ష పెట్టారు. మొన్న నాకు కష్టం వచ్చినపుడు కూడా వెంకటేశ్వరస్వామికి మొక్కుకున్నా. మొదటగా ఆయన దర్శనం చేసుకున్న తర్వాతే మిగతా కార్యక్రమాలు చేపట్టాలి అని అనుకున్నా. భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో ఉండాలనేది, అందులో తెలుగుజాతి నెం - 1 గా ఉండాలనేది నా ఆకాంక్ష. ప్రపంచంలోనే అత్యున్నత నాగరికత భారత దేశం సొంతం. అందులో తెలుగుజాతి ప్రత్యేకం. తెలుగు జాతి అగ్రస్థానంలో ఉండాలని స్వామిని కోరుకున్నా. తెలుగు జాతిని అత్యున్నత స్థాయికి తీసుకువెళ్లాలనే నా సంకల్పానికి శక్తిని ప్రసాదించమని దేవున్ని ప్రార్థించా. నా కష్ట సమయంలో తెలుగు రాష్ట్రాల ప్రజలతో పాటు ప్రపంచంలోని వివిధ దేశాలలోని తెలుగు ప్రజలు మద్దతుగా నిలిచారు. వారందరికీ ధన్యవాదాలు. మనం చేసే పనులకు దైవ సంకల్పం, సహకారం ఉండాలి అప్పుడే అవి విజయవంతం అవుతాయని చంద్రబాబు నాయుడు అన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలు కూడా చంద్రబాబు తో కలిసి దర్శనం చేసుకున్నారు.

# సాగర్ నుంచి నీరు తీసుకోవడం ఆపాలి



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి నీరు తీసుకోవడం ఆపాలని ఏపీ ప్రభుత్వాన్ని కృష్ణా బోర్డు (కేఆర్ఎంబీ) ఆదేశించింది. ఈ మేరకు ఏపీ జలవనరుల శాఖ ముఖ్యకార్యదర్శికి కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి లేఖ రాశారు. అక్టోబర్ నెల కోసం అడిగిన 5 టీఎంసీల నీటిలో ఇప్పటికే 5.01 టీఎంసీల నీటిని విడుదల చేసినట్లు లేఖలో పేర్కొన్నారు. నవంబర్ 30వ తేదీ తర్వాత నీటి విడుదలపై ఏపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి వినతి అందలేదని స్పష్టం చేశారు. మరో వైపు నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ డ్యామ్ వద్ద పోలీసు పహారా కొనసాగుతోంది. ముళ్లకంచెల నడుమ సాగర్ డ్యామ్‌పై పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఏపీ వైపు భారీగా పోలీసులు మోహరించారు. ఆ రాష్ట్రానికి చెందిన సుమారు 1200 మంది పోలీసులు అక్కడ ఉన్నారు. తెలంగాణ పోలీసులు కూడా అక్కడికి పెద్ద ఎత్తున చేరుకున్నారు. కృష్ణా బోర్డు అధికారులు సాగర్ వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

**వివాదానికి కారణమేంటి? :** రాష్ట్ర విభజన సమయంలో కృష్ణా, గోదావరి నదీ బోర్డులు ఏర్పాటయ్యాయి. ఆ సమయంలో శ్రీశైలం జలాశయాన్ని ఆంధ్రప్రదేశ్, నాగార్జునసాగర్‌ను తెలంగాణ నిర్వహించాలనే నిర్ణయం వెలువడింది. ఈ నిర్ణయం సరిగా అమలు కాలేదు. శ్రీశైలం జలాశయంలో ఎడమ విద్యుత్తు కేంద్రం, తదితరాలను తెలంగాణ రాష్ట్రమే నిర్వహించుకుంటోంది. అటువైపు ఆంధ్రప్రదేశ్ అధికారులను రానివ్వడం లేదు. అదే సమయంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టులో 26 గేట్లకు 13 గేట్లు ఆంధ్రప్రదేశ్ భూభాగంలో ఉంటాయి. కుడి కాలువ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు నీళ్లు కూడా తెలంగాణ అధికారులే విడుదల చేస్తున్నారు.

# మనకు యువతే పెద్ద బలం

**● నన్ను, నా భావజాలాన్ని నమ్మే యువత వెంట వస్తున్నారు ● సినిమాలు ఆపేసినా, బెదరించినా ఏనాడూ ఢిల్లీ పెద్దల సాయం కోరలేదు ● నేను ఏం చేసినా దేశ సమగ్రత గురించే ఆలోచిస్తా ● హైదరాబాద్‌లో యువత ఓటింగ్‌కు దూరంగా ఉండటం చాలా బాధ కలిగించింది ● జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్**



గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో జనసేనకు ఇవాళ ఆరున్నర లక్షల క్యాడర్ ఉందని, యువతే పెద్ద బలమని ఆపార్టీ అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన జనసేన విస్తృత స్థాయి సమావేశంలో పవన్ పాల్గొని ప్రసంగించారు. మన పార్టీకి యువత బలం చూసి భాజపా పెద్దలే ఆశ్చర్యపోయారు. కార్యకర్తల చిత్తశుద్ధి వల్లే జనసేనకు ఢిల్లీలోనూ గుర్తింపు వచ్చింది. నన్ను, నా భావజాలాన్ని నమ్మే యువత వెంట వస్తున్నారు. ఇంతమంది అభిమానుల బలం ఉందని మనకు గర్వం రాకూడదు. పొరుగు రాష్ట్రాల యువత కూడా మనకు మద్దతిస్తున్నారు. యువత ఆదరణ చూసే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో 8 చోట్ల పోటీ చేశాం. ఖమ్మం, మధిర, కూకట్‌పల్లి, దుబ్బాక ఎక్కడికెళ్లినా యువత పెద్ద ఎత్తున తరలివచ్చి మద్దతిచ్చారు. వైసీపీకి భావజాలం లేదు. ఎందుకోసం పనిచేస్తున్నారో వారికే తెలియదు. అన్న ముఖ్యమంత్రి కావాలి. అందుకోసం పనిచేస్తున్నాం అని చెబుతారు. నేను ఏం చేసినా దేశ సమగ్రత గురించే ఆలోచిస్తా. సమాజాన్ని ఎలా చూస్తామనే దానిపై జనసేనలో స్పష్టమైన అవగాహన ఉంది. హైదరాబాద్‌లో యువత ఓటింగ్‌కు దూరంగా ఉండటం చాలా బాధ కలిగించింది. నా సినిమాలు ఆపేసినా, నేను బసచేసిన హోటల్‌కు వచ్చి బెదిరించి ఇబ్బంది పెట్టినా మన పోరాటం మనమే చేసుకున్నాం తప్ప ఏనాడూ జాతీయ స్థాయి నాయకుల వద్దకు వెళ్లి మీ సహాయం కావాలని చేయిచాచి అడగలేదు. ఎందుకంటే ఇది మన నేల.. మన పోరాటం. కుదిరితే మనం వారికి బలం అవ్వాలి. కానీ, మనం బలం చూపించకపోతే వాళ్లు గుర్తింపు ఇవ్వరు. పోరాటం చేసే వాళ్లనే వారు గుర్తిస్తారు. స్వార్థం వదిలేయాలని నాయకులను కోరుతున్నా. చేసే పని, పోరాటమే మనకు గుర్తింపు ఇస్తుందని పార్టీ శ్రేణులకు పవన్ దిశానిర్దేశం చేశారు.

**వైసీపీకి భావజాలం లేదు :** వైసీపీకి భావజాలం లేదని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. శుక్రవారం జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నేతలతో పవన్ కళ్యాణ్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. పవన్ అధ్యక్షతన జరిగిన భేటీలో నాదెండ్ల మనోహర్, నాగబాబు, రాష్ట్రస్థాయి నేతలు పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాట కార్యాచరణ ప్రకటించారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై జనసేన నేతలతో చర్చించారు. జనసేన, టీడీపీ ఉమ్మడిగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఈ సందర్భంగా చర్చించారు. అనంతరం పవన్ మీడియాతో మాట్లాడుతూ వైసీపీ వంటి పార్టీలకు ఈ పరిణామాలు ఇబ్బంది అనిపిస్తాయి. బీజేపీ, టీడీపీతో ఎలా కలుస్తారని నన్ను అంటున్నారు. అసలు నన్ను విమర్శించే అర్హత వైసీపీలో ఎవరికీ లేదు. నేను ఏ నిర్ణయం తీసుకున్నా అది ప్రజలు క్షేమం, రాష్ట్ర అభివృద్ధే ముఖ్యంగా తీసుకుంటాను. జనసేనకు యువతే పెద్ద బలం. రాష్ట్రంలో జనసేనకు ఆరున్నర లక్షల క్యాడర్ ఉంది. నేను మొదట్నుంచీ పదవులు కోరుకోలేదు. స్వార్థం వదిలేయాలని నేతలను కోరుతున్నాను. చేసే పని, పోరాటమే మనకు గుర్తింపు ఇస్తుంది. యువత ధైర్యంగా ముందుకు వచ్చి ఓటు వేయాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.

**యువత ధైర్యంగా పోరాడాలి :** ఇతర రాష్ట్రాల యువత కూడా మనకు మద్దతిస్తున్నారు. జనసేన యువత బలం చూసి బీజేపీ పెద్దలే ఆశ్చర్యపోయారు. నన్ను, నా భావజాలాన్ని నమ్మే యువత వస్తున్నారు. నేనేం చేసినా దేశ సమగ్రత గురించే ఆలోచిస్తాను. నేను మొదట్నుంచీ పదవులు కోరుకోలేదు. స్వార్థం వదిలేయాలని నేతలను కోరుతున్నాను.

# సాగర్‌పై ఏపీ చర్యలు న్యాయమైనవే



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : నాగార్జున సాగర్ డ్యామ్ అంశంపై తప్పుడు రాతలు రాస్తున్నారని, తెలుగు రాష్ట్రాల మధ్య వైరుధ్యాలు సృష్టించవద్దని మంత్రి అంబటి రాంబాబు కొన్ని మీడియా సంస్థలకు హితవు పలికారు. శుక్రవారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ వ్యవహారానికి రాజకీయపరమైన ముడిపెట్టడం తగదని, తెలంగాణలో ఏ పార్టీ వచ్చినా తమకు సంబంధం లేదని అన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఆ ప్రభుత్వంతో సత్సంబంధాలు ఉంటాయి. తెలంగాణలో మా పార్టీ లేదు. అక్కడ మేం పోటీ చేయలేదు. అలాంటప్పుడు ఏపార్టీని ఓడించాల్సిన అవసరం మాకు ఉండదు కదా. మా వాటాకు మించి ఒక్క నీటి బొట్టును మేము వాడుకోమ ని మంత్రి అంబటి స్పష్టం చేశారు.

**మేము చేపట్టిన చర్య న్యాయమైనది :** నాగార్జున సాగర్‌పై దండయాత్ర చేసినట్టు ఎల్లోమీడియా వార్తలు రాసింది. ఎవరిష్టం వచ్చినట్టు వారు రాశారు, టీవీల్లో చూపించారు. నిన్న మేము చేపట్టిన చర్య న్యాయమైనది, ధర్మమైనది. రాష్ట్ర విభజ తర్వాత నదీ జలాలను కూడా విభజించారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులు ఉమ్మడిగా ఉన్నాయి. బీజేపీ కిషన్ రెడ్డి నిన్న కొన్ని వాస్తవాలను కూడా అంగీకరించారు. కానీ ఏపీకి చెందిన కొన్ని పత్రికలు రాద్ధాంతం చేశాయని మంత్రి అంబటి మండిపడ్డారు. వాస్తవానికి నది, డ్యాంలో సగం మాత్రమే తెలంగాణ పరిధిలో ఉంటుంది. కానీ ఈ చివరి వరకు మొత్తం తెలంగాణ ఆక్రమించింది. చంద్రబాబు హయాంలో చూస్తూ ఊరుకున్నారు. అప్పట్లో నీటి విడుదలకు కూడా తెలంగాణ ఒప్పుకోలేదు. మన భూభాగంలోకి మన పోలీసులు వెళ్తే దండయాత్ర ఎలా అవుతుంది. రామోజీరావు, రాధాకృష్ణ, చంద్రబాబు సమాధానం చెప్పాలి. తెలంగాణలో ఏదో పార్టీకి మేము మద్దతు తెలిపేందుకే ఇలా చేశామని కూడా వార్తలు రాయటం అవివేకం. మేము తెలంగాణలో పోటీ చేయటం లేదు. ఏ పార్టీకీ మద్దతు ఇవ్వటం లేదు. మన హక్కులను చంద్రబాబు తెలంగాణకు ధారపోశారు. ఓటుకు నోటు కేసు వలన ఇలా చేశారు. మన హక్కులను మనం కాపాడుకుంటే దండయాత్ర ఎలా అవుతుంది? అని మంత్రి అంబటి ప్రశ్నించారు.

# మత్స్యకారుల సంక్షేమాన్ని గాలికొదిలేశారు

**● మత్స్యకార యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం ● కాకినాడలో మత్స్యకారుల పిల్లల కోసం ప్రత్యేక రెసిడెన్షియల్ కళాశాల ఏర్పాటు చేస్తాం ● నారా లోకేష్‌ను కలిసిన కాకినాడ మత్స్యకారులు ● లోకేష్‌ను కలిసిన కాకినాడ మినీవ్యాన్ ఓనర్స్ యూనియన్ ప్రతినిధులు ● యువ గళం పాదయాత్రలో దివ్యాంగులతో సమావేశమైన లోకేష్**



కాకినాడ, నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కాకినాడ మత్స్యకారులు కలిశారు. నారా లోకేష్ మీడియాతో మాట్లాడుతూ కాకినాడలో అత్యధిక జనాభా కలిగిన మత్స్యకారుల సంక్షేమాన్ని జగన్ ప్రభుత్వం గాలికొదిలేసిందన్నారు. కుర్చీలేని కార్పొరేషన్ ఏర్పాటుచేసి ఎటువంటి నిధులు కేటాయించకుండా తీవ్రంగా దగా చేసిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆదరణ పథకం కింద మత్స్యకారులకు సబ్సిడీపై బోట్లు, వలలు, ఇతర పనిముట్లు అందజేశామన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక మత్స్య సంపదను అమ్ముకునేందుకు అనువైన షెడ్లు ఏర్పాటు చేస్తామని నారా లోకేష్ తెలిపారు. కాకినాడలో మత్స్యకారుల పిల్లల కోసం ప్రత్యేక రెసిడెన్షియల్ కళాశాల ఏర్పాటు చేస్తామన్నారు. మార్కెటింగ్ సౌకర్యాలు మెరుగుపర్చి స్థానిక మత్స్యకార యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. కాకినాడ బాలయోగి విగ్రహం వద్ద మత్స్యకారులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. వేటకు వెళ్లే మత్స్యకారులకు కూలీ గిట్టుబాటు కావడం లేదు. డీజిల్ పై సబ్సిడీ పెంచి ఆదుకోవాలి. మత్స్యకారులకు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలు పూర్తిగా అందడం లేదు. మత్స్యకార ప్రాంతాలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయి. మత్స్యకారుల వ్యాపారాలకు అనువైన మార్కెట్ షెడ్లు లేవు. యువతకు ఉపాధి అవకాశాలు లేక ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిపోతున్నారు. వేటకు వెళ్లి గల్లంతైన వారి కుటుంబాలకు పరిహారం పెంచాలి. దూర ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో చదివే విద్యార్థులకు రెండు పూటలా బస్సు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. నారా లోకేష్ స్పందిస్తూ కాకినాడలో అత్యధిక జనాభా కలిగిన మత్స్యకారుల సంక్షేమాన్ని జగన్ ప్రభుత్వం గాలికొదిలేసింది. కుర్చీలేని కార్పొరేషన్ ఏర్పాటుచేసి ఎటువంటి నిధులు కేటాయించకుండా తీవ్రంగా దగాచేసింది. గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఆదరణ పథకం కింద మత్స్యకారులకు సబ్సిడీపై బోట్లు, వలలు, ఇతర పనిముట్లు అందజేశాం. టిడిపి అధికారంలోకి వచ్చాక మత్స్య సంపదను అమ్ముకునేందుకు అనువైన షెడ్లు ఏర్పాటు చేస్తాం. కాకినాడలో మత్స్యకారుల పిల్లల కోసం ప్రత్యేక రెసిడెన్షియల్ కళాశాల ఏర్పాటుచేస్తాం. మార్కెటింగ్ సౌకర్యాలు మెరుగుపర్చి స్థానిక మత్స్యకార యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.

**నారా లోకేష్ ను కలిసిన కాకినాడ మినీవ్యాన్ ఓనర్స్ యూనియన్ ప్రతినిధులు :** కాకినాడ సినిమారోడ్డులో మినీ వ్యాన్ ఓనర్స్ యూనియన్ ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటినుండి మేం నష్టాల ఊబిలో కూరుకుపోయాం. రోడ్లు పాడైపోయి వాహనాలు దెబ్బతిని తరచూ రిపేర్లు వస్తున్నాయి. గత నాలుగేళ్లుగా మినీవ్యాన్లపై ట్యాక్సులు అడ్డగోలుగా పెంచి దోచేస్తున్నారు. గతంలో రూ.3వేలు ఉండే ట్యాక్స్ ను రూ.3,600కు పెంచారు. గ్రీన్ ట్యాక్స్ టీడీపీ పాలనలో రూ.200 ఉండేది..వైసీపీ సర్కార్ రూ.6వేలకు పెంచారు. ఓవర్ లోడ్ ట్యాక్స్ టన్నుకు గతంలో రూ.2వేలు ఉండేదని, డు రూ.20వేలకు పెంచారు. మీరు అధికారంలోకి వచ్చాక ట్యాక్సులు తగ్గించి మినీ వ్యాన్ ఓనర్లను ఆదుకోవాలన్నారు. నారా లోకేష్ స్పందిస్తూ జగన్మోహన్ రెడ్డి ప్రజల రక్తం తాగే జలగలా తయారై పన్నుమీద పన్నులతో మోయలేని భారం మోపుతున్నాడు. జగన్ సీఎం అయ్యాక రవాణా రంగాన్ని కోలుకోలేని విధంగా దెబ్బతీశాడు. డీజిల్ ధరలు, ట్యాక్సులు ఇష్టారాజ్యంగా పెంచి వేధిస్తున్నాడు. రోడ్లన్నింటినీ గుంతలమయంగా మారినా నాలుగున్నరేళ్లుగా తట్టెడు మట్టికూడా పోయడం లేదు. మేం అధికారంలోకి వచ్చాక గ్రీన్ ట్యాక్స్, ఓవర్ లోడ్ ట్యాక్స్ తగ్గిస్తాం. పాడైపోయిన రోడ్ల స్థానంలో కొత్త రోడ్లు నిర్మిస్తామన్నారు.

**యువనేతను కలిసిన కాకినాడ న్యాయవాదులు :** కాకినాడ సంతచెరువు సెంటర్ లో కాకినాడ న్యాయవాదులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇటీవల వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిల్ యాక్ట్ చట్ట వ్యతిరేకమైనది. ఈ చట్టం వల్ల ప్రజల ప్రైవేటు ఆస్తులకు రక్షణ కరువవుతుంది. ఈ చట్టం న్యాయవిరుద్ధమైనది, చట్టం ముసుగులో ప్రభుత్వం మరో భూదందాకు తెరలేపింది. మీరు అధికారంలోకి వచ్చాక ఈ చట్టాన్ని రద్దు చేయాల్సింది కోరుతున్నాము. జూనియర్ న్యాయవాదులు దయనీయ స్థితిలో ఉన్నారు. జగన్ ప్రభుత్వం లా నేస్తం కింద నెలకు రూ.5 వేల రూపాయలు ఇస్తామని చెప్పి, ఆరునెలలకు ఒకసారి మాత్రమే అరకొరగా నిధులు విడుదల చేస్తోంది. లా నేస్తం మొత్తాన్ని రూ.8వేలకు పెంచి, అర్హులైన ప్రతి ఒక్కరికీ అమలుచేయాలని, జూనియర్ న్యాయవాదులకు జీవిత బీమా కల్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. నారా లోకేష్ స్పందిస్తూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అడ్డగోలు చట్టాలతో భూదోపిడీని వ్యవస్థీకృతం చేయాలని చూస్తోంది. ప్రజల ఆస్తులను కొట్టేసేందుకే ప్రభుత్వం ల్యాండ్ టైటిల్ యాక్ట్ తెచ్చింది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే చట్టవిరుద్ధమైన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దుచేస్తాం. జూనియర్ న్యాయవాదులకు క్రమం తప్పకుండా భృతితోపాటు జీవితబీమా సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

**నారా లోకేష్ ను కలిసిన దివ్యాంగుల జేఏసీ ప్రతినిధులు :** కాకినాడ కోకిల సెంటర్ లో ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా దివ్యాంగుల జేఏసీ ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. దివ్యాంగుల హక్కుల చట్టం 2016ను పూర్తిస్థాయిలో అమలు చేయాలి, ఇందుకోసం కమిషన్ ను నియమించాలి. పేదరిక నిర్మూలన పథకాల్లో 10శాతం మాకు రిజర్వేషన్ కేటాయించాలి. దివ్యాంగులకు సబ్ ప్లాన్ ను అమలు చేయాలి. ఏ విధమైన అడ్డంకులు లేకుండా 3ఏళ్లు పైబడిన దివ్యాంగులకు పదోన్నతులు ఇవ్వాలి. దివ్యాంగుల పెన్షన్ ను రూ.6వేలకు పెంచాలి. దివ్యాంగుల వసతిగృహాల్లో మెస్ చార్జీలు పెంచాలి. చంద్రన్న పెళ్లికానుకను తక్షణం అమలు చేయాలి. దివ్యాంగులకు విదేశాల్లో చదువుకునే అవకాశం కల్పించాలి. మండల స్థాయిలో మానసిక వైకల్యంగలవారికి వైద్యుడిని నియమించాలి. దివ్యాంగులకు ప్రైవేట్ కంపెనీల్లో కూడా ఉద్యోగావకాశాలు కల్పించాలి. పంచాయతీ నుండి ఎంపీ స్థాయి వరకు దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ అమలు చేయాలి. దివ్యాంగులపై జరుగుతున్న దాడులు అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నారా లోకేష్ స్పందిస్తూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ ను నిర్వీర్యం చేశాడు. దివ్యాంగులపై కనీసం మానవత్వం లేకుండా వ్యవహరిస్తున్నారు.



## ఐఆర్ఆర్ కేసులో చంద్రబాబు బెయిల్
# పిటిషన్‌పై విచారణ వాయిదా



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ వాయిదా పడింది. పిటిషన్‌పై తదుపరి విచారణను ఉన్నత న్యాయస్థానం జనవరి 6వ తేదీకి వాయిదా వేసింది. మరోవైపు ఫైబర్ నెట్ కేసులోనూ ఏపీ సీఐడీ వేసిన పీటీ వారెంట్లపై విజయవాడ ఏసీబీ కోర్టులో విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను డిసెంబర్ 5వ తేదీకి వాయిదా వేసింది.

## అర్హులందరికీ ఇళ్ల స్థలాలు
# ఇవ్వడమే ప్రభుత్వ ధ్యేయం



గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : అర్హులైన ప్రతి జర్నలిస్టుకి ఇళ్ల స్థలాల జీవో ద్వారా న్యాయం జరుగుతుందని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ కార్యవర్గ సభ్యులు శుక్రవారం అమరావతిలో సజ్జలను కలిసి జర్నలిస్ట్ హౌసింగ్ జీవోలో ఎదురవుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ జీవో పై జర్నలిస్టులు అభిప్రాయాలను ఆయనకు వివరించారు. సొసైటీ ప్రతినిధులు తీసుకువచ్చిన పలు అంశాలపై ఆయన సానుకూలంగా స్పందించారు. ఇటీవల కాలంలో జగనన్న ఇళ్ల పథకం ద్వారా సెంటు స్థలం పొందినవారు, గతంలో టిడ్కో ఇళ్లు గాని మరే ఇతర ప్రభుత్వ పథకంలో ఇంటి స్థలం లబ్ది పొందిన జర్నలిస్టులు వాటిని తిరిగి ప్రభుత్వానికి సరెండర్ చేసే అవకాశాన్ని కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తద్వారా జర్నలిస్ట్ హౌసింగ్ పథకానికి అర్హులుగా పరిగణించేలా చూస్తామని చెప్పారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా జర్నలిస్టులకు కేటాయించే ఇళ్ల స్థలాల జీవోకు ఎటువంటి న్యాయపరమైన చిక్కులు ఎదురవకుండా రూపొందించామని వివరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను పారదర్శకంగా అందించేందుకు కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ప్రభుత్వాలు జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలాలలో ఎదురైన ఇబ్బందులు అన్నిటినీ పరిగణనలోనికి తీసుకొని జర్నలిస్టులకు మేలు జరిగేలా చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రభుత్వమే లే ఔట్ వేసి డెవలప్మెంట్ చేయడంతో పాటు మౌలిక సదుపాయాలను కల్పిస్తుందని అందుకయ్యే భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని వివరించారు. గతంలో ఈ డవలప్మెంట్ ఖర్చు సొసైటీలు భరించేవని ఇప్పుడు అందులోనూ ప్రభుత్వ భాగస్వామ్యం వున్న విషయాన్ని గమనించాలని కోరారు.

# విపక్ష పాత్ర -జాతీయ రాజకీయం

● కెసిఆర్ ద్విముఖ వ్యూహం ● ఎన్నికలలో ఓటమి చెందిన పక్షంలో వ్యూహాత్మక అడుగులు ● ఇప్పటికే ముఖ్యమంత్రి సంకేతాలు ● పార్టీ వర్గాలలో జోరుగా చర్చ ● గెలిచినా, ఓడినా తనకు ఏమి ఫరఖ్ పడదని ఇప్పటికే స్పష్టం చేసిన సీఎం ● అనూహ్య పరిణామాలపై అంతర్మథనం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: అనూహ్యమైన పరిస్థితుల్లో నెగిటివ్ ప్రభంజనంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న భారత రాష్ట్ర సమితి అధినేత మరియు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు భవిష్యత్ కార్యాచరణ పై అప్పుడే దృష్టి సారించినట్టు సమాచారం. ఎగ్జిట్ పోల్స్ నేపథ్యంలో కేసీఆర్ నిర్దిష్టంగా స్పందించకుండా ఆచితూచి వ్యవహరిస్తున్నారు. కనీసం మీడియా ముందుకు సైతం రాకుండా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర రాజకీయం అత్యంత ఆసక్తికరంగా మారింది. ఎన్నికల్లో విజయం సాధించిన పక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా తెలంగాణను మరింతగా ప్రగతి పథ లో దూసుకు వెళ్లే విధంగా ప్రణాళికలు రచించాలనే ఆలోచనలో కేసీఆర్ ఉన్నారు. ఈ మేరకు ఆయన వద్ద బ్రహ్మాండమైన పథకాలకు సంబంధించిన ఆలోచనలు ఉన్నట్టు ఆ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. వాస్తవానికి ప్రస్తుతం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కచ్చితంగా మూడోసారి అధికారంలోకి వస్తామని, హ్యాట్రిక్ సాధిస్తామని ధీమాతో ఇంతకాలం ముఖ్యమంత్రి ఉన్నారు. అయితే పోలింగ్ నేపథ్యంలో నెగటివ్ వాతావరణ బలంగా వీచినట్టు ఎగ్జిట్ పోల్స్ ను బట్టి స్పష్టమైంది. దీంతో కేసీఆర్ ఆలోచనలో పడ్డారు. మరో రెండు రోజులు వేచి చూసే ధోరణిని ఆయన అవలంబిస్తున్నారు. మ్యాజిక్ ఫిగర్ అందుకోవడానికి అవసరమైన 60 సీట్లు లభిస్తాయని ముఖ్యమంత్రి అంచనా వేశారు. మజ్లిస్ అవగాహన ఉన్న ఫలితంగా కనీసం 53 సీట్లు వచ్చినా, ఎం. ఐ. ఎం మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చని భావించారు. అయితే ఆ పరిస్థితులు సైతం కనిపించకపోవడంతో కెసిఆర్ వునరాలోచనలో పడ్డారు. 10 సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని ఏకచత్రాధిపత్యంగా పాలించిన కేసీఆర్ కు ఎన్నికల రూపంలో వస్తున్న అంచనాలు జీర్ణించుకోలేకుండా ఉన్నాయి. ఒక విధంగా ఇది అనూహ్యమైన పరిణామమే. తెలంగాణా రాష్ట్రంలో తాజాగా జరిగిన ఎన్నికలు దేశ వ్యాప్తంగా ఇప్పటికే ఉత్కంఠకు కారణమయ్యాయి. వాస్తవానికి రాష్ట్రంలో గత రెండు దఫాలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఈసారి కూడా హోరాహోరీగా పోరాటం చేసింది. అయినా ఎగ్జిట్ పోల్ సర్వేలు రాష్ట్రంలో కేసీఆర్ అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదని అంచనాలను వెల్లడించడం సంచలనాత్మకంగా మారింది. ఇదే సమయంలో తెలంగాణా లో గెలిస్తే కేసీఆర్ ఏం చేస్తారు? ఓడిపోతే కేసీఆర్ భవిష్యత్ ప్రణాళిక ఏమిటి అన్న దానిపై తెలంగాణా సమాజంలో ఆసక్తికర చర్చ జరుగుతుంది. తెలంగాణ సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సమయంలోనే తాను గెలిచినా, ఓడినా తనకు పెద్దగా నష్టం లేదని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికి రెండుసార్లు అధికారాన్ని ప్రజలు కట్టబెట్టగా , మూడవసారి అధికారాన్ని ఆశించిన కేసీఆర్ అధికారం రాకపోతే ఏం చేయాలో కూడా ముందే ప్లాన్ చేసుకున్నారని బయట ఆసక్తికరమైన చర్చ జరుగుతుంది. మూడవసారి అధికారంలోకి వస్తే పాలనా పగ్గాలు చేపట్టి ముందుకు నడవాలని భావించిన కేసీఆర్, ఒకవేళ అధికారంలోకి రాకపోతే ఏం చేయాలనే దాని పైన కూడా పూర్తి స్పష్టతతో ఉన్నారని, దీనికి సంబంధించి ఇప్పటికే సంకేతాలు ఇచ్చినట్టు సమాచారం. ఈసారి అధికారంలోకి రావడం కోసం కేసీఆర్ శతవిధాల ప్రయత్నం చేశారు. ప్రజలకు సంక్షేమ పథకాలను ప్రకటించి, అభివృద్ధి మంత్రంతో ప్రజాక్షేత్రంలోకి వెళ్లారు. అంతే కాకుండా గత ఎన్నికలకు భిన్నంగా సుడిగాలి పర్యటనలు చేసి ప్రజల మద్దతు పొందే ప్రయత్నం చేశారు. యజ్ఞాలు, యాగాలు చేశారు. తాను చేయగలిగినవన్నీ చేసిన కేసీఆర్ ఒకవేళ ఓటమిపాలైతే రాష్ట్రంలో బలమైన ప్రతిపక్షంగా పోరాటం చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. తెలంగాణ రాష్ట్ర సమితి పేరుతో ఉన్న పార్టీని భారత రాష్ట్ర సమితిగా మార్చిన ఆయన దేశవ్యాప్తంగా బీఆర్ఎస్ రాజకీయాలపై దృష్టి సారించాలని భావిస్తున్నట్లుగా సమాచారం. తెలంగాణాలో ప్రతిపక్ష పార్టీగా ప్రతిపక్ష పాత్ర పోషిస్తూనే కేసీఆర్ రానున్న పార్లమెంట్ ఎన్నికలకు జాతీయపార్టీగా సిద్ధం కావాలని ఆలోచిస్తున్నారని అంటు న్నారు. కేసీఆర్ ఏదైనా పని చేస్తే చాలా దూరదృష్టితో చేస్తారని, ఈ ఎన్నికల్లో ఓడిపోతే మాత్రం ఆయన దేశ రాజకీయాలపై దృష్టి పెట్టి పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటేలా కార్యాచరణ సాగిస్తారని చెప్తున్నారు. అయితే ఇక్కడ గెలవకుండా దేశ రాజకీయాలకు వెళితే ఆయనను పట్టించుకునేది ఎవరు? అని ఆయన ప్రణాళిక గురించి చెప్తున్న వాళ్ళను వింటున్న వాళ్ళు ప్రశ్నిస్తున్నారు.

# ముమ్మాటికి మాదే అధికారం

● ఎన్నికల్లో గెలుపు పై మంత్రి కేటీఆర్ విశ్లేషణ
● ఎగ్జిట్ పోల్స్ ను పరిగణన లోకి తీసుకోలేమని వ్యాఖ్య
● ఎగ్జిట్ పోల్స్ పై బిఆర్ఎస్ వార్ రూమ్ లో సుదీర్ఘ చర్చ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణలో గెలుపెవరిది అనే అంశం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నాయి. ఫలితాలపై తెలంగాణ రాష్ట్రంలో చర్చోప చర్చలు జరుగు తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర మంత్రి మరియు ముఖ్యమంత్రి కేసీఆర్ కుమారుడు కేటీఆర్ వీటితో విభేదించారు. అసలు సిసలైన పోల్స్ లో తమదే విజయం అని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఓటింగ్ సరళి పై తుది నివేదిక వచ్చిన తరువాత తమకు ఎన్ని స్థానాలు వస్తాయో స్పష్టం చేస్తున్నామని చెప్పారు. ఇప్పుడు కేటీఆర్ పార్టీ శ్రేణులకు గుడ్ న్యూస్ చెప్పినట్టు అయింది. పోలింగ్ కు సిద్ధం అవుతున్న సమయంలోనే గులాబీ నేతల్లో కేటీఆర్ ఇచ్చిన సందేశం టానిక్ లా మారింది. తెలంగాణలో పోలింగ్ తరువాత మెజార్టీ ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ కు అధికారం ఖాయమని తేల్చాయి. కానీ, మరి కొన్ని హంగ్, మరి కొన్ని బీఆర్ఎస్ కు అనుకూలంగా ఫలితాలు వెల్లడించాయి. మంత్రి కేటీఆర్ ఈ ఎగ్జిట్ పోల్స్ ను తిరస్కరించారు. తాము 70 సీట్లకు పైగా గెలుస్తున్నామని ధీమా వ్యక్తం చేసారు. తుది పోలింగ్ శాతం వచ్చిన తరువాత ఫలితం పై స్పష్టత వస్తుందన్నారు. కాంగ్రెస్ మాత్రం బీఆర్ఎస్ కు 25 సీట్లు వస్తాయని చెబుతోంది. ఈ పోరులో బీజేపీ అందరి అంచనాలను దాటుతున్నట్లు కనిపిస్తోంది. అయితే, పోలింగ్ రాత్ర వరకు కొనసాగింది. చివరగా పోలింగ్ శాతం 70.66 గా ఎన్నికల సంఘం తేల్చింది. 2018 లో పోలింగ్ శాతం 73.74 శాతంగా ఉంది. ఇదే ఇప్పుడు ఎగ్జిట్ పోల్స్ అంచనాల పైన సందేహాలకు,తుది ఫలితాలపైన ఉత్కంఠకు కారణమవుతోంది. ఈ ఫలితాల పైన బీఆర్ఎస్ వార్ రూమ్ లో సుదీర్ఘ చర్చలు,విశ్లేషణలు చేసారు. అంతిమంగా ఒక నిర్ణయానికి వచ్చారు. కాంగ్రెస్ కు సీట్లు , ఓట్లు పెరిగినా అధికారం దక్కించుకొనే స్థాయిలో లేదనే నిర్ధారణకు వచ్చారు. బీజేపీకి వచ్చిన ఓట్ల పైన విశ్లేషణ చేసారు. అంతిమంగా తెలంగాణ ప్రజల తీర్పు తమకే అనుకూలంగా ఉంటుందనే ధీమా వ్యక్తం చేస్తున్నారు. దీని పైనే మంత్రి కేటీఆర్ చేసిన ట్వీట్ ఇప్పుడు వైరల్ అవుతోంది. చాలా రోజుల తరువాత మంచి నిద్ర దొరకిందని,ఎగ్జిట్ పోల్స్ హైక్ చేసినా,ఎగ్జాక్ట్ ఫలితాలు మాత్రం శుభవార్త ఇస్తాయని కేటీఆర్ తన ట్వీట్ లో స్పష్టం చేసారు. దీని ద్వారా కౌంటింగ్ తరువాత వచ్చే ఫలితాలు బీఆర్ఎస్ కు అనుకూలంగా ఉంటాయనే సంకేతాలు ఇచ్చారు. దాదావు 30 నియోజకవర్గాల్లో బీజేపీ ఫలితాన్ని నిర్దేశించే స్థాయికి చేరిందని బీఆర్ఎస్,కాంగ్రెస్ అంగీకరిస్తున్నాయి. తమ వ్యతిరేక ఓటునే బీజేపీ చీల్చిందని బీఆర్ఎస్ భావిస్తోంది. కాంగ్రెస్ హైప్ చేసినంత స్థాయిలో అనుకూలత ఉంటే గతం కంటే దాదావు 4 శాతం పోలింగ్ ఎలా తగ్గుందని గులాబీ నేతలు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ కు సీట్లు పెరుగుతాయి కానీ అధికారంలోకి వచ్చే ఫిగర్ సాధించలేరనేది అంతర్గత చర్చల్లో చెబుతున్న మాట. కానీ, ఓటింగ్ సరళి తమకు అధికారం ఖాయమని తేల్చుతుందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఇదే సమయంలో ఓటరు నాడి అర్దం కాని నియోజవకర్గాలు ఉన్నాయి. పూర్తి విశ్లేషణ తరువాతనే కేటీఆర్ ఈ ట్వీట్ చేసారని చెబుతున్నారు. మరి నిజంగా కేటీఆర్ భావిస్తున్నట్లుగా బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధిస్తుందా,అధికారం హస్తగతం అవుతుందా అనేది డిసెంబర్ 3వ తేదీన తేలనుంది. వాస్తవానికి ఎగ్జిట్ పోల్స్ తో నిమిత్తం లేకుండానే, ఎన్నికల ప్రచారం ముగిసిన రోజే తాము అధికారంలోకి రాబోతున్నామని మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పష్టం చేశారు. పోలింగ్ అనంతరం కూడా అదే మాటను వునరుద్ఘాటిస్తున్నారు.

# కెసిఆర్ సంచలనం

● 4న తెలంగాణ కేబినెట్ భేటీ ● సింగిల్ లార్జెస్ట్ పార్టీగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని సంకేతాలు ● ఫలితాల సరళి ఆధారంగా మంత్రివర్గ అజెండా ● ఫలితాలు రాకముందే సీఎం కేసీఆర్ కీలక నిర్ణయం ● తెలంగాణ సచివాలయంలో కేబినెట్ సమావేశం ● ప్రకటన విడుదల చేసిన సీఎంవో కార్యాలయం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి, హైదరాబాద్ : ఈ నెల 4వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సీఎం కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ మంత్రివర్గ సమావేశం జరగనున్నది. ఈ మేరకు తెలంగాణ సీఎంవో కార్యాలయం శుక్రవారం ప్రకటన జారీ చేసింది. తెలంగాణ మూడో శాసనసభకు నవంబర్ 30న ఎన్నికలు జరిగాయి. ఓట్ల లెక్కింపు డిసెంబర్ 3వ తేదీన జరగనుంది. అయితే ఫలితాలను బట్టి క్యాబినెట్ సమావేశంలో నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. ఎన్నికల్లో ఓటమి చెందిన పక్షంలో మంత్రివర్గ సమావేశంలో ప్రజల తీర్పును అంగీకరిస్తున్నట్టు క్యాబినెట్ ప్రకటిస్తుంది. అయితే ఎన్నికల్లో గెలిచిన పక్షంలో ప్రమాణస్వీకారం వంటి కీలక నిర్ణయాలను తీసుకోవడం జరుగుతుంది. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అధ్యక్షతన క్యాబినెట్ మీటింగ్ జరుగుతుంది. బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సంచలన ప్రకటన వ్యూహాత్మకంగానే చేశారని భావిస్తున్నారు. బీఆర్ఎస్ కీలక నేతలతో ఆయన సమావేశం అయ్యారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలపై ఆగం కావొద్దని నేతల్లో ధైర్యాన్ని నింపారు. అదే విధంగా డిసెంబర్ 4వ తేదీన మళ్లీ క్యాబినెట్ సమావేశం ఇదే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో నిర్వహిస్తామని చెప్పినట్టు తెలిసింది. ఈ ప్రకటనను ముఖ్యమంత్రి కార్యాలయం ఎక్స్ వేదికపై ధ్రువీకరించింది. డిసెంబర్ 4వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన సచివాలయంలో మంత్రివర్గ సమావేశం జరుగుతుందని ట్వీట్ చేసింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలు చాలా వరకు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నాయి. ఈ ఎగ్జిట్ పోల్స్ పై సీఎం కేసీఆర్ స్పందించలేదు. ఎన్నికలు ముగిసిన తర్వాత కూడా ఆయన మీడియా ముందుకు రాలేదు. ఈ నేపథ్యంలోనే ఆయన సచివాలయంలో కీలక వ్యాఖ్యలు చేసినట్టు తెలిసింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలపై ఆగం కావొద్దని, మళ్లీ బీఆర్ఎస్ పార్టీనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని బీఆర్ఎస్ నేతల్లో ఆయన ధైర్యం చెప్పినట్టు సమాచారం. సచివాలయం నుంచి బీఆర్ఎస్ నేతలూ విక్టరీ సింబల్ చూపిస్తూ బయటకు వచ్చారు. డిసెంబర్ 3న ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ వచ్చినా కేసీఆర్ సీఎం హోదాలో క్యాబినెట్ సమావేశం నిర్వహించవచ్చునా? అనే సందేహాలు వస్తున్నాయి. ఎన్నికల్లో ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి మెజార్టీని చూపిస్తే,అదే రోజు సాయంత్రంకల్లా సీఎం రాజీనామా ప్రకటించడం ఆనవాయితీగా వస్తోంది. ఆయన రాజీనామాతో మంత్రిమండలి రద్దయినట్టు లెక్క. ఒక వేళ ఆయన రాజీనామా చేయక పోయినా క్యాబినెట్ భేటీ నిర్వహించడం అసాధ్యం అని కొందరు చెబుతు న్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పుడు విధాన పరమైన నిర్ణయాలు తీసుకోవడానికి ఆస్కారం ఉండదని మరికొందరు విశ్లేషకులు చెబుతున్నారు. ఎలాంటి నిర్ణయం తీసుకున్నా దానికి ఎన్నికల సంఘం అనుమతి తప్పనిసరి అని వివరిస్తున్నారు. ఒక వేళ ఫలితాల్లో బీఆర్ఎస్ పరాజయాన్ని నమోదు చేసినా, ఆయన క్యాబినెట్ నిర్వహిం చవచ్చునని మరికొందరు చెబుతున్నారు. అయితే, అది నామమాత్రపు క్యాబినెట్ భేటీ మాత్రమేనని, అందులో పాలనా పరమైన, విధాన పరమైన నిర్ణయాలేవీ ఉండవని వివరిస్తున్నారు. ఫలితాలపై చర్చించి మెజార్టీ సీట్లు దక్కకుంటే సీఎం కే చంద్రశేఖర్ రావు రాజీనామా చేసి మంత్రి మండలిని రద్దు చేస్తారని పేర్కొంటున్నారు. దీని పై గవర్నర్కు లేఖ పంపితే, సింగిల్ లార్జెస్ట్ పార్టీకి ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ పిలువు ఇస్తారు. అప్పుడు ఏ పార్టీ అత్యధిక సీట్లు గెలిస్తే అది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. ఒక వేళ బీఆర్ఎస్ పార్టీకే మెజార్టీ సీట్లు దక్కితే మళ్లీ ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ద్వారా పిలువు అందుకుని కొన్నాళ్లకు సీఎం, మంత్రులు ప్రమాణాలు తీసుకుని కొత్త క్యాబినెట్ ఏర్పడుతుంది. అప్పుడు ఆపద్ధర్మ ప్రభుత్వం స్థానంలో బీఆర్ఎస్ పూర్తికాల ప్రభుత్వం ఏర్పడుతుంది. దీంతో సీఎం కేసీఆర్ క్యాబినెట్ భేటీ ప్రకటన బీఆర్ఎస్ వర్గాల్లో భరోసా నింపే వ్యూహంతో చేసినట్టే అని కొందరు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# కృష్ణా జలాల వివాదం
## సుప్రీంకోర్టులో విచారణ వాయిదా

తెలంగాణ బ్యూరోప్రతినిధి: నేడు సుప్రీంకోర్టులో కృష్ణా జలాల వివాదం కేసుపై విచారణ జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర జలశక్తి విజ్ఞప్తి మేరకు ఈ వివాదంపై కేసు విచారణను జనవరి 12కు కోర్టు వాయిదా వేసింది. అయితే, కృష్ణా ట్రిబ్యునల్‌కు నూతన విధి విధానాలు ఇవ్వడాన్ని ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ క్రమంలో విచారణ సందర్భంగా దీనిపై కౌంటర్ దాఖలు చేసేందుకు తమకు మరింత సమయం కేంద్ర జలశక్తిశాఖ న్యాయవాది.. సుప్రీంకోర్టును కోరారు. దీంతో, విచారణను జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం వాయిదా వేసింది. ఇదిలా ఉండగా.. ఏపీ, తెలంగాణ మధ్య కృష్ణా జలాలను వునః పంపిణీ చేయాలని ఇటీవల కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే

# రీ పోలింగ్‌కు నో చాన్స్

● తెలంగాణలో 70.74శాతం పోలింగ్ నమోదు ● గతం కంటే 3 శాతం తగ్గిన పోలింగ్ ● కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ● స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద 40 కేంద్ర కంపెనీల బలగాలు ● ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం ● 8.30 నిమిషాల నుంచి ఈవీఎంల లెక్కింపు ● సీఈవో వికాస్ రాజ్




తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ అసెంబ్లీ ఎన్నిక ల్లో 70.74 శాతం పోలింగ్ అయిందని సీఈఓ వికాస్‌రాజ్ వ్యాఖ్యానించారు. శుక్రవారం నాడు ఈసీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ నవంబర్ 30వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందన్నారు. గతం కంటే 3 శాతం పోలింగ్ తగ్గిందని చెప్పారు. 2018లో 73.37 పోలింగ్ శాతం నమోదయిందని చెప్పారు. 2018 ఎన్నికలతో పోలిస్తే పోలింగ్ శాతం తగ్గిందన్నారు. ఓట్ల లెక్కింపు కోసం ముమ్మరంగా ఏర్పాట్లు చేశామని అన్నారు. మొత్తం 49 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు ఉంటుదన్నారు. రాష్ట్రంలో రీ పోలింగ్‌కు అవకాశం లేదని సీఈఓ వికాస్‌రాజ్ స్పష్టం చేశారు. 3కోట్ల 26లక్షల ఓట్లు కాగా వురుషుల కంటే మహిళల ఓట్లు ఎక్కువ ఉన్నాయని చెప్పారు. దేవరకద్రలో 10మంది ఉన్నా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. పలు పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంల ల మార్పిడి జరిగిందన్నారు. ఆయా పార్టీ ఏజెంట్ల మధ్యనే స్ట్రాంగ్ రూమ్‌కి తరలిచామని అన్నారు.పోలింగ్‌పై స్క్రూటినీ ఈరోజు ఉదయం నుంచి జరుగుతుందన్నాని సీఈఓ వికాస్‌రాజ్ వెల్లడించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఉంటుందని చెప్పారు. స్ట్రాంగ్ రూమ్‌ల 40 కేంద్ర కంపెనీల బలగాలు భద్రతలో ఉన్నాయని అన్నారు. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఎక్కువ పోలింగ్ శాతం నమోదు అయిందన్నారు. లెక్కింపు జరిగిన కూడా మళ్లీ రెండు సార్లు ఈవీఎంల లను లెక్కిస్తారన్నారు. ప్రతీ రౌండ్‌కు సమయం పడుతుందని.. నిబంధనల ప్రకారం జరుగుతుందని స్పష్టం చేశారు. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం అవుతుందని.. 8.30 నిమిషాల నుంచి ఈవీఎంల ల లెక్కింపు ఉంటుందన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 49 కౌంటింగ్ కేంద్రాలున్నాయని.. హైదరాబాద్‌లో 14 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి టేబుల్‌కి ఐదుగురు అధికారులు ఉంటారని.. కౌంటింగ్‌కు అన్నీ ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నామని సీఈఓ వికాస్‌రాజ్ పేర్కొన్నారు

# మెజార్టీ రాకున్నా ప్రభుత్వాన్ని ఏర్పాటు?

● బిఆర్ఎస్ సంకేతాలు ● మజ్లిస్, బిజెపి మద్దతు తీసుకుంటామంటూ లీకులు ● అధికారం చేజారే ప్రసక్తే లేదని అంచనా ● రాష్ట్రంలో రాజకీయ ప్రకంపనలు ● మరోసారి హీటెక్కిన తెలంగాణ







తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ప్రకంపనలు సృష్టించే దిశగా పయనిస్తున్నాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ తామే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని భారత రాష్ట్ర సమితి పార్టీ శుక్రవారం జరిపిన సమావేశంలో ధీమాను వ్యక్తం చేసింది. మ్యాజిక్ ఫిగర్ ను చేరుకుంటామని, లేదంటే మజ్లిస్ మరియు భారతీయ జనతా పార్టీ మద్దతు సైతం స్వీకరించాలనే యోచనలో ఆ పార్టీ ఉండడం గమనార్హం. వాస్తవానికి మ్యాజిక్ ఫిగర్ అయిన 60 సీట్లకు ఏ పార్టీ కూడా చేరుకోలేని పరిస్థితుల్లో రాష్ట్ర గవర్నర్ నిర్ణయం కీలకం అవుతుంది. ఒకవేళ హంగ్ ఏర్పడిన పక్షంలో, మెజార్టీ సీట్లు దక్కించుకునే పార్టీని ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా గవర్నర్ ఆహ్వానించడం ఆనవాయితీగా వస్తుంది. అయితే ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే కాంగ్రెస్ పార్టీకి కచ్చితంగా 60 సీట్లకు తగ్గకుండా రావాల్సిందే. అలా జరగనిపక్షంలో తమనే గవర్నర్ ప్రభుత్వ ఏర్పాటు ఆహ్వానిస్తారని ధీమా భారత రాష్ట్ర సమితి పార్టీలో కనిపిస్తున్నది. ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ ముఖ్యులతో జరిగిన భేటిలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. అవసరమైతే రెండు పార్టీల మద్దతు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనంతరం బలనిరూపణకు గడువు ను గవర్నర్ నిర్దేశిస్తారు. ఆ లోగా కాంగ్రెస్ పార్టీ నుంచి కూడా కొందరు తమవైపు వస్తారని ధీమా ముఖ్యమంత్రిలో కనిపిస్తున్నది. గులాబీ శిబిరలో ధైర్యం నింపేందుకు ముఖ్యమంత్రి శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తలకిందులు అవుతాయని, 70కి పైగా స్థానాలతో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆ పార్టీ చెబుతున్నది. ఒక వేళ ఎగ్జిట్ పోల్స్ నిజమైనా, అంటే బీఆర్ఎస్ కేవలం 50 సీట్ల వద్దే నిలిచిపోయినా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగల సామర్థ్యం తమకు ఉన్నదని గులాబీ శ్రేణులు విశ్లేషిస్తున్నాయి. కాంగ్రెస్ నిర్దేశించిన మెజార్టీ సాధించకుంటే చాలు అని, బొటాబొటీ మెజార్టీ సాధించినా పెద్ద కష్టమేమీ కాదనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి ఎన్నికల ప్రచారం ముగిసేవరకు తమకే మెజార్టీ వస్తుందని బీఆర్ఎస్, కాంగ్రెస్తోపాటు బీజేపీ కూడా ప్రచారం చేసుకుంది. కానీ, పోలింగ్ తేదీన సాయంత్రం ఎగ్జిట పోల్స్ వెలువడ్డ తర్వాత ఈ పార్టీల వాదనలు మారుతున్నాయి. ఒకింత బీఆర్ఎస్ డిఫెన్స్‌లో పడినట్టు చర్చ మొదలైంది. ఎగ్జిట్ పోల్స్ తప్పు అని, 70కి పైగా స్థానాలతో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ మాత్రం ముందు నుంచి అవలంభించిన దూకుడును, ఎగ్జిట్ పోల్స్ అనుకూలంగా రావడంతో అదే విధంగా కొనసాగించింది. డిసెంబర్ 3వ తేదీ దాకా ఆగాల్సిన అవసరం లేదని, కార్యకర్తలు ఇప్పుడే బాధ్యతతో సంబురాలు చేసుకోవచ్చని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. బీజేపీ మాత్రం ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తప్పుతాయని, తమకు అనూహ్యంగా సీట్లు వస్తాయని, వచ్చే ప్రభుత్వంలో తాము కింగ్ మేకర్లంగా ఉంటామని ఈటల రాజేందర్ అన్నారు. ఇదిలా ఉండగా చాలా వరకు ఎగ్జిట్ పోల్స్ సర్వేలు కాంగ్రెస్ వైపు మొగ్గుచూపాయి. సీఎన్ఎన్ వంటి కొన్ని మాత్రం మెజార్టీ మార్కుకు నాలుగు, ఐదు స్థానాలకు దూరంలో కాంగ్రెస్ నిలుచుంటుందని పేర్కొన్నాయి. ఇక బీఆర్ఎస్ 40 స్థానాల నుంచి 55 స్థానాల మధ్య సీట్లు గెలుచుకునే అవకాశం ఉన్నదని సర్వేలు తెలిపాయి. ఇంకొన్ని సర్వేలైతే సుమారు 30 సీట్ల వరకే గెలుచుకుంటుందనీ చెప్పాయి. చాలా వరకు సర్వేలు బీజేపీ సింగిల్ డిజిట్కే పరిమితం అవుతుందని తెలిపాయి. బీజేపీ ఐదు నుంచి ఆరు స్థానాలు గెలుచుకునే అవకాశాలు ఉన్నా యని విశ్లేషకులు చెబుతున్నారు. ఎంఐఎం పార్టీ గతంలో లాగే ఏడు స్థానాలను గెలుచుకుంటుందని, ఒక సీటు ఓడిపోయే ముప్పునూ ఆ పార్టీ ఎదుర్కొం టున్నదని వివరిస్తున్నారు. అంచనాలు ఇలా ఉన్నా గులాబీ దళంలో మాత్రం ఆత్మవిశ్వాసం పాళ్లు ఎక్కువగానే కనిపిస్తు న్నాయి. మళ్లీ బీఆర్ఎస్ పార్టీనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని వారు చెబుతున్నారు. మొదట ఎగ్జిట్ పోల్స్ అంచనాలు అవాస్తవాలనీ, మెజార్టీ సీట్లు తమకే వస్తాయని వాదిస్తున్నారు. ఒక వేళ మెజార్టీ రాకున్నా ప్రభుత్వాన్ని తామే ఏర్పాటు చేస్తామనీ సమీకరణలు తీస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ, ఎంఐఎం పార్టీ రెండింటి మధ్య అవగాహన ఉన్నది. కాబట్టి, నాలుగైదు స్థానాలు మెజార్టీ మార్కు తక్కువగా వచ్చినా ఎంఐఎం మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని చెబుతున్నారు. ఎగ్జిట్ పోల్స్ తరహాలోనే కనీసం 50 సీట్లు వచ్చినా తామే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామనీ అంటున్నారు. ఎంఐఎం మద్దతుతోపాటు అవసరమైతే కాంగ్రెస్ ఎమ్మెల్యేల మద్దతునూ తాము పొందగలని చెబుతున్నారు.

# రేవంత్ రెడ్డి ఇంటి వద్ద భద్రత పెంపు

● తెలంగాణ ఎగ్జిట్ పోల్స్‌లో కాంగ్రెస్ హవా
● రేవంత్ సీఎం అభ్యర్థి అంటూ ప్రచారం!
● ఆయన నివాసానికి కాంగ్రెస్ నేతల రాక
● అధిక సంఖ్యలో పోలీసుల మొహరింపు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసిన కొద్దిసేపటికే ఎగ్జిట్ పోల్స్ తెరపైకి వచ్చాయి. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే హవా అని చాలా ఎగ్జిట్ పోల్స్ చెప్పాయి. ఈ నేపథ్యంలో, హైదరాబాదులో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి నివాసం వద్ద భద్రత పెంచారు. గతంలో కంటే అధిక సంఖ్యలో పోలీసులను రేవంత్ ఇంటి వద్ద మోహరించారు. పోలింగ్ ముగిసిన నేపథ్యంలో, అంచనాలు అనుకూలంగా ఉండడంతో కాంగ్రెస్ నేతలు రేవంత్ ఇంటికి పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే రేవంత్ సీఎం అభ్యర్థి అనే ప్రచారం కూడా ఉండడంతో, ఆయన నివాసానికి పార్టీ శ్రేణులు భారీగా తరలి వచ్చే అవకాశం ఉందన్న ఇంటెలిజెన్స్ వర్గాల సమాచారం ఆధారంగా భద్రత పెంచినట్టు తెలుస్తోంది.


**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001. CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427

దిగువ శాఖలనుండి 31.12.2022 & MSGL, SPL-16, One plus, Guide Prepaid, Super value, ADGL and all other 6 months tenure Gold loans up to 31.03.2023 and MSGB, SME Suvarna & EMI due up to 30.09.2023 వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 14.12.2023 ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**MEDAK DISTRICT - CHEGUNTA:** F7591, F8043, F8143, F8181, F8215, F8225, F8280, F8293, F8307, F8367, F8375, F8398, F8471. **MEDAK:** F10369, F10459, F10593, F10695, F10713, F10729, F10736, F10757, F10806, F10979, F10985, F7707, MEDK#777-MG. **RAMAYANPET:** F15917, F16076, F16124, F16138, F16167, F16176, F16364, F16389, F16474, F16476, F16492, F16545, F16646, F16666, F16670, F16701, F16733, F16747, F16767, F16879, F16895, F16907, F16967, F17052. **TUPRAN:** F1989. **VIKARABAD DISTRICT - PARGI:** F20054, F20130, F20299, F20314, F20502, F20523, F20541, F20622, F20789, F20866, F20973, F20994, F21085, F21208, F21276, F21313, F21424. **TANDUR:** F11564, F11595, F11793, F11926, F11942, F12001, F12042, F12058, F12080, F12140, F12146, F12200, F12248, F12252, F12265, F12270, F12348, F12368.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 27.12.2023 ఉ.10.00 గం.లకు **CHEGUNTA:** Muthoot FinCorp Ltd., First Floor, Durgam Srinivas Rao Building, 31533, Main Road, Above MRF Showroom, Chegunta, Telangana - 502255. **PARGI:** Muthoot FinCorp Ltd., First Floor, Door No:7, Above Hero Showroom, Opp: Vignan Jr Collage, Bijapur Highway Road, Pargi Vikarabad Dist, Telangana - 501501. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి.

ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్

సంపాదకీయం
editpage@suryaa.com

సైన్స్ అండ్ టెక్నాలజీ కత్తికి రెండు వైపుల పదును ఉంది. 1867లో విశ్వశాంతి, మానవ శ్రేయస్సులే లక్ష్యంగా ఆల్ఫ్రెడ్ నోబెల్ కనుగొన్న డైనమైట్ మానవాళికి మంచి చేస్తుందని భావించారు. కాని అది చూపిన విధ్వంసకర దుర్వినియోగాన్ని చూసి ఆయనే చలించి పోయి పశ్చాత్తాపానికి గురి అయిన విషయం మనకు గుర్తుంది. నేడు ప్రపంచ మానవాళి సంబరంగా వాడుకుంటున్న అత్యాధునిక డిజిటల్ టెక్నాలజీకి మరో వైపు దాగి రెచ్చిపోతున్న వికృత విశృంఖల రూపం మానవ సమాజాన్ని భయకంపితులను చేస్తున్నది. మానవ శ్రేయస్సును కోరుతూ కృత్రిమ మేధ విభాగంలో శాస్త్రసాంకేతిక నిపుణులు ప్రవేశ పెడుతున్న ఆధునిక టెక్నాలజీని క్షణాల్లో దుర్వినియోగం చేయడానికి వక్రబుద్ధుల సైబర్ నేరగాళ్లు అసహ్యకర అతి తెలివిని ప్రదర్శిస్తూ సమాజ అశాంతికి ఆజ్యం పోస్తున్నారు. మంచి కోసం రూపొందించిన టెక్నాలజీని చెడు పనులకు ఉపయోగించడం రోజు రోజుకు పెరిగి పోతున్నది. నేడు పలు మానవహిత ప్రయోజనాలు కోరుతూ రూపొందించిన డీప్ ఫేక్ టెక్నాలజీని దుర్వినియోగం చేస్తూ విశ్వ డిజిటల్ సంక్షోభానికి దారి తీస్తున్నట్లు తేటతెల్లం అవుతున్నది. సినీ తారలు, ప్రముఖ రాజకీయ నాయకులు, సెలబ్రిటీలు, సాధారణ పౌరులను ప్రతి ఒక్కరిని భయపెడుతున్న నేటి సాంకేతిక పదం డీప్ ఫేక్ టెక్నాలజీ మన

## టెక్నాలజీ కి పరాకాష్ట డీప్ ఫేక్ వీడియోలు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సహి తం వదల లేదు. నరేంద్ర మోదీ గార్బా నాట్యం చేస్తున్నట్లు ఒక అవాస్తవ డీప్ ఫేక్ వీడియోను ప్రత్యక్షంగా చూసిన నెటిజెన్లు అది నిజమే అనేంతలా నమ్మి వాపోతున్నారు. అలాగే లిఫ్ట్ ఎక్కుతున్న జారీ పటేల్ అనే మహిళ ఒరిజినల్ వీడియోను డీప్ ఫేక్ టెక్నాలజీని ఉపయోగించి సినీ నటి రష్మిక మందన్న ముఖం చేర్చి అవాస్తవ వీడియోగా మన స్మార్ట్ ఫోన్లలో చక్కర్లు కొట్టేసా చేశారు వక్రబుద్ధుల సైబర్ నేరగాళ్లు. ఇలాంటి నకిలీ అశ్లీల పోర్న్ వీడియోల ఉచ్చులో కత్రినా, కాజల్ లాంటి అనేక తారలు సహితం డీప్ ఫేక్ టెక్నాలజీ బారిన పడడం జరిగి పోయింది. డీప్ ఫేక్ టెక్నాలజీ సృష్టించిన అవాస్తవ, అభ్యంతరకర, అసహ్య, అశ్లీల వీడి యో లు/ఆడియోలు/ పోటోలు నెట్టింట్లో వైరల్ కావడం, ఆయా వ్యక్తుల పరువు ప్రతిష్టలు దావాగ్నిలా దహించి వేయడం జరుగుతున్నది. నిజం కాదని తెలిసే లోగా అవాస్తవ, అబద్ధపు వీడియో/ఆడియో ఇంటర్నెట్లో ప్రపంచాన్ని చుట్టేస్తున్నాయి. మన కళ్లను సహితం సునాయాసంగా మోసం చేస్తున్న ఆధునిక అక్రమ టెక్నాలజీగా నేడు డీప్ ఫేక్ వార్తల్లోకి ఎక్కింది. రానున్న రోజుల్లో డీప్ ఫేక్ టెక్నాలజీ సమాజానికి అత్యంత ప్రమాదకర ముప్పుగా మారవచ్చని దేశ ప్రధాని వాపోవడంతో డీప్ ఫేక్ టెక్నాలజీ గురించి ప్రజలు ఆందోళన కలిగించే అంశంగా చర్చించుకుంటు న్నారు. చెప్పింది నమ్మకండి అంటూనే కళ్లతో చూసిందే నమ్మండి అన్న పాత మాట. నేడు మన కళ్లను సహితం మోసం చేస్తున్న వికృత వీడియోలు నెట్లో చక్కర్లు కొడుతున్నాయి.. మన కళ్లను సహితం మోసం చేయగల అశ్లీల, అవాస్తవ, అవమా నకర, అభ్యంతరకర డీప్ ఫేక్ వీడియోలు ఆయా అమాయక వ్యక్తు ల మానసిక క్షోభకు కారణం అవుతున్నది. జరుగుతున్నాయి చూ`స్తూ మానసిక క్షోభకు గురికావడం తప్ప ఏం చేయాలో, ఎవరికి చెప్పాలో తెలియడం లేదు. ఇలాంటి డీప్ ఫేక్ వీడియోలను ఫోరెన్సి క్ నిపుణులు మినహా మనలాంటి సాధారణ పౌరులు అవి అవాస్తవ`మైన వీడియోలని తెలుసుకోలేం. అత్యాధునిక డీప్ ఫేక్ టెక్నాలజీతో తయారు చేసిన పోటీలు, వీడియోలు, ఆడియోలు తీవ్ర అలజడిని సృష్టిస్తూ, ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లేదా కృత్రిమమేధ) యుగంలో డీప్ ఫేక్ వీడియో సమాచారం వాయు వేగంతో ప్రపం చాన్ని చుట్టేస్తూన్నాయని, ఇది ఒక ప్రధాన సంక్షోభానికి దారి తీస్తున్నట్లు నిపుణులు హెచ్చరిస్తున్నారు. అవాస్తవ ఫోటో, వీడియో సమాచారాన్ని ప్రజలు నమ్మే విధంగా డీప్ ఫేక్ టెక్నాలజీ తన వెకిలి, దుర్మార్గపు, విధ్వంసకర సామర్థ్యాలను చూపుతున్నది. వ్యక్తుల పరువు, ప్రతిష్టలను మంటగలువుతున్న డీప్ ఫేక్ టెక్నాలజీ ఉపయోగించి తయారు చేసిన అసహ్యకర వీడియో చేష్టలు వాల్డ్ ఫైర్ వలె శరవేగంగా వ్యాప్తి చెందడం ఆందోళనకు కారణం అవు తున్నది. మార్ఫింగ్ అనే మాటను మనం తరుచుగా వింటున్నాం. ఫోటోలో ఉన్న వ్యక్తి ముఖాన్ని మార్చి మరోకరు ఫోటోను అమర్చ డాన్ని మార్ఫింగ్ అంటాం. ఫోటోషాప్ అనే ఆత్యాధునిక ఫోటో ఎడిటింగ్ టెక్నాలజీ అందుబాటులోకి రాగానే అతి తెలివి ప్రదర్శించే తిక్క సాంకేతిక నిపుణులు మార్ఫింగ్ ప్రక్రియను ప్రపంచానికి పరి చయం చేశారు. మార్ఫింగ్ మాధ్యమంగా సినీ తారలు, రాజకీయ ప్రముఖులు, సెలబ్రిటీల అశ్లీల ఫోటోలను తయారు చేసి నెట్టింట్లోకి వదలడం జరుగుతోంది. మార్ఫింగ్ ప్రక్రియకు ఫోటోలను మాత్రమే ఎడిట్ చేసి ముఖాలను మార్చగలిగే సామర్థ్యం ఉన్నది. మార్ఫిం గ్ ప్రక్రియకు అత్యాధునిక రూపంగా డీప్ ఫేక్ టెక్నాలజీ ప్రవేశిం చింది. డీప్ ఫేక్ టెక్నాలజీని ఉపయోగించి మరో అశ్లీల అడుగు ముందుకేసి వీడియోలోని వ్యక్తుల ముఖాలను, రూపాలను సహితం క్షణాల్లో మార్చ గలుగుతున్నారు సైబర్ నేరగాళ్లు. అబద్దాన్ని నిజం చేస్తూ మన కళ్లను మోసం చేసే టెక్నాలజీగా డీప్ ఫేక్ అవతార మెత్తింది. డీప్ ఫేక్ టెక్నాల జీని దుర్వినియోగం చేస్తూ బాలల పోర్న్ వీడియోలు, సెలబ్రిటీల అశ్లీల పోర్న్ వీడియోలు, ప్రతీకారపూర్వక అవాస్తవ వీడియోలు, అబద్ధపు వార్తలు, ఆర్థిక నేరాలు, బ్లాక్మెయిల్ వీడియోలు, బెదిరింపు వీడియోలు, బూటకపు వీడియోలు లాంటివి చేస్తున్నారు. ఈ నకిలీ వీడియోల్లోని వ్యక్తుల హావభావాలను సహితం సహజంగా కనిపించేలా సైబర్ నేరగాళ్లు తమ దుర్మార్గులు బుద్దులను చూపగలుగుతున్నారు. సినీ తారలు, రాజకీయ నాయకులు, సెలబ్రిటీలను లక్ష్యంగా చేసుకొని వ్యాపిస్తున్న డీప్ ఫేక్ వికృత వీడియోలు సామాన్యుల వరకు చొచ్చుకొని వచ్చి వారి సంసారిక జీవితాలను, పెళ్లి కాని అమ్మాయిల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టే ప్రమాదం దగ్గరలోనే ఉందని హెచ్చరిస్తున్నారు. భార్యాభర్తల మధ్య చిచ్చు పెట్టగల సామర్థ్యం ఈ టెక్నాలజీకి ఉండడం రేపటి కుటుంబ వునాదులకు చిచ్చు పెట్టడానికి కారణం కావచ్చు. సినిమాల్లో ప్రమాదకర ఫైట్లు, సాహసోపేతమైన సీన్లలో డూప్ల ను పెట్టి డీప్ ఫేక్ టెక్నాలజీ ద్వారా డూప్ల స్థానంలో హీరోల ముఖా లను పెట్టడం లాంటి ప్రయోజనాలున్న టెక్నాలజీ నేడు దారి తప్పి పలువురి పరువు ప్రతిష్టలను మంటగలిపే దుస్థితికి చేరడం సోచ నీయం, ఆక్షేపణీయం. డీప్ ఫేక్ టెక్నాలజీని దుర్వినియోగం చేయడంతో పాటు దుష్పరిణామాలకు ఆజ్యం పోస్తున్న ఈ విషవల యాన్ని సత్వరమే ఛేదించగలగాలని సమాజం కోరుతున్నది. డీప్ ఫేక్ సాంకేతిక పరిజ్ఞానం అభ్యంతరకర, అశ్లీల, అవాస్తవ వికృత వీడియోల పట్ల అవగాహన కలిగి ఉంటూ అవి నిజమైనవా కాదని గుర్తించగలగడం, విజ్ఞతను ప్రదర్శిస్తూ ఫేక్ వీడియోలను నమ్మక పోవడం మాత్రమే మనం ఇప్పుడు చేయగలం. కళ్లు/కను రెప్పల కదలికల తేడాలు, బ్యాక్గ్రౌండ్ కలర్ బ్రైట్నేస్లో తేడాలు, ఆడియో లిప్ సింక్ కాకపోవడం, అసాధారణ శరీర సౌష్టవాలు, కృత్రిమ ముఖ కదలికలు, అసాధారణ ముఖ కదలికలు, అశ్లీల బాడీ పోశ్చర్లు, ఇతరులకు పంపే ముద్దు విశ్లేషణలు చేసుకోవడం, ఫేక్ వీడియోల పట్ల అవగాహన కలిగి ఉండడం, ఫేక్ వీడియోలను గుర్తించే ఏఐ యాప్లను అశ్రయించడం లాంటి అంశాలను గమనిస్తూ/గుర్తిస్తూ అది ఫేక్ వీడియో అని తెలుసుకోవడంతో పాటు కట్టడి చేయడానికి మన స్థాయిలో మనమే ప్రయత్నించాలి.

# పతాకస్థాయిన జల జగడం

- రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఉద్రిక్తతలు
- శాంతి భద్రతల సమస్యగా మారిన వైనం
- కేంద్రం జోక్యంతో మలుపులు తిరుగుతున్న వివాదం
- భద్రత గుప్పిట సాగర్ డ్యాం
- సి .ఆర్. పి .ఎఫ్. దళాల ఆధీనంలోకి తేవాలని నిర్ణయం
- త్వరలోనే తెలంగాణ, ఏపీ సీఎంల బేటి

వి.వీరాంజనేయులు
సూర్య బ్యూరో , 9392234163

తెలంగాణ అసెంబ్లీకి జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల మధ్య జలాల వివాదం నెలకొనడం చర్చనీయాంశంగా దీంతో ఈ సమస్య పరిష్కారంపై కేంద్రం కూడా రంగంలోకి దిగింది.గత కొన్ని సంవత్సరాలుగా జలజగడం ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల మధ్య ఉన్నప్పటికీ, ఎలాంటి పరిష్కారానికి నోచుకోకుండానే అపరిష్కృతంగా ఉండిపోయాయి. అంతా ప్రశాంతంగా ఉంటున్న తరుణంలో తెలంగాణ రాష్ట్రానికి ఎన్నికలు సరిగ్గా పోలింగ్ ప్రారంభానికి ముందు మళ్ళీ జలవివాదం నెలకొనడం ఉత్కంఠ ను కలిగించింది.ఈ పరిణామాల నేపథ్యంలో నాగార్జునసాగర్ జల జగడం చిలికి చిలికి గాలి వానగా మారుతుండడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇప్పటికే నాగార్జునసాగర్ విషయంలో రెండు తెలుగు రాష్ట్రాలు పట్టిన పట్టు వదలకుండా భీష్మించుకు కూర్చోవడంతో ఈ వ్యవహారంపై తాజాగా కేంద్రం దృష్టి సారించింది. నాగార్జునసాగర్ జలాల విడుదలపై ఏపీ, తెలంగాణ మధ్య నెలకొన్న వివాదాన్ని పరిష్కరించాలని కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు ప్రయత్నం చేస్తున్నప్పటికీ, ఆ ప్రయత్నాలు సఫలం కాలేదు. ఫలితంగానే కేంద్ర హోంశాఖ ఇప్పుడు రంగంలోకి దిగింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, డీజీపీలతో శుక్రవారం కేంద్ర హోం శాఖ ముఖ్య కార్యదర్శి అజయ్ సమీక్ష నిర్వహించారు. దిద్దుబాటు చర్యలకు దిగారు.సాగర్ జలాల విడుదల విషయంలో నవంబర్ 28కి ముందు ఉన్న పరిస్థితి కొనసాగిస్తూ, నాగార్జునసాగర్ డ్యాం నిర్వహణను కృష్ణా నది యాజమాన్య బోర్డుకు అప్పగించాలని సూచించారు.అంతేకాకుండా సిఆర్పిఎఫ్ దళాల పర్యవేక్షణకు అప్పగించాలని కేంద్ర హోం శాఖ కార్యదర్శి ప్రతిపాదించారు . ఈ ప్రతిపాదనకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అంగీకరించాయి. నవంబర్ 29వ తేదీ రాత్ర ఏపీకి చెందిన దాదావు 500 మంది సాయుధ పోలీసులు నాగార్జునసాగర్ డ్యాం పైకి వచ్చి సీసీ కెమెరాలు ధ్వంసం చేశారని ఫిర్యాదు అందడం సంచలనంగా మారింది.నాగార్జునసాగర్ డ్యాం యొక్క 5, 7 గేట్లు తెరిచి, దాదావు 5 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారని, తెలంగాణ సిఎస్ శాంతకుమారి కేంద్ర హోం శాఖకు మరో ఫిర్యాదు చేశారు. వాస్తవిక పరిస్థితులను వెల్లడించారు. తెలంగాణ శాసనసభ ఎన్నికల నిర్వహణలో ఉన్న సమయంలో ఏపీ ప్రభుత్వం చేసిన ఈ చర్య సమస్యను సృష్టించిందని పేర్కొన్నారు.ఏపీ ప్రభుత్వం ఈ తరహాలో అతిక్రమణలకు పాల్పడడం ఇది రెండవసారి అని శాంత కుమారి స్పష్టం చేశారు. ఏపీ చేసిన ఈ పనితో హైదరాబాద్ నగరంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన రెండు కోట్ల మంది ప్రజల తాగునీటి అవసరాలకు తీవ్ర ఆటంకం ఏర్పడిందని తెలంగాణ ప్రభుత్వం పేర్కొంది. 2014 నుంచి కొనసాగుతున్న మాదిరిగానే స్టేటస్ కో ని కొనసాగించాలని తెలంగాణ కేంద్ర హోం శాఖకు విజ్ఞప్తి చేశారు.

ఒకవైపు తెలంగాణ రాష్ట్రానికి హోరాహోరీగా ఎన్నికలు జరుగుతున్నాయి. మరోవైపు సున్నితమైన ఈ అంశానికి సంబంధించి కృష్ణా జలాల వివాదం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య దుమారం రేపుతున్నది. నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దౌర్జన్యంగా నీటిని తీసుకుంటున్నదని తెలంగాణ ప్రభుత్వం ఆరోపిస్తున్నది. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్న సమయంలో, ఏపీ పోలీసులు నాగార్జునసాగర్ డ్యాం పైకి వచ్చి నీటిని విడుదల చేయడానికి ప్రయత్నించారు. ఈ సమయంలో రెండు రాష్ట్రాల పోలీసుల మధ్య ఘర్షణ జరిగింది.

ఎట్టకేలకు ఏపీ పోలీసులు కృష్ణా జలాలను విడుదల చేశారు. ఆంధ్ర భూభాగంలో ఉన్న సాగర్ డ్యాం పై 13 గేట్లను ఆక్రమించిన ఏపీ పోలీసులు వాటిని తమ అధీనంలోకి తీసుకొని భారీగా మోహరించి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ఇక ఇదే సమయంలో తెలంగాణ పోలీసులు ఏపీ పోలీసులపై కేసు నమోదు చేశారు. అక్రమంగా తమ భూభాగంలోకి చొరబడ్డారు అని వారిపై కేసులు నమోదు చేయడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది.తెలంగాణ ప్రభుత్వం ఏపీ నీటిని విడుదల చేయడంపై కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డుకు లేఖ రాసింది. నీటి విడుదల ఇలాగే కొనసాగితే ప్రాజెక్ట్ డెడ్ స్టోరేజ్ కు చేరే అవకాశం ఉందని కృష్ణ బోర్డుకు ఫిర్యాదు చేసింది.ఈ మేరకు ఏపీ ప్రభుత్వానికి కృష్ణ బోర్డు నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి నీరు తీసుకోవడం ఆపాలని ఆదేశాలు జారీ చేస్తూ లేఖ రాసింది. ఏపీ రాసిన లేఖలో అక్టోబర్ నెల కోసం అడిగిన ఐదు టీఎంసీల నీటిలో ఇప్పటికే 5.01 టిఎంసిల నీటిని విడుదల చేసినట్టు లేఖలో పేర్కొంది. నవంబర్ 30వ తేదీ తర్వాత నీటి విడుదలపై ఏపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి వినతి అందలేదని స్పష్టం చేసింది.నీటి కోసం ఎటువంటి విజ్ఞప్తి లేకుండా నీటిని విడుదల చేయడం సరైనది కాదని పేర్కొన్న కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ వెంటనే ఏపీ ప్రభుత్వం నీటి విడుదలను ఆపాలని లేఖ ద్వారా స్పష్టం చేసింది. అయితే ఏపీ ప్రభుత్వం మాత్రం తాము చేసిన పనిని సమర్థించుకుంటున్న పరిస్థితి కనిపిస్తున్నది.ప్రస్తుతం నాగార్జునసాగర్ డ్యాం వద్ద ఏపీ, తెలంగాణ అధికారులు చర్చలు జరువుతున్నారు. దీనిపైన కేంద్రం కూడా దృష్టి



సారించింది. మరోవైపు కృష్ణ బోర్డు అధికారులు సాగర్ వద్దకు చేరుకుని పరిస్థితిని కూడా సమీక్షించారు. ఈ క్రమంలో ఏపీ తెలంగాణ రాష్ట్రాలు ఏం చేయబోతున్నాయి అనేది తెలియాల్సి ఉంది.

**త్వరలో ముఖ్యమంత్రుల భేటీ**

ఇదిలా ఉండగా రెండు రాష్ట్రాల మధ్యన జల వివాదం నేపథ్యంలో త్వరలోనే రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు భేటి కానున్నారు. ఈ మేరకు పరిస్థితులు చర్చల దశలోవున్నాయి. తెలంగాణ రాష్ట్ర చంద్రశేఖర రావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ల మధ్య గతంలో రెండు సార్లు చర్చలు జరిగాయి. అయినప్పటికీ పరిస్థితిలు కొలిక్కి రాలేదు. తరచుగా గొడవలు జరుగుతూనే ఉన్నాయి. ఒక విధంగా ఇది శాంతి భద్రతల సమస్యగా మారింది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. కొత్త ప్రభుత్వం వస్తుందా, లేదా భారత రాష్ట్ర సమితి పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందా అనే విషయమై స్పష్టత రావాల్సిందే. ఫలితంగానే ఎన్నికల ఫలితాల అనంతరం రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య అత్యున్నత స్థాయి భేటీ జరగనున్నది. రెండు రాష్ట్రాల మధ్య నెలకొన్న ప్రాధాన్యత కలిగిన అంశం దృష్ట్యాకేంద్ర ప్రభుత్వం కూడా సత్వర పరిష్కార పట్ల ఆసక్తి కనబరుస్తున్నది.

**సీరియస్ గా పరిగణిస్తామని కాంగ్రెస్ సంకేతాలు**

ఇదిలా ఉండగా సరిగ్గా తెలంగాణ ఎన్నికల పోలింగ్ రోజు నాగార్జునసాగర్ డ్యాం వద్ద వివాదం చోటు చేసుకోవడం, రెండు రాష్ట్రాల పోలీసులు మధ్య పరిస్థితులు ఉద్రిక్త ంగా మారడాన్ని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీరియస్ గా పరిగణిస్తున్నది. ఈ మేరకు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి స్పందించారు .తాము అధికారంలోకి రాగానే రెండు రాష్ట్రాల మధ్య నెలకొన్న జలవివాదాలు మరియు నాగార్జునసాగర్ డ్యాం భద్రతపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించడంలో వెనుకంజ వేసే ప్రసక్తే లేదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పోలింగ్ సందర్భంగా ఏపీ పోలీసులు రంగ ప్రవేశం చేయడాన్ని కుట్రపూరితమైన చర్యగా ఆయన అభివర్ణించారు. ఇలాంటి చర్యలను తాము సహించబోమని రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

# బీఆర్ఎస్‌కు ఎదురుగాలి ఎందుకు?

- సైలెంట్ ఓటింగ్ కొంపముంచబోతుందా?
- బీఆర్ఎస్ కు గండంగా మారిన ఆర్టీసీ కార్మికులు, నిరుద్యోగ యువత ఓట్లు
- అభ్యర్థులపై వ్యతిరేకత బీఆర్ఎస్ కొంప ముంచబోతుందా?
- దళిత బంధు, కల్యాణ లక్ష్మి, కుల వృత్తులకు లక్ష నగదు
- పథకాల కమిషన్ లే బీఆర్ఎస్ కు నష్టం చేశాయా?
- జర్నలిస్టుల స్థలాలు ఇవ్వకపోవడం ఎదురుగా వచ్చిందా?




విద్య వెంకట్,
తెలంగాణ బ్యూరో 9391618181

తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికలు గతంలో మరెన్నో లేని విధంగా సైలెంట్ ఓటింగ్ అంచనాలకు అందని విధంగా జరిగిందని మేధావి వర్గాలు సైతం అంచనాలు వేయలేకపోతున్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఆయుర్వేదించిన తెలంగాణ రాష్ట్ర సమితి కాస్త భారత రాష్ట్ర సమితి ఆవిర్భవించిన తర్వాత రకరకాల విమర్శలు సద్విమర్శలు కొనసాగాయి. దేశ రాజకీయాలను మారుస్తానని కెసిఆర్ ప్రకటించి ఇతర రాష్ట్రాల్లో సైతం రాజకీయాలు చేస్తున్నారు. కర్ణాటకలో పోటీ చేస్తామని పోటీ చేయకుండానే మిగిలిపోయారు మహారాష్ట్రలో నాలుగైదు సభలు పెట్టి స్థానిక ఎన్నికల్లో పోటీ చేసి గ్రామపంచాయతీ స్థాయిలో బోనీ కొట్టారు.

అయితే ఢిల్లీలో పార్టీ కార్యాలయం ప్రారంభించినప్పటికీ తూతూ మంత్రంగా రాజకీయాలు చేస్తూ గడిపేశారు. అయితే ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో కేసీఆర్ చేసిన తప్పులని అనువుగా మార్చుకొని ప్రతిపక్షాలు ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి నేత సీఎం కేసీఆర్ పై విమర్శలు అందించారు. తెలంగాణ రాష్ట్ర సమితి పేరుతో ప్రారంభించిన పార్టీ భారత రాష్ట్ర సమితి ఏమిటి అని, తెలంగాణ సెంటిమెంట్ కోల్పోయారని ప్రతిపక్షాలు విమర్శలు సంధించారు. అయినప్పటికీ భారత రాష్ట్ర సమితి పేరుతోనే ఎన్నికలకు వెళ్ళగా ఈ ఎన్నికల్లో ప్రధానంగా దళిత బంధు, షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి, కులవృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం విషయంలో ఎమ్మెల్యేలు, మంత్రులు స్థానిక ప్రజాప్రతినిధులపై విమర్శలు వెల్లువెత్తాయి ఆ విమర్శలని అదునుగా చేసుకుని ప్రతిపక్షాలు ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పై టార్గెట్ ప్రారంభించారు. అంతేగాక తెలంగాణ ఉద్యమంలో మాట ఇచ్చినా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు 2018 ఎన్నికల్లో నిరుద్యోగ భృతి, విషయంలో సరైన నిర్ణయం తీసుకోకుండా నిరసనలు అణగదొక్కడంతో విమర్శల పాలయ్యారు. దీంతో ఆర్టీసీ కార్మికులు, నిరుద్యోగులు వ్యతిరేకంగా ప్రచారం చేశారు. వైపు మరోవైపు జర్నలిస్టులకు ఇవ్వాల్సిన జవహర్ లాల్ హౌసింగ్ సొసైటీ స్థలాలను ఇవ్వకపోవడంతో తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. జర్నలిస్టులందరూ సుమారు తొమ్మిది కోట్లకు పైగా నిధులు సేకరించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వానికి చెల్లించినప్పటికీ ఆ స్థానాలు ఇవ్వాలని సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో జర్నలిస్టుల నుండి తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టు సైతం తెలంగాణ ఎన్నికల్లో కనపడింది. చంద్రబాబును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అరెస్టు చేసి జైల్లో పెట్టడం తో తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ సైబరాబాద్ ప్రాంతాల్లో నిరసన తెలిపిన సందర్భంగా భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు ఐటి వురపాలక శాఖ మంత్రి కేటీఆర్ నిరసన పట్ల వ్యతిరేకంగా మాట్లాడడం పై తీవ్రదుమారమే రేగింది. ప్రజాస్వామ్య దేశంలో నిరసన తెలుపడానికి ఎక్కడైనా హక్కు ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో తెలంగాణ ఉద్యమకారులు ఢిల్లీలో నిరసన తెలుపలేదా తెలంగాణ రాష్ట్ర సమితిని కాస్త భారత రాష్ట్ర సమితిగా మార్చిన తర్వాత ఇతర రాష్ట్రాల్లో తిరగడం లేదా అని సిబిఎన్ అభిమానులు ప్రశ్నించారు. అంతేగాక గత ఎన్నికల్లో మహాకూటమి పేరుతో కాంగ్రెస్ టిడిపి సీపీఐ జన సమితి లో కలిసి పోటీ చేయగా ఆశించిన ఫలితాలు మాత్రం రాలేదు. ఆ తదుపరి జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేయకుండా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపడంతో నల్గొండ, భువనగిరి పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకోగా చేవెళ్ల జహీరాబాద్ పార్లమెంట్ స్థానాల్లో స్వల్ప ఆదిత్యంతో పరాజయం పాలయ్యారు. దీంతో టీడీపీ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదు. వారు సైలెంట్ గా నిశ్శబ్ద విప్లవాన్ని సూచించే స్థాయిలో ఈ దఫా అధికార భారత రాష్ట్ర సమితికి వ్యతిరేకంగా ఓటు వేసి కాంగ్రెస్ ను అక్కున చేర్చుకున్నట్లు ప్రచారం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో ఓటర్లు ఎవరికి అనుకూలంగా తీర్పు ఇవ్వనున్నారు? ఏ పార్టీకి ఎక్కువ సీట్లు కట్టబెట్టనున్నారు? ఇప్పుడు అందరిలోనూ ఇదే ఉత్కంఠ నెలకొంది. నిన్నటి వరకు పాటించిన నిశ్శబ్దాన్ని ఓటరు ఛేదించారా? అంటే నిజమనే ట్రెండ్ కన్పిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ గాలివీస్తోందనీ, ప్రభుత్వ వ్యతిరేకత బహిర్గతమైందనే అభిప్రాయం బలంగా వ్యక్తమవుతోంది. బీఆర్ఎస్, బీజేపీలతో పోల్చుకుంటే కాంగ్రెస్ అనుకూల వాతావరణం వ్యక్తమైంది. బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి అండదండగా నిలిచిన ఓరుగల్లు ఓటర్లు ఈసారి భిన్నమైన దిశను ఎంచుకున్నారా? అనే చర్చసాగుతోంది. పదేళ్ళ బీఆర్ఎస్ ప్రభుత్వంపై వ్యతిరేకత, అనుకూలతను పక్కకుపెడితే ప్రజలు నిజంగానే మార్పును కోరుకున్నారనే అభిప్రాయాన్ని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. చిత్రమేమిటంటే బీఆర్ఎస్ తో ఢీఢీ అనే తీరుగా తమ వ్యతిరేకతను తీవ్రంగా వ్యక్తపరచకుండా ఓటర్లు సైతం అత్యంత తెలివిగా వ్యవహరించారనే చర్చ సర్వత్రా సాగుతోంది. ఫలితాలు ఎలా? ఉన్నా ప్రభుత్వ వ్యతిరేకత ఫలితాలొస్తాయనే అంచనాతో ఉన్నారు. మెజార్టీ స్థానాలకు ప్రభుత్వ వ్యతిరేకత వ్యక్తమవుతున్నట్లు భావిస్తున్నారు. నిరుద్యోగులు, విద్యార్థుల నుంచి బహిరంగ వ్యతిరేకత వ్యక్తం కాగా, ప్రభుత్వ ఉద్యోగులు ఈదిశలోనే సాగారు. తమ బిడ్డలకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించలేదనే వ్యతిరేకత వ్యక్తమైంది. మహిళల్లో మాత్రం మిశ్రమ స్పందన లభించింది. ప్రభుత్వ వ్యతిరేకతకు తోడు స్థానికంగా అభ్యర్థులపై వ్యతిరేకత తీవ్రంగా కన్పించింది. కనీస ప్రజాస్వామిక హక్కులు, ఆత్మగౌరవం, స్వేచ్ఛాపూరిత వాతావరణం తదితర అంశాలపై పౌర, ప్రజాసంఘాలు ఈ దఫా బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా నిలబడ్డాయి. బీఆర్ఎస్ అనుకూల మేధావి, ప్రజా సంఘాలు సర్కారును సమర్థించుకోలేని స్థితిలోకి చేరుకున్నారు. ఇక, రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారంతో హోరెత్తించిన రాజకీయ పార్టీలు.. రాష్ట్రంలోని ఆదివాసీ గూడేలు, మారుమూల గ్రామాలకు కనీసం ఓటును అభ్యర్థించేందుకు కూడా వెళ్లలేదు ఏ పార్టీ అభ్యర్థి కూడా ఆ ప్రాంతాలను సందర్శించలేదు. ఈ క్రమంలోనే ఆదివాసీ గిరిజన ఓటర్లు కూడా నిశ్శబ్దంగా వ్యవహరించారని చెప్పకతప్పదు. వైపు సెటిలర్ల ఓట్లు నిశ్శబ్ద విప్లవంగా కొనసాగింది. సెటిలర్ల ఓట్లు ఎటు పడ్డాయో? అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో అధికార పక్షం ఓడిపోవడానికి సైతం సిబిఎన్ గ్రూప్ ఇతర పార్టీలకు మద్దతు పలకడమే కారణమన్న చర్చ సైతం జరుగుతుంది. చంద్రబాబు అరెస్టయినప్పుడు చాలా మంది ఐటీ ఉద్యోగులు రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేశారు. హైటెక్ సిటీ, మాదావూర్, గచ్చిబౌలిల్లో నిరసనలు తెలిపారు. ఏపీలో నిరసనలు చేసుకోవాలంటూ మంత్రి కేటీఆర్ సహా పలువురు మంత్రులు ఓపెన్గా కామెంట్ చేశారు. తలసాని వంటి వాళ్లు మాత్రం చంద్రబాబుకు అనుకూలంగా మాట్లాడారు. అయితే కాంగ్రెస్ ముఖ్య నేతలంతా చంద్రబాబుకు సపోర్టా నిలిచారు. ఐటీ ఉద్యోగులకు మద్దతుగా మాట్లాడారు. నిరసనలను పోలీసులు అడ్డుకోవడాన్నీ ప్రశ్నించారు. చంద్రబాబు అరెస్టుపై తెలంగాణలో జరిగిన ఆందోళనలు, పరిణామాలపై ఏపీలో అధికార వైసీపీ కూడా స్పందించింది. వాళ్లంతా అసలు ఐటీ ఉద్యోగులే కారంటూ ప్రకటనలు ఇచ్చింది. ఇది కేటీఆర్ వ్యాఖ్యలతో ముడి పెట్టడంతో రాజకీయం రసవత్తరంగా మారిందనే చెప్పాలి. ఈ క్రమంలో సెటిలర్ల ఓట్లు ఏ పార్టీవైపు మొగ్గు చూపారననే ఆసక్తి ఏపీ రాజకీయ వర్గాలు, ప్రజల్లో నెలకొనటంతో పాటు బిజేపి, టిఆర్ ఎస్ ల ఓటమిపైనా బెట్టింగులకు పెద్ద ఎత్తున దారి తీసిందనే చెప్పక తప్పదు. నాయకులు తమ వద్దకు వస్తారని, తమ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి. వాటిని పరిష్కరించే వారికే తమ ఓటు వేస్తామని చెప్పేందుకు ఎదురుచూసినా ఫలితం లేకుండా పోయింది. తమ వద్దకు ఎవరూ రాకపోవడంతో.. చివరికి వారు ఏ నిర్ణయం తీసుకుని పోలింగ్ బూతులలో తన నిశ్శబ్దాన్ని బ్యాలెట్ బాక్సులలో చూపారన్నది కూడా ఇప్పుడు కీలకంగా మారిందన్నది విశ్లేషకుల మాట వినిపిస్తోంది.

# ఢిల్లీకి మోకరిల్లాల్సిన అవసరం లేదు కానీ విధేయత తప్పనిసరి

ప్రస్తుతం రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తమ అధికారాన్ని మరొక్కసారి కొనసాగించాలని ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు దక్కించుకొని అధికారాన్ని చేపట్టి రాష్ట్రాన్ని ఏలాలని కలలుగన్న బిఆర్ఎస్ అధినేత కేసీఆర్.ఇక రాష్ట్రంలో తాము చేసిన అభివృద్ధి పనులే తమను గెలిపిస్తాయని అంటూనే రాష్ట్ర ప్రజలను దేశ పౌరులను రాష్ట్ర దేశ అని విభజన చేస్తూ అసలు మనం భారతీయులమేనా అన్నట్టుగా ఆలోచించే విధంగా సాటి భారతీయులే ఒకరినొకరు అవమానించుకునే విధంగా పరిస్థితులు కల్పించిన సందర్భాలు లేకపోలేదు.తనకు రాష్ట్రంలో రాజకీయాలు,పదవులే ముఖ్యం అన్నట్టుగా వ్యవహరించడం తీవ్ర చర్చలకు దారితీసాయి.ప్రస్తుతం ఒక నాయకుడికి



రాష్ట్రంతో పాటు,దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మాట్లాడిన నాడే, వ్యవహరించిన నాడే తనకు రాష్ట్రంలో రాజకీయాలు చేయడానికి,పదవీ బాధ్యతలు చేపట్టడానికి అర్హత ఉంటదని కూడా చర్చించుకుంటున్న ప్రజలు.కేవలం నిన్న మొన్న వుట్టిన ఒక పార్టీ ప్రయోజనాల కోసం రాష్ట్ర,దేశ ప్రజల ప్రయోజనాలను భవిష్యత్తును పణంగా పెట్టి వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని నిలదీస్తున్న తెలంగాణ సమాజం.ఒక పార్టీ నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చింది నన్ను ఆ స్థాయికి తీసుకొచ్చింది అని మాట్లాడే ప్రజాప్రతినిధులు,నాయకులు అసలు ఆ పార్టీ వుట్టడానికి ఆ పార్టీ మనుగడకే కేంద్రంగా నిలిచిన ఈ రాష్ట్రం, ఈ దేశం పట్ల నీవు ఇంకెంత బాధ్యతగా ఉండాలి ఇంతకు ఎన్నో రెట్లు కృతజ్ఞతా భావంతో,ఎంతో ప్రేమాభిమానంతో ఉండాలని ఒక్కసారైనా ఆలోచించావా లేదు నన్ను ఆ పార్టీ ఈ స్థాయికి తీసుకొచ్చింది పార్టీకి విధేయులుగా ఉండాలి పార్టీ నాయకత్వానికి విధేయుడుగా ఉండాలి అని ఆలోచిస్తున్నావే గాని రాష్ట్ర దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రానికి దేశానికి విధేయుడుగా ఉండాలి దేశ భవిష్యత్తుకు బాసటగా నిలిచే ఒక వారధిగా నిలవాలి అని ఇంగిత జ్ఞానం కలిగి ఉన్నావా అని కూడా ప్రశ్నిస్తున్న సమాజం ప్రస్తుతం సిద్ధమైంది.రాష్ట్రంలో రాజకీయ నాయకులు ఎంత మతి గతితప్పి మాట్లాడుతున్నారో వారికే అర్థం కాని పరిస్థితిలో ఉన్నారని వివిధ సందర్భాల్లో వారు మాట్లాడుతూ ఢిల్లీకి మోకరిల్లాల్సిన అవసరం ఏముంది అంటున్నారు కానీ ఒకప్పుడు ఢిల్లీకి మోకరిల్లితే నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి లభించిందనే విషయాన్ని వారు గ్రహించక పోవడం ఎంతో ఆశ్చర్యానికి గురిచేస్తుంది.గతంలో అనుభవించిన బానిసత్వ పరిస్థితులు మళ్ళీ రావద్దంటే ఢిల్లీకి మనం విధేయత కలిగి ఉండాలి అంతే కానీ మోకరిల్లాల్సిన అవసరం లేదు.ఈ విషయం కూడా పలు సందర్భాల్లో ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, ఎంపీలు కూడా మాట్లాడుతూ గతంలో నిజాం పాలనలో తెలుగు భాషను పూర్తిగా అణచివేశారని తెలుగు మహాసభల కార్యక్రమం పెట్టుకున్నా కూడా ఆ కార్యక్రమాన్ని ధ్వంసం చేసి ఆ టెంట్ ను తగుల పెట్టి తెలుగు పదమే ఉచ్చరించడానికి వీలు లేకుండా తెలుగు పదాన్ని మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను అణచివేశారని చెప్తున్న రాజకీయ నాయకులు ఏ పార్టీలో ఉన్నారో అదే పార్టీ నాయకులు ఢిల్లీకి విధేయత కలిగి ఉండాలని చెప్పాల్సింది పోయి తెలంగాణ యావత్ ప్రజానీకాన్ని ఢిల్లీకి దూరం చేసే కుట్రలు చేస్తున్నారు.గతంలో జరిగినటువంటి పరిస్థితులు మళ్ళీ రావని మీరు గ్యారెంటీ ఇవ్వగలరా,అటువంటి పరిస్థితులు ఇప్పుడు లేవని మీరు నిరూపించగలరా అని నినదిస్తున్న యువత.

సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు 9985021041.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# స్టాక్ మార్కెట్లలో బుల్ జోరు

- రాణించిన దిగ్గజ కంపెనీలు
- 493 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 135 పాయింట్లు పెరిగిన నిఫ్టీ

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగవ రోజు లాభాలను మూటకట్టుకున్నాయి. దిగ్గజ కంపెనీలు రాణించడంతో మార్కెట్లు లాభాల్లో పయనించాయి. శుక్రవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 493 పాయింట్లు లాభపడి 67,481కి చేరుకుంది. నిఫ్టీ 135 పాయింట్లు ఎగబాకి 20,268 వద్ద స్థిరపడింది.

బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్ : ఐటీసీ (3.28%), ఎన్టీపీసీ (2.97%), యాక్సిస్ బ్యాంక్ (2.71%), ఎల్ అండ్ టీ (2.52%), బజాజ్ ఫైనాన్స్ (1.84%). టాప్ లూజర్స్ : విప్రో (-1.34%), మహీంద్రా అండ్ మహీంద్రా (-1.27%), మారుతి (-0.37%), ఇండస్ ఇండ్ బ్యాంక్ (-0.35%), టెక్ మహీంద్రా (-0.29%).






## పీఎన్బీ మెట్‌లైఫ్ ప్రచారకర్తగా

# సూపర్‌స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన

దేశంలోని దిగ్గజ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీల్లో ఒకటైన పీఎన్బీ మెట్లైఫ్, ప్రతి భారతీయునికి కరో బడే సప్నో కీ తయ్యారీ అనే సందేశాన్ని అందించడం కోసం క్రికెట్ సంచలనం స్మృతి మంధానతో జట్టు కట్టింది. ఆమెతో బ్రాండ్ అనుబంధం అనేది పీఎన్బీ మెట్లైఫ్ ద్వారా వినియోగదారులు తమ కలలను సాకారం చేసుకుంటూనే, మరింత పెద్ద కలలు కనేలా స్ఫూర్తినివ్వడంతో పాటు ప్రోత్సహించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. పీఎన్బీ మెట్లైఫ్ కొత్త ప్రచారకర్త భారత క్రికెట్లో పేరొందిన వ్యక్తి, ఆమె మెరుపులాంటి బ్యాటింగ్ నైపుణ్యానికి ప్రసిద్ధి. స్మృతి రెండు సార్లు ఐసీసీ మహిళా క్రికెటర్ వార్షిక పురస్కారాన్ని దక్కించుకున్నారు అలాగే అర్జున అవార్డు గ్రహీత కూడా. ఆమె ప్రస్థానంలో పట్టుదల, విశ్వాసం, క్రమశిక్షణలతో కూడిన విలువలు ఉన్నాయి, ఇది భారతీయులందరికీ పీఎన్బీ మెట్లైఫ్ను ఒక నమ్మకమైన ఇన్సూరెన్స్ భాగస్వామిగా చేస్తుంది.

పీఎన్బీ మెట్లైఫ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ శ్రీ ఆశిష్ కె. శ్రీవాస్తవ మాట్లాడుతూ . పీఎన్బీ మెట్లైఫ్ కుటుంబంలోకి స్మృతి మంధానను ఆహ్వానించడం మాకు చాలా ఆనందంగా ఉంది. క్రీడల పట్ల ఆమె అంకితభావం, మైదానంలో అసాధారణ ఆటతీరు, అభిమానులు కష్టపడి పని చేసేలా, పెద్ద పెద్ద కలలు కనేలా ప్రేరణనిస్తాయి. ఈ భాగస్వామ్యం ద్వారా, పీఎన్బీ మెట్లైఫ్ భారతీయులందరూ పెద్ద పెద్ద కలలు కనేలా, వారి భవిష్యత్తుకు భద్రత కల్పించుకోవడం ద్వారా వారు అలా చేయగలిగేలా స్ఫూర్తినివ్వాలని భావిస్తోంది అని ఆయన పేర్కొన్నారు.

**ఈ భాగస్వామ్యం పట్ల స్మృతి మంధాన మాట్లాడుతూ..** పీఎన్బీ మెట్లైఫ్కు ప్రచారకర్తగా వారితో జట్టు కట్టడాన్ని నేను నిజంగా గౌరవంగా భావిస్తున్నాను. క్రికెట్లో ఊహించని సవాళ్లు, అవకాశాలు వచ్చినట్లుగానే, ఒక వ్యక్తి అన్నివేళలా సంసిద్ధంగా ఉండాల్సిన అవసరం ఉంది, జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులకు సిద్ధంగా ఉండటం మంచిది. జీవితమనే ఇన్నింగ్స్ సజావుగా సాగేందుకు లైఫ్ ఇన్సూరెన్స్ ఒక విలువైన సాధనంగా పనికొస్తుందని నేను నమ్ముతున్నాను. పీఎన్బీ మెట్లైఫ్తో భాగస్వామ్యం విషయంలో, అలాగే తమ ఆర్థిక భవిష్యత్తును ప్లాన్ చేసుకోవడం ఇంకా భద్రత కల్పించుకోవడానికి సంబంధించిన ప్రాముఖ్యత గురించి ఇతరులకు అవగాహనను కల్పించడం పట్ల నేను సంతోషిస్తున్నాను అని పేర్కొన్నారు.

## పొలిటికల్ మెట్రిక్స్ తెలంగాణ అసెంబ్లీ

# ఎన్నికల ఎగ్జిట్ పోల్ విశ్లేషణ



హైదరాబాద్, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల 2023 , పొలిటికల్ మెట్రిక్స్, భారతదేశంలోని ప్రముఖ రాజకీయ వ్యూహ సలహా సంస్థ, దాని ఎగ్జిట్ పోల్ విశ్లేషణను విడుదల చేసింది. పొలిటికల్ పబ్లిక్ రిలేషన్స్ నుండి క్యాంపెయిన్ వార్ రూమ్ మేనేజ్మెంట్ వరకు ప్రత్యేకమైన సేవలకు పేరుగాంచిన పొలిటికల్ మెట్రిక్స్ ఎన్నికల దృశ్యం యొక్క సమగ్ర అవలోకనాన్ని అందిస్తుంది, ఖచ్చితమైన పరిశోధన మరియు విశ్లేషణ ఆధారంగా సంభావ్య ఫలితాలను అంచనా వేస్తుంది. ఎగ్జిట్ పోల్ విశ్లేషణ: పొలిటికల్ మెట్రిక్స్ అంచనాలతో, కాంగ్రెస్ పార్టీ ప్రధాన పోటీదారుగా ఎదుగుతుందని అంచనా వేసిందిసీట్ల పరిధి 65-70 మరియు సంబంధిత ఓట్ షేర్ 43%. ఈ సూచన వ్యూహాత్మక ప్రచారాన్ని ప్రతిబింబిస్తుందినిర్వహణ, సునీల్ కానుగోలు బృందం నైపుణ్యంగా నాయకత్వం వహించి, అధికార వ్యతిరేక భావాలను పరిష్కరించడం మరియుబీజేపీతో సమర్థవంతంగా పోటీ చేస్తోంది. విశ్లేషణలో, అధికార బిఆర్ఎస్ 31- సీటు శ్రేణితో రెండవ స్థానాన్ని పొందగలదని అంచనా వేయబడింది.37 మరియు సంబంధిత ఓట్ షేర్ 37%. అధికార వ్యతిరేకతను తగ్గించడంలో సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీకారకాలు, ముఖ్యంగా నిరుద్యోగ వ్యక్తులు మరియు ప్రభుత్వ ఉద్యోగుల మధ్య అసంతృప్తి, ది బిఆర్ఎస్ కీలక విభాగాలలో స్థితిస్థాపకతను ప్రదర్శించింది.బీజేపీ 13% ఓట్లతో 8-12 సీట్లు సాధిస్తుందని అంచనా. గమనించదగినది కొన్ని జిల్లాల్లో పనితీరు పార్టీ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుంది, అయితే స్థిరమైన ఊపందుకుంది ఆరోపించిన అధికార పోరాటాలు మరియు ఇతర పార్టీలతో అనుబంధాలతో సహా అంతర్గత కారకాలు అడ్డుపడతాయి.హైదరాబాద్ రీజియన్లో తన కంచుకోటను కొనసాగిస్తూ ఎంఐఎం 6 సీట్లు సాధిస్తుందని, సిర్పూర్లో ఆర్ఎస్ ప్రవీణ్కుమార్ నేతృత్వంలోని బీఎస్పీ విజయం అధిస్తుందని అంచనా. కాగజ్ నగర్ అసెంబ్లీ సెగ్మెంట్ అదనంగా, సీపీఐ ఒక స్థానాన్ని దక్కించుకుంటుందని అంచనా.

## టి -హబ్ నుంచి నెక్ట్స్ వేవ్‌కు

# స్టార్టప్ స్పాట్‌లైట్ అవార్డు




హైదరాబాద్ : సాఫ్ట్వేర్ కెరీర్ల కోసం అగ్రగామి నైపుణ్యాభివృద్ధి వేదికగా గుర్తింపు పొందిన నెక్ట్స వేవ్, హైదరాబాద్లో ఉన్న ప్రీమియర్ ఇన్నోవేషన్ హబ్ మరియు ఎకోసిస్టమ్ ఎనేబుల్లర్ అయిన టి -హబ్ యొక్క 8వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల సందర్భంగా స్టార్టప్ స్పాట్లైట్ అవార్డ్ ఆఫ్ ది ఇయర్ అవార్డు ను అందుకుంది. ఈ గుర్తింపు నెక్ట్స వేవ్ కు ఎంతో ప్రత్యేకమైనది. ఇది విద్యారంగంలో నెక్ట్స వేవ్ యొక్క మూడు సంవత్సరాల ఆవిష్కరణల శ్రేష్ఠతను సూచిస్తుంది. ఇది సంస్థ యొక్క అసాధారణమైన బృందం యొక్క పట్టుదల, స్థిరత్వం మరియు దృఢమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. భారత యువతకు సాధికారత కల్పించడం మరియు లక్షల మంది భారతీయ విద్యార్థుల జీవితాల్లో సానుకూల ప్రభావాన్ని సృష్టించడం కోసం వారి లక్ష్యంలో భాగంగా ఉంది. భారతదేశపు అతిపెద్ద 4.0 స్టూడెంట్ టెక్ కమ్యూనిటీని నిర్మించినందుకు గుర్తింపు పొందడంతో, నెక్ట్స వేవ్ సహ వ్యవస్థాపకుడు కస్టమర్ ఎక్స్పీరియన్స్ హెడ్ శశాంక్ గుజ్జుల, సంస్థ తరవున అవార్డును సంతోషంగా స్వీకరించారు. తెలంగాణ ప్రభుత్వంలోని పరిశ్రమలు వాణిజ్యం మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగాల ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, సైయెంట్ వ్యవస్థాపకుడు బివిఆర్ మోహన్ రెడ్డి, టి హబ్ సీఈఓ మహంకాళి శ్రీనివాసరావు మరియు.ఆగిల్ వ్యవస్థాపకుడు రాజ్ ఎన్ సహా పరిశ్రమ ప్రముఖుల సమక్షంలో వేడుక జరిగింది. ఈ గుర్తింపు గురించి నెక్ట్స వేవ్, సహ వ్యవస్థాపకుడు మరియు కస్టమర్ ఎక్స్పీరియన్స్ హెడ్ శశాంక్ గుజ్జుల మాట్లాడుతూ, మా ప్రయాణంలో భాగమైన ప్రతి ఒక్కరికీ మేము మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. నెక్ట్స వేవ్ తో మేము సంవత్సరానికి పది లక్షల కొత్త-యుగం డెవలపర్లను సృష్టించే లక్ష్యంతో ఉన్నాము. దీని ద్వారా భారతదేశం ఒక టెక్నాలజీ పవర్హౌస్గా మారే ప్రయాణంలో మా వంతు కృషి చేస్తున్నాము. టి హబ్ నుండి వచ్చిన ఈ గుర్తింపు నాల్గవ పారిశ్రామిక విప్లవంలో ఉన్న అవకాశాల గురించి తెలుసుకుని, వాటిని సొంతం చేసుకునేందుకు తగిన నైపుణ్యాలను పెంపొందించుకునే విద్యార్థులతో కూడిన బలమైన కమ్యూనిటీని నిర్మించాలనే మా పట్టుదలను మరింత పెంచుతుందిఅని అన్నారు.

## మలేషియా వీసా-రహిత ప్రవేశంతో

# ఎయిర్ ఆసియా జోరు

ఎయిర్ లైన్స్ రంగంలో ఎయిర్ ఆసియాది ఒకే ప్రత్యేక స్థానం. ఎంతోమంది ప్రయాణికుల్ని తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చింది. ఇప్పుడు కూడా అదే అంకితభావంతో, అదే లక్ష్యంతో పనిచేస్తుంది. తాజాగా ఎయిర్ ఆసియా... మలేషియా మరియు భారతదేశం మధ్య ప్రయాణాల్లో గణనీయమైన పెరుగుదలను తాము గుర్తించినట్లు ప్రకటించింది. అంతేకాకుండా రాబోయే 2024 మొదటి 3 నెల్లలో ప్రారంభమయ్యే మొత్తం 69 వారపు విమానాల ద్వారా ఏడాదికి 1.5 మిలియన్ సీట్లు అందుబాటులోకి రానున్నట్లు ప్రకటించింది. డిసెంబర్ 1, 2023 నుంచి భారతదేశం నుంచి మలేషియాలోకి వచ్చే ప్రయాణికులకు 30 రోజుల వీసా-రహిత ప్రవేశాన్ని మలేషియా ప్రభుత్వం ప్రకటించింది.

దీనిద్వారా ప్రయాణ డిమాండ్లో ఊహించిన పెరుగుదలకు ప్రతిస్పందనగా సామర్థ్యంలో గణనీయమైన పెరుగుదల వచ్చింది.ఈ ప్రకటన ద్వారా భారతదేశం నుండి థాయ్ లాండ్ మరియు వియత్నాం దేశాలకు వచ్చే సందర్శకులకు వీసా-రహిత ప్రవేశం గురించి చేసిన ప్రకటనతో




సమానంగా ఉంటాయి. ఇది కౌలాలంపూర్ నుంచి ఒక-స్టాప్తో ఎయిర్ ఆసియా యొక్క ఫ్లై-త్రూ సేవ ద్వారా ఇతర ఆసియాన్ దేశాలకు వెళ్లేందుకు భారతీయ ప్రయాణికులను అనుమతిస్తుంది.

అంటే బ్యాంకాక్, ఫుకెట్, హనోయి, హో చి మిన్, సిడ్నీ, మెల్బోర్న్, పెర్త్ లాంటి నగరాలకు సజావుగా కనెక్ట్ అవుతుంది. ఈ సందర్భంగా క్యాపిటల్ ఏ సీఈఓ టోనీ ఫెర్నాండెజ్ మాట్లాడుతూ... ఇది ఎయిర్ ఆసియా మాత్రమే కాకుండా మన దేశానికి కూడా చాలా ముఖ్యమైన మరియు ఎన్నాళ్లనుంచో ఎదురుచూస్తున్న వార్. ముందుచూపుతో కూడిన ఈ అద్భుతమైన నిర్ణయానికి మలేషియా ప్రభుత్వానికి, ప్రత్యేకించి ప్రధాన మంత్రి అన్వర్ ఇబ్రహీమ్కి మేము నిజంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

భారతదేశం నుండి మలేషియా పర్యటనను సులభతరం చేయడానికి ఎయిర్ ఆసియా ముందంజలో ఉంది. భారతీయ పౌరులకు 30-రోజుల వీసా-రహిత ప్రవేశం ఈ గొప్ప దేశాల మధ్య ఆర్థిక బంధాలను పెంపొందిస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

రాబోయే పీక్ ట్రావెల్ సీజన్కు ముందు మలేషియా పర్యాటకం మరియు దాని ఆర్థిక వ్యవస్థకు స్వాగతించే ప్రోత్సాహాన్ని అందిస్తుంది. విమానయాన రంగంలో కీలకమైన భాగస్వామిగ, ఈ ప్రాంతంలో సరసమైన మరియు అందుబాటులో ఉండే విమాన ప్రయాణం కోసం డిమాండ్కు మద్దతు ఇచ్చే సామర్థ్యాన్ని జోడించడానికి మేము సిద్ధంగా ఉన్నాము అని అన్నారు ఆయన.

## ఐక్యూఓఓ12 కోసం

# మొదటిసారిగా ప్రత్యేక ప్రాధాన్యత పాస్




ఐక్యూఓఓ, అధిక-పనితీరు గల స్మార్ట్ఫోన్ బ్రాండ్,ఐక్యూఓఓ1 అభిమానులకు ప్రత్యేకమైన ప్రాధాన్యత పాస్ను మొదటసారిగా ప్రకటించినందుకు థ్రిల్గా ఉంది. ఐక్యూఓఓ రాబోయే ఫ్లాగ్షిప్ స్మార్ట్ఫోన్ - ఐక్యూఓఓ12 కోసం అసాధారణమైన నిరీక్షణతో ఉల్లాసంగా ఉంది. ఐక్యూఓఓ12 అనేది బ్రాండ్ ద్వారా ఫ్లాగ్షిప్ స్మార్ట్ఫోన్ మరియు దాని కోసం ఇది మిలియన్ కంటే ఎక్కువ ఐక్యూఓఓ అభిమానుల నుండి అధిక స్పందనను పొందుతోంది. అమెజాన్.ఇన్ మరియుఐక్యూఓఓ.కామ్ లో 2023 డిసెంబర్ 5 నుండి 7వ తేదీ వరకు అధికారికంగా లాంచ్ చేయడానికి ముందు సూపర్ ఫ్లాగ్షిప్ఐక్యూఓఓ12 ని ప్రీ-బుక్ చేసే అవకాశాన్ని అభిమానుల కోసం పరిమిత సమయ ప్రాధాన్యతా పాస్ ఒక ప్రత్యేకమైన విండోను అందిస్తుంది.

వినియోగదారులు ముందస్తుగా బుక్ చేసుకోవచ్చు మరియు ప్రాధాన్యతా పాస్ను పొందవచ్చు, విక్రయం ప్రారంభమయ్యే 24 గంటల ముందు ఐక్యూఓఓ 12, 24 గంటలను కొనుగోలు చేయడానికి రీడీమ్ చేసుకోవచ్చు.

# అత్యుత్తమ ఎంప్లాయర్‌గా సింక్రోనీ





హైదరాబాద్ 3: ప్రీమియర్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీ అయిన సింక్రోనీ కాంస్య విభాగంలో ఇండియా వర్క్ప్లేస్ ఈక్వాలిటీ ఇండెక్స్ 2023 టాప్ ఎంప్లాయర్గా గుర్తింపు పొందింది. ఈ గౌరవం వైవిధ్యం, సమానత్వం మరియు సమ్మిళితతను ప్రోత్సహించే కార్యక్రమాలను నడిపించడంలో సింక్రోనీ యొక్క అసాధారణ నాయకత్వాన్ని గుర్తిస్తుంది. ఇండియా వర్క్ప్లేస్ ఈక్వాలిటీ ఇండెక్స్ 2023 అనేది భారతదేశంలోని ఎల్జిబిటి+ ఉద్యోగుల కోసం సమ్మిళిత విధానాలు మరియు అభ్యాసాల కోసం ఒక ఖచ్చితమైన బెంచ్మార్కింగ్ సాధనం. కేశవ్ సూరి ఫౌండేషన్ సహకారంతో ప్రైడ్ సర్కిల్ ద్వారా అందించబడిన, ఎల్జిబిటి+ వర్క్ఫోర్స్ కోసం సమగ్రత మరియు వైవిధ్యంలో ప్రత్యేకంగా నిలిచే సంస్థలను తెలియజేస్తుంది. ఐడబ్ల్యూఈఐ ద్వారా లభించిన ఈ గుర్తింపుతో, ఎల్జిబిటిక్యూ+ కమ్యూనిటీకి సింక్రోనీ ఒక తిరుగులేని మద్దతుదారునిగా ఉద్భవించింది. సమ్మిళితత అనేది పాలసీ అమలుకు మించినది అని అంగీకరిస్తూ, అంగీకారం మరియు అవగాహన సంస్కృతిని సృష్టించే కార్యక్రమాలలో కంపెనీ చురుకుగా పాల్గొంటుంది. ఉద్యోగులు సురక్షితంగా భావించే వాతావరణాన్ని పెంపొందించడం ద్వారా మరియు పని చేయడానికి తగిన ప్రామాణికతను తీసుకురావడానికి అధికారం పొందడం ద్వారా, ఎల్జిబిటి+ కమ్యూనిటీ యొక్క ఆందోళనలను సింక్రోనీ పరిష్కరిస్తుంది మరియు కార్యాలయ సమానత్వం కోసం ప్రశంసనీయమైన ప్రమాణాన్ని సెట్ చేసింది . వైవిధ్యమైన మరియు సమ్మిళిత వాతావరణాన్ని ప్రోత్సహించడంలో సింక్రోనీ యొక్క నిబద్ధత కేవలం ఒక పాలసీ మాత్రమే కాదు, ఇది ఒక ప్రత్యక్ష అనుభవం, ప్రతి సభ్యునికి విలువ అందించటం , గౌరవం అందించటం మరియు తమను తాము వేడుక చేసుకునేలా చూసుకోవడంలో సంస్థ యొక్క అంకితభావాన్ని ప్రదర్శిస్తుంది అని సింక్రోనీలో హ్యూమన్ రిసోర్సెస్ వైస్ ప్రెసిడెంట్, ఆసియా డైవర్సిటీ మరియు రిక్రూట్మెంట్ సీఈఓ లీడర్ కామేశ్వరి గంగాధరభట్ల అన్నారు.

# పారిశ్రామికవేత్తలను అంతర్జాతీయంగా అనుసంధానం చేస్తున్న డీఎల్సీ

హైదరాబాద్ : సీరియల్ ఆంత్రప్రెన్యూర్, కమ్యూనిటీ బిల్డర్, జిమ్మీ మిస్త్రీ డెల్లా లీడర్స్ క్లబ్ హైదరా బాద్ చాప్టర్ బోర్డ్ ను వంశీరామ్ బిల్డర్ డెవలపర్స్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ బాలాజీ రెడ్డి అధ్యక్షతన ప్రక టించారు. అత్యంత క్యూరేటెడ్ టెక్నాలజీ ఎనేబుల్డ్ గ్లోబల్ ప్లాట్ఫామ్ అయిన డెల్లా లీడర్స్ క్లబ్ అనేది విజ్ఞాన మార్పిడి, జీవన శైలి మార్గదర్శకత్వం, సామాజిక బాధ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల నాయకులకు మద్ద తు ఇచ్చే పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తోంది.మొదటి తరం వ్యవస్థాపకుడు అయినందున, ఆధునిక నాయకులు, ముఖ్యంగా మహమ్మారి అనంతర ప్రపంచంలో, ప్రపంచ నాయకుల నుండి జ్ఞానం, అనుభవాల నుండి గొప్పగా ప్రయోజనం పొందుతారని జిమ్మీ గట్టిగా విశ్వసిం చా రు. డిఎల్సీకి సంబంధించి ఆయన ఆశయం ఒక ప్రత్యేక, సురక్షిత గ్లోబల్ కమ్యూనిటీని సృష్టించడం. ఇది ఒకరికొకరు విజయవంతమైన జీవితం నుండి ప్రాముఖ్యత కలిగిన జీవితానికి పరిణామం చెందడానికి సహాయపడుతుంది. కి కౌన్సెలేజ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ సుహెల్ సేథ్ వంటి ప్రముఖులు హాజరయ్యారు. సుహెల్ సేథ్ ప్రపంచవ్యాప్తంగా చైర్పర్సన్లు, సీఈఓలకు ప్రముఖ సలహాదారు. తన సంస్థ కౌన్సెలేజ్ ద్వారా బ్రాండింగ్, మార్కెటింగ్ మార్గదర్శకాలను అందజేస్తున్నారు. ఆయన టాటా, వోడాఫోన్, బిర్లా, డియాజియో మొదలైన వాటితో సహా దేశంలోని అగ్రశ్రేణి పారిశ్రామికవేత్తలకు, ప్రధాన ఎంఎన్సీలకు భారతీయ మార్కెట్లోకి ప్రవేశించడం లేదా నావిగేట్ చేయడంపై సలహా ఇచ్చారు.

ఆయన పరిశ్రమ ప్రముఖుల నుండి తాను నేర్చుకున్న అంశాలపై వ్యవస్థాపకుడు జిమ్మీ మిస్త్రీతో ఆకర్షణీయమైన ఇంటరాక్షన్ ను కలిగి ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వ మాజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ బి పి ఆచార్య (రిటైర్డ్) ఐఎఎస్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ జె ఎ చౌదరితో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చాప్టర్ ప్రెసిడెంట్తో పాటు, బజాజ్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సీఈఓ డైరెక్టర్ శ్రీ కరణ్ బజాజ్ స్థానిక పారిశ్రామికవేత్తల సంఘాన్ని మరింత ప్రభావవంతంగా సృష్టించడంలో మరియు వారి మేధో, వ్యాపార వృద్ధికి ప్రపంచ వేదికను అందించడం లో క్రియాశీల పాత్ర పోషించడానికి డీఎల్సీ హైదరాబాద్ బోర్డ్ మెంబర్గా ప్రకటించారు..

యువ నాయకులను, వ్యాపారవేత్తలను సభ్యులుగా డీఎల్సీ స్వాగతిస్తోంది. ప్రతి సభ్యుడిని ప్రముఖ నాయకులు, డొ మైన్ నిపుణుల కలయికతో కూడిన ఫోరమ్తో జతచేయడం ద్వారా ప్రతి సభ్యునికి సహాయకరంగా ఉండే, సుసంప న్నమైన




అనుభవాల శ్రేణిని అందిస్తుంది. ఫోరమ్లో నెలవారీ పరస్పర ఇంటరాక్షన్ ద్వారా, ప్రతి నెల విడిచి నెలలో ఈవెంట్ల శ్రేణి ద్వారా సభ్యులకు గరిష్ట ప్రయోజనాన్ని అందించడానికి మ్యాచింగ్ అనేది ఒక హ్యాండ్-పిక్ ఎఫైర్ అవుతుంది. ఫోరమ్ సభ్యత్వాలు జీవితాంతం కొనసాగుతాయి అని మిస్త్రీ చెప్పారు.

ఈ గ్లోబల్ కమ్యూనిటీలో చేరడానికి, .. ని సందర్శించండి లేదా +919000054411కి కాల్ చేయండి మరియు బరాక్ ఒబామాకు వ్యూహాత్మక సలహాదారు మరియు ప్రారంభం నుండి మద్దతు ఇస్తున్న వారెన్ బఫెట్ కంపెనీ సీఈఓ వంటి ప్రపంచ నాయకులతో కనెక్ట్ అవ్వండి.

## నవంబర్‌లో 17,818 యూనిట్లను విక్రయించిన

# టయోటా కిర్లోస్కర్ మోటార్



బెంగుళూరు : టయోటా కిర్లోస్కర్ మోటార్ నవంబర్ 2023లో 17,818 యూనిట్ల అమ్మకాలను నమోదు చేసింది, 2022 అదే నెలలో 11,765 యూనిట్లను విక్రయించి 51% వృద్ధిని నమోదు చేసింది. కంపెనీ దేశీయ విపణిలో 16,924 యూనిట్లను విక్రయించగా, ది అర్బన్ క్రూయిజర్ హైరైడర్ 894 యూనిట్లను ఎగుమతి చేసింది. నిర్వహణ సామర్థ్యాలను కొనసాగించడానికి, నాణ్యత మరియు భద్రతను కొనసాగించడానికి యంత్రాలు మరియు పరికరాల నిర్వహణ కోసం నవంబర్ 11-19, 2023 నుండి టయోటా కిర్లోస్కర్ మోటార్ ఒక వారం రోజుల నిర్వహణ షట్డౌన్ను కూడా చేపట్టింది. టొయోటా కిర్లోస్కర్ మోటార్లో సేల్స్ మరియు స్ట్రాటజిక్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ విక్రయాల ఊపందుకోవడంపై వ్యాఖ్యానిస్తూ, నవంబర్'23లో గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే మేము 51% టోకు వృద్ధిని నమోదు చేసాము. భవిష్యత్ సామర్థ్యాలను మెరుగుపరచడానికి మరియు అత్యున్నత ప్రమాణం యొక్క నాణ్యతను నిర్ధారించడానికి నిర్వహణలో భాగంగా ఇది వారం రోజుల పాటు షెడ్యూల్ చేయబడిన ఆగిపోయినప్పటికీ. కస్టమర్ సెంట్రిక్ కంపెనీగా, మా కస్టమర్ల పెండింగ్లో ఉన్న మరియు తక్షణ అవసరాలను తీర్చడానికి కంటింజెంట్ ఇన్వెంటరీని ఉపయోగించడం ద్వారా మేము డెలివరీపై కనీస ప్రభావాన్ని నిర్ధారించాము. ఈ సంవత్సరాన్ని రికార్డు స్థాయిలో ముగియడానికి ఎదురుచూడడానికి మమ్మల్ని ప్రోత్సహిస్తున్నారు.

## ఐఐఎఫ్ఎల్ సమస్తా ఫైనాన్స్‌కి

# 10.50% వరకు రిటర్న్ ఆఫర్లు



సమస్తా రూ. 1,000 కోట్లు బాండ్ల ద్వారా, సంవత్సరానికి 10.50% వరకు రిటర్న్ ఆఫర్లు ఇండియాలోని అతిపెద్ద నాన్-బ్యాంకింగ్ మైక్రోఫైనాన్స్ కంపెనీలలో (ఎన్బిఎఫ్సి ఒకటైన ఐఐఎఫ్ఎల్ సమస్తా ఫైనాన్స్, వ్యాపార వృద్ధి మరియు మూలధన వృద్ధి కోసం తన తొలి పబ్లిక్ ఇష్యూ సెక్యూర్డ్ బాండ్ల ద్వారా రూ. 1,000 కోట్ల వరకు సమీకరించనుంది . బాండ్లు 10.50% వరకు మరియు అధిక స్థాయి భద్రతను అందిస్తాయి. ఇష్యూ సోమవారం, డిసెంబర్ 4, 2023న ప్రారంభించబడింది మరియు శుక్రవారం, డిసెంబర్ 15, 2023న ముగుస్తుంది. ఐఐఎఫ్ఎల్() సమస్తా అనేది ఐఐఎఫ్ఎల్ఫై నాన్స్ ఒక భాగం, ఇది రూ. 73,066 కోట్ల నిర్వహణలో ఉన్న రుణ ఆస్తులతో ఇండియాలో అతిపెద్ద రిటైల్-కేంద్రకృత ఎన్బిఎఫ్సి( లలో ఒకటి.ఐఐఎఫ్ఎల్ సమస్తా ఫైనాన్స్ రూ. 800 కోట్ల వరకు (మొత్తం రూ. 1,000 కోట్లతో) ఓవర్-సబ్స్క్రిప్షన్ను నిలుపుకోవడానికి గ్రీన్-షూ ఆప్షన్తో కలిపి రూ. 200 కోట్లకు బాండ్లను జారీ చేస్తుంది. ఐఐఎఫ్ఎల్() సమస్తా బాండ్లు 60 నెలల కాలవ్యవధికి సంవత్సరానికి 10.50% అత్యధిక కూపన్ రేటును అందిస్తాయి. ఎన్సిడి(లు) 24 నెలలు, 36 నెలలు మరియు 60 నెలల కాల వ్యవధిలో అందుబాటులో ఉంటుంది. వడ్డీ చెల్లింపు యొక్క ఫ్రీక్వెన్సీ ప్రతి సిరీస్కి నెలవారీ మరియు వార్షిక ప్రాతిపదికన అందుబాటులో ఉంటుంది .


## ఎపిఎస్-సి మిర్రర్‌లెస్ కెమెరా

# క్యూ6700ని విడుదల చేసిన సోనీ ఇండియా



హైదరాబాద్ .. సోనీ ఇండియా ఈరోజు తమ సరికొత్త ఎపిఎస్-సి మిర్రర్లెస్ కెమెరా క్యూ6700 ని విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నూతన ఆఫరింగ్ సరికొత్త ఫుల్-ఫ్రేమ్ ఆల్ఫా మరియు సినిమా లైన్ సిరీస్లలో కనిపించే అత్యాధునిక స్టిల్ ఇమేజ్ మరియు వీడియో సామర్థ్యాలను క్యూ6000 సిరీస్ యొక్క కాంపాక్ట్ మరియు తేలికైన డిజైన్తో మిళితం చేస్తుంది, దీని ఫలితంగా ఇప్పటి వరకు సోనీ యొక్క అత్యంత అధునాతన ఎపిఎస్-సి మిర్రర్లెస్ కెమెరా అందుబాటులోకి వచ్చింది. కనెక్టివిటీ పరంగా, కెమెరా ఇప్పుడు క్లౌడ్ సేవలకు వీడియోలు మరియు స్టిల్ చిత్రాలను సౌకర్యవంతమైన రీతిలో అప్లోడ్ చేయడానికి సృష్టికర్తల యాప్కు మద్దతు ఇస్తుంది.

# ఆఫరింగ్‌ను మెరుగుపరుస్తున్న గోద్రెజ్ క్యాపిటల్ నిర్మాణ్




ముంబై : గత దశాబ్దంలో, భారతదేశంలో చిన్న వ్యాపారాల కోసం రుణ లభ్యత అంతరాలను ( క్రెడిట్ గ్యాప్) ను తగ్గించడంలో గణనీయమైన పురోగతి సాధించబడింది. అయితే, వారు ఎదుర్కొంటున్న అనేక సవాళ్లలో రుణాలను పొందడం అనేది ఒకటి మాత్రమే. నిజానికి ఇది చాలా పెద్ద జాబితా, కానీ తీవ్రమైన పోటీ, సమర్థవంతమైన నగదు ప్రవాహ నిర్వహణ, నైపుణ్యం కలిగిన సిబ్బంది కొరత, ఎప్పటి కప్పుడు మారుతున్న సాంకేతిక రంగం యొక్క సవాళ్ళను అధిగమించటం మరియు పరిమిత వనరులు మరియు పరిజ్ఞానం కారణంగా చట్టపరమైన మరియు సమ్మతి నిబంధనలు వంటి వాటి మధ్య పెరుగుతున్న అమ్మకాలు మంచి నిబంధనలతో సకాలంలో క్రెడిట్ పొందటం కష్టంగానే వుంది.

ఈ నేపథ్యంలో, భారతీయ వ్యాపారంలో 125 సంవత్సరాలకు పైగా గొప్ప చరిత్ర కలిగిన గోద్రెజ్ గ్రూప్ ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంది. గోద్రెజ్ బ్రాండ్పై భారతీయ వినియోగదారుల విశ్వాసంతో 'నేషన్-బిల్డింగ్' అనే సిద్ధాంతంతో ముందుకు వెళ్తున్న గోద్రెజ్ క్యాపిటల్, దాని భాగస్వామ్య నెట్వర్క్ను గణనీయంగా విస్తరించడం ద్వారా తన నిర్మాణ్ ప్లాట్ఫారమ్పై పెద్ద ఎత్తున అంచనాలు పెట్టుకుంది. ౖా బ్యాంక్ ఇండియా, వీసా, అమెజాన్ మరియు ఇతర పరిశ్రమల ప్రముఖులతో భాగస్వామ్యాలు ఎంఎస్ఎంఈ యజమానులకు వృద్ధి అవకాశాలను అందించడంలో గోద్రెజ్ క్యాపిటల్ యొక్క నిబద్ధతను నొక్కి చెబుతున్నాయి.

ఈ భాగస్వామ్యాలు లను బలోపేతం చేయడానికి రూపొందించబడ్డాయి, వారి వ్యాపార ప్రయాణంలో విభిన్నమైన విలువ-ఆధారిత సేవలు మరియు సమగ్ర మద్దతును అందిస్తాయి. దాని నిబద్ధతకు నిదర్శనంగా, భారతీయ ఆర్థిక సేవల రంగం యొక్క డైనమిక్ ల్యాండ్స్కేప్లో ఎంఎస్ఎంఈ ల వృద్ధికి చురుగ్గా దోహదపడే దృష్టితో 13+ భాగస్వాములను చేర్చడానికి నిర్మాణ్ తన సహకార నమూనాను విస్తరించింది. ఈ ప్లాట్ఫారమ్ ఎంఎస్ఎంఈ ల కోసం మూడు కీలకమైన ప్రాంతాల చుట్టూ తిరుగుతూ వృద్ధిని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది:




# సీఎంను కలవండి

● తమిళనాడు గవర్నర్‌కు సుప్రీం కోర్టు ఆదేశం ● అసెంబ్లీ రెండోసారి ఆమోదించిన బిల్లులను గవర్నర్ రాష్ట్రపతికి పంపడమేంటి? ● ప్రతిష్టంభనను తొలగించుకునేందుకు ముందుకు వెళ్లండి ● విచారణను 11కు వాయిదా వేసిన ధర్మాసనం

న్యూఢిల్లీ : తమిళనాడు అసెంబ్లీ రెండోసారి ఆమోదించిన బిల్లులను రాష్ట్ర గవర్నర్ రాష్ట్రపతికి పంపరాదని తమిళనాడు బిల్లుల వివాదంపై విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు శుక్రవారం అభిప్రాయపడింది. బిల్లులపై ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించుకునేందుకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌ను గవర్నర్ ఆర్‌ఎన్ రవి కలుసుకోవాలని ఆదేశించింది. సీజేఐ డీవై చంద్రచూడ్, న్యాయమూర్తులు జేబీ పరిడివాలా, మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం ఈ అంశంపై తదుపరి విచారణను ఈ నెల 11కు వాయిదా వేసింది. 'ప్రతిష్టంభనను గవర్నర్ పరిష్కరించడం మంచిదని మేము అభిప్రాయపడుతున్నాం. ముఖ్యమంత్రితో కలసి సమస్యను గవర్నర్ పరిష్కరిస్తే మేము అభినందిస్తాం. ముఖ్యమంత్రిని గవర్నర్ ఆహ్వానించి ఉభయులూ కూర్చుని పరిష్కరించుకోవాలి' అని ధర్మాసనం పేర్కొన్నది. తమిళనాడు అసెంబ్లీ ఆమోదించిన 12 బిల్లుల్లో 10 బిల్లులను గవర్నర్ ఈ నెల మొదట్లో వెనుకకు పంపారు. ఆ బిల్లులు 2022 నుంచి పెండింగ్‌లో ఉన్నాయి. బిల్లులను వెనుకకు పంపడానికి కారణాలను గవర్నర్ ప్రస్తావించలేదు.
దీంతో తమిళనాడు అ సెంబ్లీ స్పీకర్ ప్రత్యేక సమావేశానికి పిలుపు ఇచ్చారు. దీంతో అసెంబ్లీ రెండోసారి ఆ బిల్లులకు ఆమోదం తెలిపింది. 12 బిల్లులకు ఆమోదం తెలిపే ప్రక్రియలో జరుగుతున్న జాప్యంపై తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు ఇటీవల కేంద్రాన్ని కూడా సమాధానం కోరింది. కోర్టులను పార్టీలు ఆశ్రయించే వరకు గవర్నర్ ఎందుకు వేచిచూడాలని కూడా అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించింది. కాగా, శుక్రవారం విచారణ సందర్భంగా



ధర్మాసనం రాజ్యాంగంలోని 200వ అధికరణను ప్రస్తావిస్తూ, అసెంబ్లీ రెండోసారి ఆమోదించిన బిల్లులను గవర్నర్ రాష్ట్రపతికి పంపరాదని స్పష్టం చేసింది.
పెండింగ్ బిల్లులతో సహా అనేక అంశాలపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌కు, గవర్నర్‌కు మధ్య ఇటీవల కాలంలో విభేదాలు ముదురుతున్నాయి.

## టీటీడీకి రూ.5 కోట్ల విద్యుత్ గాలిమర విరాళం

**ఏర్పాట్లను పరిశీలించిన ఈవో ఎవి.ధర్మారెడ్డి**



తిరుమల మేజర్ న్యూస్: టిటిడి విద్యుత్ అవసరాల నిమిత్తం ముంబైకి చెందిన విష్ విండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ టీటీడీకి రూ. 5 కోట్ల విలువైన 800 కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే గాలిమరను విరాళంగా అందించారు.

## టీటీడీకి రెండు బస్సులు విరాళం



తిరుమల మేజర్ న్యూస్: శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి చెన్నైకి చెందిన ప్రముఖ విద్యా సంస్థ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రెసిడెంట్ సత్యనారాయణ, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ నారాయణరావు రూ. 80 లక్షల విలువైన రెండు బస్సులను శుక్రవారం ఉదయం శ్రీవారి ఆలయం వద్ద అందజేశారు. ఈ మేరకు శ్రీవారి ఆలయం ఎదుట వాహనం తాళాలను ఈవో ఏవి ధర్మారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ రవాణా విభాగం జిఎం శేషారెడ్డి, తిరుమల డిఐ జానకిరామరెడ్డి పాల్గొన్నారు.

# పాక్, బంగ్లా సరిహద్దులు సురక్షితం

● వచ్చే రెండేళ్లలో ఆ సరిహద్దుల్లో సంపూర్ణ భద్రత ● అక్కడ 60 కిమీ మేర కంచెల ఏర్పాటు జరుగుతోంది ● సరిహద్దులు సురక్షితంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం ● హోమ్ మంత్రి అమిత్ షా స్పష్టీకరణ




రాంచీ : వచ్చే రెండు సంవత్సరాలలో పాకిస్తాన్, బంగ్లాదేశ్ సరిహద్దుల్లో సంపూర్ణ భద్రత నెలకొంటుందని కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా వెల్లడించారు. ఆ రెండు అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి మిగిలిపోయిన దాదాపు 60 కిమీ మేర ఖాళీలను పూడ్చే పని జరుగుతోందని మంత్రి తెలియజేశారు. బీఎస్ఎఫ్ 59వ రైజింగ్ డే సందర్భంగా ఝార్ఖండ్‌లోని మేరు శిక్షణ శిబిరంలో నిర్వహించిన కార్యక్రమంలో అమిత్ షా పాల్గొని ప్రసంగించారు. తమ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలలో ఆ రెండు దేశాల సరిహద్దుల్లో దాదాపు 560 కిలో మీటర్ల మేర కంచె వేసిందని, మిగిలిన దాదాపు 60 కిమీ పనులను వచ్చే రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తామని అమిత్ షా తెలిపారు. 'సరిహద్దులు సురక్షితంగా లేకపోతే ఏ దేశమూ అభివృద్ధి చెందదు. అయితే, కంచెలు మాత్రమే దేశాన్ని రక్షించవు. మన వీర బీఎస్ఎఫ్ జవాన్లు ఆ పని చేస్తున్నారు' అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. దేశంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పుడల్లా సరిహద్దు భద్రతకు ప్రాధాన్యం ఇచ్చినట్లు ఆయన చెప్పారు. 'సరిహద్దుల్లో వాణిజ్యంతో పాటు రైలు, రోడ్డు, జల మార్గాలు, టెలిఫోన్ కమ్యూనికేషన్ అనుసంధానతను బలోపేతం చేశాం. 452 కొత్త సరిహద్దు పోస్టులను, 510 పర్యవేక్షణ టవర్లను ఏర్పాటు చేశాం. 637 సరిహద్దు పోస్టులకు కరెంటు కనెక్షన్, 500 పోస్టులకు నీటి సదుపాయం కల్పించాం' అని మంత్రి వెల్లడించారు. మావోయిస్టుల సాయుధ, హింసాత్మక ఉద్యమం నిర్మూలన దిశగా దేశం చేరువలో ఉందని అమిత్ షా తెలిపారు. గత పది సంవత్సరాలలో నక్సల్స్ హింసాత్మక ఘటనలు 52 శాతం తగ్గాయని ఆయన చెప్పారు. వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో భద్రత దళాలకు సంబంధించిన 199 కొత్త శిబిరాలు ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. తమ పాలనలో వామపక్ష తీవ్రవాదంతో పాటు జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదం, ఈశాన్య ప్రాంతంలో తిరుగుబాట్లపై విజయం సాధించినట్లు అమిత్ షా చెప్పారు. ఇది ఇలా ఉండగా, దాదాపు 2.65 లక్షల సిబ్బంది ఉన్న బీఎస్ఎఫ్ ప్రధానంగా పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లతో 6,386 కిమీ పొడవైన భారత సరిహద్దుల్లో పహారా కాస్తుంటుంది.

# బందరు, చెన్నై మధ్య తీరం దాటనున్న మిచౌంగ్

● ఏపీ సహా మూడు రాష్ట్రాలకు తుఫాను ముప్పు ● తమిళనాడులో రెండు రోజుల నుంచి భారీ వర్షాలు ● నీట మునిగిన చెన్నై నగరంలోని పలు ప్రాంతాలు ● 4 సాయంత్రం తీరం దాటనున్న తుఫాను

న్యూఢిల్లీ : ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం గురువారం మధ్యాహ్నం వాయుగుండంగా బలపడినట్లు భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది. గత 12 గంటలుగా పశ్చిమ- వాయువ్య దిశగా కదులుతోందని, ఇది శనివారం (2) నాటికి తుఫానుగా మారుతుందని ఐఎండీ తెలిపింది. దీనికి మిచౌంగ్ అనే పేరు సూచించారు. ఇది ప్రస్తుతం పుదుచ్చేరికి తూర్పు- ఆగ్నేయంగా 790 కిమీ, చెన్నైకి ఆగ్నేయంగా 800 కిమీ, బాపట్లకు 990 కిమీ, మచిలీపట్టణానికి ఆగ్నేయంగా 970 కిమీ దూరంలో కేంద్రీకృతమై ఉందని ఐఎండీ తెలిపింది. క్రమంగా బలపడి డిసెంబరు 2 రాత్ర తర్వాత తుఫానుగా రూపాంతరం చెంది.. డిసెంబరు 4 సాయంత్రం దక్షిణ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ఉత్తర తీరం చెన్నై, మచిలీపట్నం మధ్య తీరం దాటుతుందని ఐఎండీ అంచనా వేసింది. దీని ప్రభావంతో అండమాన్ అండ్ నికోబార్ దీవుల్లోని చాలా చోట్ల మోస్తరు వర్షాలు, కొన్ని చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది.
శనివారం నుంచి సోమవారం (4) వరకు తమిళనాడు, పుదుచ్చేరిల్లోనూ పలు చోట్ల సాధారణ వర్షాలు నమోదు అవుతాయని ఐఎండీ తెలిపింది. ఆదివారం (3) నుంచి మంగళవారం (5) వరకు దక్షిణ కోస్తాలో చాలా చోట్ల మోస్తరు వర్షాలు, అక్కడక్కడ అతి భారీ వర్షాలు, ఉత్తర కోస్తాలో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ సూచించింది. రాయలసీమలోనూ చాలా ప్రాంతాల్లో సాధారణ వర్షాలు, కొన్ని చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు ఐఎండీ సూచించింది. మరొక వైపు, గురువారం సాయంత్రం నుంచి తమిళనాడులోని చెన్నై సహా పలు జిల్లాల్లో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. చెన్నైలోని టీనగర్ మార్కెట్లో నీరు చేరడంతో పాటు చుట్టుపక్కల రోడ్లు



జలమయమయ్యాయి. వ్యాపారాలు స్తంభించిపోయాయి. నగరంలోని పలు ప్రాంతాలు వరద ఉద్ధృతిలో చిక్కుకున్నాయి.

## కృష్ణా జలాల వివాదం కేసు విచారణ వాయిదా


**జనవరి 12న విచారిస్తామని స్పష్టం వేసిన సుప్రీం కోర్టు**



న్యూఢిల్లీ : కృష్ణా జలాల వివాదం కేసు విచారణను జనవరి 12 వరకు సుప్రీం కోర్టు వాయిదా వేసింది. కౌంటర్ దాఖలు చేసేందుకు తమకు మరికొంత సమయం కావాలని కేంద్ర జల శక్తి శాఖ న్యాయవాది సుప్రీం కోర్టుకు తెలిపారు. కృష్ణ ట్రైబ్యునల్‌కు నూతన విధి విధానాలు ఇవ్వడాన్ని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్ వేసింది. ఆ పిటిషన్‌ను జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం విచారణ చేయనున్నది. ఈ కేసులో కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి, తెలంగాణకు సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య కృష్ణా జలాలను పునః పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఇటీవల గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిన విషయం విదితమే.

## తెలంగాణలో కాంగ్రెస్ ప్రభంజనం

● ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి ఇదే కానుక ● వారాలకు పైగా రాష్ట్రంలో పర్యటన ● ముమ్మరంగా ప్రచారం ● నాయి బ్రాహ్మణులకు ప్రత్యేక బోర్డు మరియు ఎస్సీలలో చేర్చాలని డిమాండ్ ● తెలంగాణ రాష్ట్ర పార్టీ ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రేతో చర్చిస్తానని ● మహారాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మరియు అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఓ. బి. సి సెల్ ● బాధ్యులు ప్రొఫెసర్ ప్రకాష్ సోనావనే ప్రకటన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రానికి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని మహారాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మరియు అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఓ. బి. సి సెల్ బాధ్యులు ప్రొఫెసర్ ప్రకాష్ సోనావనే పేర్కొన్నారు. తెలంగాణ ప్రజానీకం బలంగా రాష్ట్రంలో మార్పును కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాణిక్ రావు టాక్రే పిలువుమేరకు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీకి బీసీలు అండగా నిలవాలని కోరారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ప్రత్యేకంగా ఆయన విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రకాష్ సోనావనే 'సూర్య' ప్రతినిధితో శుక్రవారం మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం వీస్తుందని చెప్పారు. రెండు వారాలకు పైగా తాను ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు అనుకూలంగా ఉద్యమాలు జరుగుతున్న పరిస్థితుల్లో, ఈ ప్రాంత ప్రజల మనోభావాలకు అనుగుణంగా తమ అధినేత్రి సోనియా గాంధీ సముచితమైన నిర్ణయం తీసుకున్నారని, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని చెప్పారు. ఈ సారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించడం ద్వారా సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలని ఆయన సూచించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలువు చారిత్రాత్మకంగా ఉండబోతున్నదని కూడా ప్రకాష్ వివరించారు. అప్పట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులను ఒప్పించి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని చెప్పారు. కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నా ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

**నాయి బ్రాహ్మణ సమాజానికి కేశ్ శిల్పి బోర్డ్**

ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మాణిక్ రావు టాక్రే ను కలుస్తానని చెప్పారు. నాయి బ్రాహ్మణుల కోసం కేశ్ శిల్పి బోర్డ్ చేయాలని కోరతానని కూడా చెప్పారు. ఇతర రాష్ట్రాలలో ఇలాంటి నాయి బ్రాహ్మణ బోర్డులు ఉన్నాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆ దిశగా సముచితమైన నిర్ణయం తీసుకుంటుందని నమ్మకం తనకు ఉన్నదని తెలిపారు.
ఎస్సీ లుగా చేర్చాలి: తెలంగాణ రాష్ట్రంలో నాయి బ్రాహ్మణులను ఎస్సీ కేటగిరీలో చేర్చాలని ఉన్నట్టు ఆయన చెప్పారు. తెలంగాణ ప్రభుత్వాన్ని త్వరలోనే కలిసి మాణిక్ రావు టాక్రే ద్వారా కోరతానని కూడా ఆయన మరో డిమాండ్ ద్వారా స్పష్టం చేశారు.

## పార్టీ ఫిరాయింపులు చేస్తే ధర్నా

**కోదండరామ్ హెచ్చరిక**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ ప్రజలు చైతన్యవంతులని మరోసారి నిరూపితమైందని తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి ఏ పార్టీ వచ్చినా ప్రజాస్వామ్య పునరుద్ధరణకే తెజస కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. అందుకోసం ఎప్పటికప్పుడు తమ గళమెత్తుతూనే ఉంటామన్నారు. ఇంత చైతన్యం చూశాక కూడా పార్టీ ఫిరాయింపులకు నేతలు ప్రయత్నిస్తే వారి ఇళ్ల ముందు ప్రజా సంఘాల నేతృత్వంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

# వైకుంఠద్వార దర్శనానికి విస్తృత ఏర్పాట్లు

● ధనుర్మాసంలో ఈ నెల 17 నుంచి జనవరి 14 వరకు సుప్రభాత సేవ స్థానంలో తిరుప్పావై పఠనం ● డయల్ యువర్ ఈవోలో టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి

తిరుమల మేజర్ న్యూస్: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ ఏడాది ఈనెల 23 నుండి జనవరి 1వ తేదీ వరకు 10 రోజుల పాటు భక్తులకు శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం కోసం విస్తృాఎత ఏర్పాట్లు చేస్తున్నామని టీటీడీ ఈవో ఎవి. ధర్మారెడ్డి తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో శుక్రవారం డయల్ యువర్ ఈవో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈవో భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.
- భక్తులు క్యూలైన్లలో చలికి ఇబ్బందులు పడుతూ ఎక్కువ సమయం వేచి ఉండడాన్ని నివారించేందుకు టైంస్లాట్ టోకెన్లు జారీ చేస్తున్నాం.

**ఆన్లైన్ దర్శన టికెట్ల వివరాలు**

- 2.25 లక్షల రూ. 300/- ప్రత్యేక ప్రవేశదర్శనం టికెట్లను గత నెల 10న ఆన్లైన్లో విడుదల చేశాం.
- రోజుకు 2000 టికెట్లు చొప్పున శ్రీవాణి దర్శన టికెట్లు, గదుల కోటాను కూడా నవంబరు 10న ఆన్లైన్లో విడుదల చేశాం.

**ఆఫ్లైన్లో స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్ల వివరాలు**

- తిరుపతి, తిరుమలలోని 10 కేంద్రాలలో 94 కౌంటర్ల ద్వారా డిసెంబరు 22 నుండి మొత్తం 4,23,500 టోకెన్లు మంజూరు చేస్తాం. - తిరుపతిలోని ఇందిరా మైదానం, రామచంద్రపుష్కరిణి, శ్రీనివాసం కాంప్లెక్స్, విష్ణునివాసం కాంప్లెక్స్, భూదేవి కాంప్లెక్స్, శ్రీ గోవిందరాజస్వామి రెండో సత్రం, భైరాగిపట్టెడలోని రామానాయుడు ఉన్నత పాఠశాల, ఎంఆర్ పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జీవకోనలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తిరుమలలో స్థానికుల కోసం కౌస్తుభం విశ్రాంతి గృాఎహం వద్ద టోకెన్ కౌంటర్లు ఏర్పాటుచేస్తాం.

**భక్తులకు విజ్ఞప్తి**

- దర్శనటోకెన్లు గల భక్తులను మాత్రమే తిరుమల శ్రీవారి దర్శనానికి అనుమతించడం జరుగుతుంది. దర్శన టికెట్లు లేని భక్తులు తిరుమలకు రావచ్చు గానీ దర్శనానికి అనుమతించబడరు. భక్తులు ఈ విషయాన్ని గుర్తించాలని కోరడమైనది.

**శ్రీవారి ఆలయం**

- ఈనెల 22 నుండి 24వ తేదీ వరకు, ఈనెల 31, జనవరి 1వ తేదీల్లో కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను రద్దు చేయడమైనది. ఈ సేవలను ఈనెల 25 నుండి 30వ తేదీ వరకు ఏకాంతంగా నిర్వహించడం జరుగుతుంది.
- ఈనెల 23 నుండి జనవరి 1వ తేదీ వరకు సహస్రదీపాలంకార సేవను ఏకాంతంగా నిర్వహిస్తాం. - వైకుంఠ ఏకాదశి నాడు ఉదయం 9 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు స్వర్ణరథంపై ఆలయ నాలుగుమాడ వీధులలో భక్తులకు దర్శనమిస్తారు.



- వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 4.30 నుండి 5.30 గంటల వరకు చక్రస్నానం నిర్వహిస్తాం.
- నాదనీరాజనం వేదికపై ఏకాదశి రోజున విష్ణుసహస్రనామ పారాయణం ఉంటుంది. అదేరోజు గీతాజయంతి రావడంతో భగవద్గీతను కూడా అఖండపారాయణం నిర్వహిస్తాం.

**కార్తీక మాస ఉత్సవాలు**

- తిరుపతిలోని ఎస్వీ వేద విశ్వవిద్యాలయం ప్రాంగణంలో గల ధ్యానారామంలో నవంబరు 14న ప్రారంభమైన రుద్రభిషేకం ఈనెల 12వ తేదీ వరకు జరుగుతుంది.

**అధ్యయనోత్సవాలు** - తిరుమల శ్రీవారి ఆలయంలో ఈనెల 12వ తేదీ నుండి అధ్యయనోత్సవాలు ప్రారంభమవుతాయి. ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11 రోజులు ముందు నుండి శ్రీవారి సన్నిధిలో అధ్యయనోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

**ధనుర్మాసం ప్రారంభం**

- ఈనెల 17 నుండి జనవరి 14వ తేదీ వరకు ధనుర్మాసం కావడంతో ఉదయం సుప్రభాత సేవ స్థానంలో తిరుప్పావై పఠనం జరుగుతుంది. ఈ సందర్భంగా తిరుమల శ్రీ పెద్దజీయర్ మఠంలో తిరుప్పావై పాశురాల పారాయణం నిర్వహించి భక్తులందరూ పఠించేలా ఎస్వీబీసీలో ప్రత్యక్ష ప్రసారం చేస్తాం.
గీతాజయంతి - తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో ఈనెల 23న గీతాజయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. ఈ సందర్భంగా విద్యార్థులకు భగవద్గీత పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేస్తాం. ఈనెల 28న తిరుమలలో ప్రణయకలహ మహోత్సవం నిర్వహిస్తాం.

**భక్తులకు అందుబాటులో టీటీడీ డైరీలు, క్యాలెండర్లు**

- 2024వ సంవత్సరం డైరీలు, క్యాలెండర్లు తిరుమల, తిరుపతితోపాటు చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ, వైజాగ్లోని శ్రీవారి ఆలయాలు, ముంబయి, న్యూఢిల్లీ, వేలూరు, కాంచీపురంలోని సమాచార కేంద్రాలు, నెల్లూరు, రాజమండ్ర, కాకినాడ, కర్నూలులోని టీటీడీ కల్యాణమండపాల్లో అందుబాటులో ఉన్నాయి.

**కాషన్ డిపాజిట్ రీఫండ్ ట్రాకర్**

- తిరుమలలో గదులు పొందిన భక్తులు కాషన్ డిపాజిట్ ప్రస్తుతస్థితిని తెలుసుకునేందుకు టీటీడీ వెబ్సైట్లో కాషన్ డిపాజిట్ రీఫండ్ ట్రాకర్ను పొందుపరిచాము. భక్తులు గది బుక్ చేసుకున్న మొబైల్ నంబరుతో వెబ్సైట్లో లాగిన్ అయి అకామడేషన్ - బుకింగ్ హిస్టరీ - ఆఫ్లైన్ అకామడేషన్ సిడి రీఫండ్ ట్రాకర్ను క్లిక్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు.

**నవంబరు నెలలో నమోదైన వివరాలు**

శ్రీవారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 19.73 లక్షలు,హుండీ కానుకలు - రూ. 108.46 కోట్లు,లడ్డూలు విక్రయించిన శ్రీవారి లడ్డూల సంఖ్య 97.47 లక్షలు,అన్నప్రసాదం అన్నప్రసాదం స్వీకరించిన భక్తుల సంఖ్య 36.50 లక్షలు,కల్యాణకట్ట తలనీలాలు సమర్పించిన భక్తుల సంఖ్య లక్షల 7.06 లక్షలు. వివరాలను టిటిడి కార్యనిర్వహణాధికారి ధర్మారెడ్డి వెల్లడించారు.



## తిరునామంతో శ్రీవారిని దర్శించుకున్న నారా చంద్రబాబు దంపతులు

తిరుమల మేజర్ న్యూస్: శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనార్థం సాంప్రదాయ వస్త్రాలు ధరించి నుదుటిపై తిరునామంతో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు వైకుంఠం-1 వద్దకు శుక్రవారం ఉదయం చేరుకున్నారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1 ద్వారా నారా భువనేశ్వరితో పాటు ఆలయ మహా ద్వారం వద్దకు చేరుకున్నారు ఆలయ వద్ద చంద్రబాబు నాయుడుకి టిటిడి అధికారులు ఆలయ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో నారా చంద్రబాబు నాయుడు దంపతులకు వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు శేష వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

అనంతరం ఆలయ వెలుపలకు వచ్చిన నారా చంద్రబాబు నాయుడు నేరుగా పద్మావతి సముదాయంలోని గాయత్రి నిలయంకు చేరుకుని కొంతసేపు విశ్రాంతి తీసుకుని అల్పాహారం స్వీకరించిన తర్వాత ఉదయం 9:30 గంటలకు గాయత్రి నిలయం నుంచి బయలుదేరి రోడ్డు మార్గం గుండా రేణిగుంట విమానాశ్రయం కు వెళ్లారు. అనంతరం 11:30 గంటలకు రేణిగుంట విమానాశ్రయం నుంచి బయలుదేరి మధ్యాహ్నం ఒంటి గంటకు తాడేపల్లిలోని స్వగృహంకు నారా చంద్రబాబు నాయుడు చేరుకోనున్నారు.

# తుఫాను అప్రమత్తంగా ఉన్నాం

● సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పూర్తి సన్నద్ధంగా ఉన్నాం ● మత్స్య కారులు ఎవరూ సముద్రంలోకి చేపల వేటకు వెళ్లవద్దు ● కేబినెట్ కార్యదర్శికి వివరించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్. జవహర్ రెడ్డి
● ఢిల్లీ నుండి కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ ఒడిషా, ఏపీ , తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల సిఎస్‌లతో వీడియో సమావేశం



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుఫానుగా మారనున్న ఉందని దానిని సమర్ధ వంతంగా ఎదుర్కొనేందుకు అన్ని ముందు జాగ్రత్తలతో పూర్తి సన్నద్ధంగా ఉన్నామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్. జవహర్ రెడ్డి కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబకు వివరించారు.తుఫాను కారణంగా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై శుక్రవారం ఢిల్లీ నుండి కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ ఒడిషా, ఏపీ , తమిళనాడు, వుదుచ్చేరి రాష్ట్రాల సిఎస్ లతో వీడియో సమావేశం నిర్వహించారు. విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్ జవహర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర,జిల్లా స్థాయిల్లో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేశామని, ఇప్పటికే జిల్లా కలెక్టర్లను పూర్తి అప్రమత్తం చేశామన్నారు. వాతావరణ శాఖ అంచనా ప్రకారం అల్పపీడనం తుఫానుగా మారనుందని దాని ప్రభావంతో రానున్న రెండు మూడు రోజుల్లో దక్షిణ కోస్తా ఆంధ్ర జిల్లాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు,మిగతా కోస్తా జిల్లాల్లో ఒక మాదిరి నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.4వ తేదీ సోమవారం చెన్నై- మచిలీపట్నంల మధ్య తుఫాను తీరాన్ని తాకే అవకాశం ఉందని ఆసమయంలో 80 నుండి 100 కి.మీల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందన్నారు. తుఫాను కారణంగా శనివారం ఉదయం నుండి మత్స్య కారులు ఎవరూ సముద్రంలోకి చేపల వేటకు వెళ్లవద్దని ఇప్పటికే హెచ్చరించామని సిఎస్ జవహర్ రెడ్డి చెప్పారు. తుఫాను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు వీలుగా 2 ఎన్డీఆర్ఎఫ్,6 ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచామని కేబినెట్ కార్యదర్శికి సిఎస్ వివరించారు. అదే విధంగా పౌరసరఫరాల విభాగం ద్వారా వివిధ నిత్యావసర సరుకులను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచామని అన్నారు.నీటి పారుదల,ఆర్ అండ్బి, పంచాయితీ రాజ్ శాఖలను పూర్తిగా అప్రమత్తం చేసి బలహీనంగా ఉన్న వివిధ ఏటి గట్లు,వంతెనలు తదితర ప్రాంతాల్లో ప్రత్యేక ముందుస్తు చర్యలు తీసుకోవాల్సిందిగా ఇప్పటికే ఆయా అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు.

అలాగే రక్షిత మంచినీటి సరఫరా,విద్యుత్,టెలికం, మున్సిపల్,వైద్య ఆరోగ్య తదితర శాఖల అధికారులను కూడా పూర్తిగా అప్రమత్తం చేశామని చెప్పారు.తుఫాను ప్రభావంతో ఎలాంటి పరిస్థితులు తలెత్తినా సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా పూర్తి సన్నద్ధతతో ఉందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.జవహర్ రెడ్డి కేబినెట్ కార్యదర్శికి వివరించారు. ఈ వీడియో సమావేశంలో కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ మాట్లాడుతూ తుఫాను వల్ల ప్రాణ,ఆస్థి నష్టాలను కనిష్ఠ స్థాయికి తెచ్చేందుకు పూర్తి అప్రమత్తంగా ఉండాలని నాలుగు రాష్ట్రాల సిఎస్ లకు సూచించారు.ఎన్డిఆర్ఎఫ్,కోస్టు గార్డు,నేవీ ఎయిర్ ఫోర్స్, టెలికం తదితర కేంద్ర ప్రభుత్వ శాఖలు ఏజెన్సీలు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయంతో ఉండి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఆయన ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో డిజిపి కె.వి.రాజేంద్రనాధ్ రెడ్డి, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సిసిఎల్ఏ జి.సాయి ప్రసాద్,అదనవు డిజి శాంతి భద్రతలు ఎస్.బాగ్చి, ఎస్ఇబి డైరెక్టర్ రవి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. కాగా 1వ తేదీ ఉదయం నాటికి రాష్ట్రం లోని ఎస్పిఎస్ నెల్లూరు జిల్లాలోని ఇందుకూరు పేటలో 76.2 మీ.మీలు,నెల్లూరు అర్బన్ 66.4మి.మీలు, కోవూరు 60, నెల్లూరు గ్రామీణం 57.8, పొదలకూరు 46.8,దగదర్తి 46.4, తోటపల్లి గూడూరులో 42.8 మీ.మీల వర్షపాతం నమోదైంది.అదే విధంగా తిరుపతి జిల్లా బుచ్చినాయుడు ఖండ్రిగలో 54.8,సూళ్లూరుపేటలో 53.8, నాగలపురం మండలంలో 45.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

# ఆడుదాం ఆంధ్రా

● ఇది అందరి ఆట, యువత భవిష్యత్తుకు బంగారు బాట, మీలో ఉన్న ప్రతిభను వెలికితీసే వేట'
● క్రీడలు, యువజన శాఖ మంత్రి ఆర్. కె రోజా ● గ్రామీణ స్థాయి నుంచి క్రీడాకారులను ప్రోత్సహించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం : శాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యువత కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమ వివరాలను తెలియజేస్తూ క్రీడా శాఖ మంత్రి ఆర్కే రోజా, శాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్ధ్ రెడ్డి ఆడుదాం ఆంధ్రా' ప్రోమో, బ్రోచర్ ను ఆవిష్కరించారు. శుక్రవారం విజయవాడలోని ఇందిరా గాంధి స్టేడియంలో శాప్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి రోజా మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమ వివరాలను వెల్లడించారు. ప్రజల్లో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం మరియు యువత ప్రతిభను గుర్తించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత ప్రోత్సహించేందుకు సిద్ధం చేసిన వేదికే 'ఆడుదాం ఆంధ్రా' అని పేర్కొన్నారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం కింద రాష్ట్ర వ్యాప్తంగా 51 రోజుల్లో 3 లక్షల మ్యాచ్ లు, అంటే 15,004 గ్రామ,వార్డు సచివాలయాల్లో 1.5 లక్షల మ్యాచ్ లు, 680 మండలాల్లో 1.42 లక్షల మ్యాచ్ లు, 175 నియోజకవర్గాల్లో 5,250 మ్యాచ్ లు, 26 జిల్లాల్లో 312 మ్యాచ్ లు, రాష్ట్రస్థాయిలో 250 మ్యాచ్ లు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

**క్రీడల్లో ఆడపిల్లలు ఆడువులులుగా మారేలా ఆడుదాం ఆంధ్రాను సద్వినియోగం చేసుకువాలి: మంత్రి రోజా**

క్రీడా మంత్రిగా నా జీవితంలో ఇదొక సంతోషకరమైన రోజు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఏ సీఎం ఆడుదాం ఆంధ్రా వంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టలేదు. క్రీడల పట్ల ఆసక్తి,యువత పై నమ్మకం ఉన్న వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి. చరిత్రలో కనీవినీ ఎరుగని కార్యక్రమం ఇది. సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆలోచనలను కార్యరూపం దాల్చడంలో మేం అదృష్టవంతులం. 72 గంటల్లో 5 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఇంతమంచి అవకాశం మళ్లీ వస్తుందో లేదో ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి. కోటి మంది వరకూ రిజిస్ట్రేషన్స్ చేసుకుంటారని భావిస్తున్నాం.

ఏపీని ఆటల ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలనేదే జగన్ మోహన్ రెడ్డి లక్ష్యం. ఆడపిల్లలు కూడా ఉత్సాహంగా పాల్గొనాలని మంత్రి రోజా పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్రస్థాయిలో 51 రోజుల పాటు క్రీడా సంబరం సాగనుందని మంత్రి రోజా పేర్కొన్నారు. ఈ టెక్నాలజీ యుగంలో 15 ఏళ్లు నిండిన యువతను క్రీడల్లో ప్రోత్సహించాలనే వారి ఆరోగ్యాన్ని పరిరక్షించాలనే ఉద్దేశంతోనే ముందుకు సాగుతున్నమని, యువత క్రీడల ప్రాముఖ్యతను తెలుసుకోవాలనేదే ప్రభుత్వం ప్రధానలక్ష్యమని అన్నారు. డిసెంబర్ 15 నుంచి ఫిబ్రవరి 3 వరకూ టోర్నమెంట్ జరగుతాయని తెలిపారు. మొత్తం 5 క్రీడాంశాల్లో క్రికెట్,వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ డబుల్స్ క్రీడల్లో పోటీలు జరుగుతాయని వెల్లడించారు. ఏ రాష్ట్రంలోనూ ఎవరూ చేయలేనంతగా సీఎం జగన్ పనిచేస్తున్నారని అన్నారు. రాష్ట్రస్థాయిలో క్రీడలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. రెండేళ్లు కోవిడ్ కారణంగా ఎంతో నష్ట పోయామని అయినా చంద్రబాబులాగా భయపడి జగన్ మోహన్ రెడ్డి పారిపోలేదని ప్రతి ఒక్కరికి అన్ని విధాలా న్యాయం చేస్తున్నారని అన్నారు. సంక్షేమంతో పాటు అన్నీ అందరికీ అందేలా చేస్తున్న ఒకే ఒక్కరు జగన్ అని ఉద్ఘాటించారు.

**ఆడుదాం ఆంధ్రా రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద క్రీడా సంబరం : శాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్ధ్ రెడ్డి**

రాజకీయ నాయకులు ఎన్నికలప్పుడే వస్తారనే అభిప్రాయం ప్రజల్లో ఉండేదని, కానీ సీఎం జగన్ ఏపీలో ఒక ట్రెండ్ ను సృష్టించారని శాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్ధ్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన దగ్గర్నుంచి ప్రతీ నాయకుడిని నిత్యం జనాల్లో ఉండేలా చూశారని చెప్పారు. ఆడుదాం ఆంధ్రా రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద క్రీడా సంభరమని ఆంధ్రప్రదేశ్ చరిత్రలో మొట్టమొదటి సారి ఈ ముందడుగు వేసింది జగన్ మాత్రమే స్పష్టం చేశారు. గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సుమారు కోటి మంది రిజిస్ట్రేషన్స్ చేసుకుంటారని అంచనా వేస్తున్నామని చెప్పారు. ఆడుదాం ఆంధ్రాను యువత వినియోగించు కోవాలని పిలువునిచ్చారు.

## హెచ్ఐవీ ఎయిడ్స్ రహిత సమాజమే మన లక్ష్యం

# నిర్మూలనే మన ధ్యేయం

● లెట్ కమ్యూనిటీస్ లీడ్ అంటే హెచ్ఐవీ నివారణకు కమ్యూనిటీ నాయకత్వం వహించాలి
● ఎయిడ్స్ ఉన్న వారిని సమాజంలో కలుపుకోవాలి ● ఏఆర్టీ మందులు తీసుకుంటూ సాధారణ జీవితం సాధ్యం ● హెచ్ఐవీ మందులు అన్ని సెంటర్లలో అందుబాటులో ఉన్నాయి ● ఎయిడ్స్ మరణాల సంఖ్య గణనీయంగా తగ్గింది ● హెచ్ఐవీ వ్యాప్తి మన రాష్ట్రంలో 95 శాతం తగ్గుదల● ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజేంద్రకుమార్





విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : హెచ్ఐవీ ఎయిడ్స్ రహిత సమాజమే మన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజేంద్ర కుమార్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని వురస్కరించుకుని విజయవాడలోని తుమ్మల పల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రాష్ట్ర స్థాయిలో లెట్ కమ్యూనిటీస్ లీడ్ అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎస్ఏసీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ దేశంలో ఉన్న మొత్తం హెచ్ఐవి రోగుల సంఖ్యలో మన రాష్ట్రంలో 13% మాత్రమే ఉన్నారన్నారు. రాష్ట్రంలో ఉన్న కమ్యూనిటీ పెద్దలు, భాగస్వాములు కలిసి హెచ్ఐవిని ఎదుర్కోవడానికి అనేక వినూత్న కార్యక్రమాలను చేపట్టడంతో రాష్ట్రంలో హెచ్ఐవి ఇన్ఫెక్షన్ శాతం 2014తో పోలిస్తే 2021 కి 68% తగ్గిందన్నారు. అదే విధంగా ఎయిడ్స్ మరణాల సంఖ్య 73.75 శాతానికి తగ్గాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కొత్త కార్యక్రమాలను నిర్వహించి వాటితో సత్ఫలితాలు సాధించి దేశానికే మార్గదర్శకంగా నిలవగా ఈ పద్ధతులను దేశమంతా అనుసరించడం గర్వకారణమన్నారు. ఇకపై రాష్ట్రంలో కొత్త హెచ్ఐవీ కేసులు రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని పిలువునిచ్చారు. ఏఆర్టీ మందులు తీసుకుంటూ హెచ్ఐవీ రోగులు సాధారణ జీవితం గడపవచ్చని సూచించారు.

ఏఆర్టీ మందులు రాష్ట్రంలో అన్ని హెల్త్ సెంటర్లలో అందుబాటులో ఉన్నాయన్నారు. హెచ్ఐవీ రోగులకు మానసిక స్థైర్యాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గర్భిణీ స్త్రీలలో హెచ్ఐవి, సిఫిలిస్ లేకుండా చూడడం, వివక్షను తొలగించడం ప్రమాదకర ప్రవర్తన కలిగిన వారిలో సుఖ వ్యాధులు మరియు జననేంద్రియ వ్యాధులకు ప్రత్యేక సేవలు అన్ని చోట్ల అందేలా చూడడంతో హెచ్ఐవీ వ్యాప్తిని అరికట్టగ లిగామని ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజేంద్ర కుమార్ వివరించారు. రాష్ట్రంలో15 నుంచి 49 సంవత్సరాల వయస్సు గల వారిలో హెచ్ఐవి 0.67% ఉండగా, హిజ్రాలు/ ట్రాన్స్ జెండర్స్ లో 4.61% , ఖైదీలలో 3.25%, స్వలింగ సంపర్కులలో 2.06%, సెక్స్ వర్కర్స్ లో 1.78%, మాదక ద్రవ్యాలు వినియోగించే వారిలో 1.78%, వలసదారులలో 0.93%, ట్రక్కర్స్ లో 0.6 శాతంగా ఉందని తెలిపారు.

నాకో ఆదేశాల మేరకు రాష్ట్రంలో మే 23 నుండి యూత్ ఫెస్ట్ - 2023 నిర్వహించామని, ప్రధానంగా మారథాన్ క్విజ్ పోటీలు కూడా నిర్వహించినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజేంద్ర కుమార్ తెలిపారు. రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానాల్లో నిలిచిన వారిని అక్టోబర్ 8వ తారీఖున గోవాలో నిర్వహించిన జాతీయస్థాయి 10 కే మారథాన్ కు పంపించామన్నారు. రాష్ట్రానికి చెందిన ట్రాన్స్ జెండర్స్ ఇద్దరు తొలి, ద్వితీయ బహుమతులు సాధించారని చెప్పారు. హెచ్ఐవి తో పాటు యోగ, శారీరక వ్యాయామం, పోషకాహారంపై రాష్ట్ర యువతలో అవగాహన కల్పించి వారిలో దయాబెటిస్, రక్త పోటు రాకుండా చేయడం కోసం ప్రత్యేకంగా సేఫ్ లైఫ్ క్యాంపెయిన్ ను చేపట్టామన్నారు. ఈ కార్యక్రమం మొదటగా ఏపీ శాక్స్, యునిసెఫ్ కేఎల్ యూనివర్సిటీలో ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఇందులో 66 మంది సభ్యులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ఆరు నెలల ఫెలోషిప్ ను పూర్తి చేశారని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండటం ఎలా, వ్యాధులకు దూరంగా ఉండడం ఎలా, వ్యాధులు ఉన్న వారిని ఎక్కడికి వెంటనే పంపాలి తదితర విషయాలను గ్రామస్థాయిలో జనాభాకు తెలపడం జరిగిందన్నారు. అలాగే సేఫ్ లైఫ్ క్యాంపెయిన్ ను మరో నాలుగు యూనివర్సిటీల్లో కూడా ఈ సంవత్సరం చేపట్టడానికి యునిసెఫ్ సహకారంతో ఏపీ సాక్స్ సిద్ధంగా ఉందన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ సమరం మాట్లాడుతూ 1990 నుంచి తన వంతుగా హెచ్ఐవీ రోగులకు అవగాహన కల్పించటంతో పాటు వారిలో మానసిక స్థైర్యాన్ని నింపి వారు సాధారణ జీవనం సాగేలా సహకారం అందిస్తున్నట్లు తెలిపారు.

రెండు దశాబ్దాల క్రితం వరకు హెచ్ఐవీ రోగుల్లో ఆఫ్రికా మొదటి స్థానంలో ఉంటే భారత్ రెండో స్థానంలో ఉండేదని కానీ ఇప్పుడే మన ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇవ్వటంతో మన జనాభాలో కేవలం 0.2 శాతం మాత్రమే ఉందని వివరించారు. 2030 నాటికి హెచ్ఐవీ రోగాన్ని మన సమాజం నుంచి పూర్తిగా నిర్మూలించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. నేడు మందులు అందుబాటులో ఉండటంతో భయపడాల్సిన పనిలేదన్నారు. ఎయిడ్స్ ఉన్న వారిని సైతం కొన్ని జాగ్రత్తలు పాటిస్తూ వివాహం కూడా చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమానికి ముందుగా పురవీధుల్లో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు పోస్టర్ లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎయిడ్స్ నిర్మూలనకు విశేష కృషి చేసిన సంస్థలు, ప్రతినిధులకు అవార్డులను అందచేశారు. ముందుగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్ ఎస్పీ రాహుల్, అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కోటేశ్వరి, సుబ్రహ్మణ్యం, మంజుల, ఉషారాణి, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతుకు

## ఎకరాకు రూ.50 వేలు పరిహారం చెల్లించాలి

**ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి**
**రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీరుకు వినతి పత్రం సమర్పించిన ఏపీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు**



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతి నిధి : కరువు కారణంగా రాష్ట్రంలో పంట నష్టపోయిన రైతుకు కనీసం రూ.50 వేలు పరిహారం చెల్లించాలని, ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబానికి రూ.25 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం గవర్నర్ యస్. అబ్దుల్ నజీర్కు రాష్ట్ర పరిస్థితులపై సమర్పించిన వినతి పత్రంలో రుదర్రాజు పై విధంగా కోరారు. రాష్ట్ర గవర్నర్ను కలిసిన అనంతరం రుదర్రాజు మీడియాతో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు సమస్యల మీద గవర్నరు దృష్టికి తీసుకొచ్చినట్టు చెప్పారు. నీటి వనరుల సమస్యను రైతుల ఆత్మహత్యలు కరువు కాటకాలతో వలసలతో రాష్ట్రం దుర్భిక్షంగా మారిందని వినతి పత్రంలో పేర్కొన్నట్టు తెలిపారు. పల్నాడు జిల్లాలో శ్రీకాంత్ అనే రైతు ఆత్మహత్య చేసుకోవడాన్ని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. కర్నూల్, ఆదోని తదితర ప్రాంతాలలో రైతుల ఆత్మహత్యలు వారి సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరినట్టు తెలిపారు ఏపీలో పలు సమస్యల పైన ఇచ్చిన వినతి పత్రాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానని గవర్నరు సానుకూలంగా స్పందించినట్టు రుదర్రాజు మీడియాకు తెలిపారు. గవర్నరును కలిసిన వారిలో కార్యనిర్వాహక అధ్యక్షులు మస్తాన్ వలి, సుంకర పద్మశ్రీ, రాష్ట్ర రైతు శాఖ చైర్మన్ జెట్టి గురునాథరావు, నగర అధ్యక్షుడు నరహరశెట్టి నరసింహారావు ఉన్నారు.

## క్రీడాప్రతిభకు అవకాశాలు

**: హోంమంత్రి తానేటి వనిత**



కొవ్వూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : క్రీడాకారుల్లో దాగియున్న ప్రతిభను వెలికితీసి జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దేంకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. ఈ క్రీడా పోటీలను గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో డిసెంబర్ 15వ తేదీ నుంచి ఫిబ్రవరి 3వ తేది వరకూ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని అందరూ విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం హోంమంత్రి క్యాంపు కార్యాలయంలో ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచి క్రీడాకారుల్లో ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా పోటీలను నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. యువత అంతా క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆరోగ్యంగా ఉండాలని, శరీర దృఢత్వం పెంచుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ద్వారా క్రీడాకారుల జీవనశైలి లో మార్పులు వస్తాయన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా క్రీడా మైదానాల్లో క్రికెట్, వాలీబీల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ వంటి ప్రముఖ క్రీడలతో పాటు స్థానిక ప్రాధాన్యమున్న క్రీడలకు సంబంధించిన పోటీలు జరుగుతాయన్నారు. 15 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించేందుకు క్రీడాకారుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. ప్రతి గ్రామం నుంచి ఏదో ఒక క్రీడలో క్రీడాకారులు తప్పనిసరిగా పోటీలో పాల్గొనెలా యువత ముందుకు రావాలని పిలువునిచ్చారు. క్రీడాకారులు 1902 నంబర్కు కాల్చేసి లేదా తమ సమీపంలోని సచివాలయం నందు రిజిస్ట్రేషన్ చేసుకుని పాల్గొనవచ్చని తెలిపారు.

## ఎన్నికల ముందు చంద్రబాబు సానుభూతి డ్రామా

● 20 ఏళ్ల క్రితం ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో ఫలితమివ్వని తొలి సానుభూతి నాటకం ● చంద్రబాబు అనారోగ్య జైలు జీవితంతో నిండిన నేటి కొత్త డ్రామా రక్తికట్టిస్తుందా? ● వైసీపీ ఎంపి విజయసాయిరెడ్డి



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు ఒక అవినీతి కేసులో నిందితునిగా ఉండి కూడా ఐదారు నెలల్లో జరిగే పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కొత్త నాటకానికి తెరతీయబోతున్నాడని రాజ్యసభ సభ్యులు,వైఎస్ఆర్ సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి వి విజయసాయిరెడ్డి అన్నారు. ఏపీ స్కిల్ డెవలెప్మెంట్ కేసులో తీవ్ర అభియోగాలతో రాజమండ్ర జైలుకెళ్లిన మాజీ సీఎం బాబు తన వయసు, అనారోగ్యం అనే అంశాల ఆధారంగా న్యాయస్థానాల్లో బెయిలు పొందారని చెప్పారు . అంతటితో ఆగకుండా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తన అరెస్టు, నిర్బంధం, అనారోగ్యం కారణాలుగా చూపించి సాధించిన బెయిలు ఆధారంగా ఆంధ్రా ఓటర్ల సానుభూతి పొందాలని గట్టి పథకాలే రచిస్తున్నారని చెప్పారు. తగిన కారణంతో ఏపీ సీఐడీ పోలీసులు అరెస్టు చేసి నిర్బంధంలోకి తీసుకోవడం వల్ల ప్రజల నుంచి బాబుకి ఎలాంటి మద్దతుగాని, సానుభూతి కానీ రాలేదన్నారు. అయినా తన పార్టీకి, తనకు, తన కుటుంబానికి ఏదో అన్యాయం జరిగినట్టు చంద్రబాబు అండ్ కంపెనీ ఆడుతున్న నాటకాలను తెలుగు ప్రజలు చక్కగా అర్థం చేసుకుంటున్నారని తెలిపారు.

తానేదో సత్యహరిచంద్రుడు అయినట్టు, ఈ పురాణ పురుషుడిలా ఇతరుల కుట్రల వల్ల కష్టాల పాలైనట్టు ప్రజలను నమ్మించి వారి సానుభూతి పొందడానికి చంద్రబాబు ఎంతగానో ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. విజ్ఞులైన రాష్ట్ర ఓటర్లు టీడీపీ తాజా నాటకం వెనుక అసలు ఉద్దేశం ఏమిటో గ్రహిస్తున్నారని తెలిపారు. అందుకే, బాబు సానుభూతి డ్రామా ఇక ముందు బాకా రక్తి కట్టించి ప్రజలను ఆకట్టుకోలేదని, ఏ టీనేజీ కుర్రాడిని అడిగినా చెబుతాడని అన్నారు. సరిగ్గా రెండు దశాబ్దాల క్రితం 2003 సెప్టెంబర్ లో తన అస్తవ్యస్థ పాలనకు తొమ్మిదేళ్లు నిండాక నాటి ఉమ్మడి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకి జనం ముందు సానుభూతి నాటకం ఆడే అవకాశం వచ్చింది. ఆ ముఖ్యమంత్రి స్వల్ప గాయాలతో బయటపడ్డారని గుర్తు చేశారు. టీడీపీ పాలనలో జనం పడుతున్న కష్టాలు తెలుసుకోవడానికి అప్పటికే జననేత వైఎస్ రాజశేఖరరెడ్డి 11 జిల్లాల మీదుగా సాగిన 1475 కిలోమీటర్ల పాదయాత్రను 68 రోజుల్లో పూర్తి చేశారని తెలిపారు. చేవెళ్లలో మొదలయి ఇచ్ఛాపురంలో ముగిసిన రాజన్న పాదయాత్ర తెలుగు ప్రజలను చైతన్యవంతుల్ని చేసిందని చెప్పారు. ఆయనే కాబోయే ముఖ్యమంత్రి అనే జనవాక్యం ప్రచారంలోకి వస్తోంది. ఈ నేపథ్యంలో తనపై నక్సలైట్లు జరిపిన దాడిని రాజకీయంగా వాడుకోవాలని చంద్రబాబు చూశారని చెప్పారు. అలిపిరి మందుపాతర పేలుడులో తనకు చాలా స్వల్ప గాయాలే తగిలినా గాని ఈ సంఘటనను తనపై జనం నుంచి సానుభూతి కురిపించేలా మలువు తిప్పాలనుకున్నారు. ప్రజల్లో ఉప్పొంగే సానుభూతి ని అసెంబ్లీ ఎన్నికల్లో ఉపయోగించుకుని మరో ఐదేళ్లు తన పాలన కొనసాగించడానికి గట్టి ప్రయత్నమే చేశారని చెప్పారు.

టీమ్ వర్క్‌తో పనిచేసిన నాటక పరిషత్తులకు

## డా వైఎస్సార్ రంగస్థల పురస్కారం

● ఏటా 5 లక్షల నగదు బహుమతి ● వైఎస్సాఆర్ ప్రతిమ జ్ఞాపిక
● నామినేషన్లకు ఆహ్వానం

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈ ఏడాది నుంచి డా. వై.ఎస్.ఆర్. రంగస్థల పురస్కారం పేరుతో నాటక సమాజాల ప్రోత్సాహానికి ఏటా ఒక అవార్డును ప్రభుత్వం ప్రకటించనుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర టీవీ , నాటకరంగ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరక్టర్, సమాచార పౌరసంబంధాల శాఖ ఎక్స్ అఫిషియో సెక్రటరీ తుమ్మ విజయకుమార్ రెడ్డి ఏ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. నాటక రంగంపై ఆసక్తిగల కళా ప్రియులకు వేదిక కల్పించి, ఆ రంగం వృద్ధికి గణనీయమైన కృషి చేసిన సమాజాలు, పరిషత్తులకు రూ. 5,00,000 నగదు, వైఎస్సాఆర్ ప్రతిమ మొమెంటోతో సత్కరిస్తూ అరుదైన గౌరవం నాటక సమాజాలకు ప్రభుత్వం కల్పించబోతున్నది. ఈ మేరకు ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీచేసింది. నంది నాటకోత్సవాలు సందర్భంగా అదే వేదికపై వ్యక్తిగత స్థాయిలో నాటక రంగంలో విశేష కృషి చేసిన నటులకు, కళాకారులకు ఎన్టీఆర్ రంగస్థల పురస్కారం పేరుతో అవార్డు ప్రదానం చేస్తున్నది. కాగా ఇప్పుడు మొదటిసారి ఈ రంగంలో సమిష్టి కృషితో (టీమ్ వర్క్) పనిచేసిన సమాజాలకు, పరిషత్తులకు ఈ అవార్డుతో గుర్తింపు లభించనుంది.

సూర్య
cinema@suryaa.com
విజయవాడ
శనివారం
2 డిసెంబర్ 2023


# సూర్య సినిమా

# బచ్చలమల్లి గ్రాండ్‌గా ప్రారంభం

హీరో అల్లరి నరేష్ తన 63 వ చిత్రం కోసం సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ దర్శకుడు సుబ్బు మంగాదేవితో చేతులు కలిపారు. బ్లాక్ బస్టర్ 'సామజవరగమనా' చిత్రాన్ని అందించిన హాస్య మూవీస్ బ్యానర్పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఇది బ్యానర్లో ప్రొడక్షన్ నెం. 4. మేకర్స్ ఎన్63 టైటిల్ను అనౌన్స్ చేశారు. ఈ చిత్రానికి 'బచ్చల మల్లి' అనే పవర్ ఫుల్ టైటిల్ పెట్టారు. టైటిల్ పోస్టర్లో పూర్తిగా లోడ్ చేయబడిన ట్రాక్టర్ లోయలో పడిపోతున్నట్లు కనిపిస్తోంది. ట్రాక్టర్పై టైటిల్ రాసి ఉంది. టైటిల్ పోస్టర్ ద్వారా సినిమాలో యాక్షన్ ఎక్కువగా ఉంటుందని అర్థమౌతోంది. బచ్చల మల్లి ఈరోజు గ్రాండ్ గా లాంచ్ అయింది. ముహూర్తం షాట్కు ప్రతాప్రెడ్డి కెమెరా స్విచాన్



చేయగా, అనిల్ రావిపూడి క్లాప్ ఇచ్చారు. విజయ్ కనకమేడల తొలి షాట్కి గౌరవ దర్శకత్వం వహించారు. స్క్రిప్ట్ని మారుతీ, బుచ్చిబాబు మేకర్స్కి అందజేశారు. అల్లరి నరేష్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన అనౌన్స్మెంట్ వీడియో సూచించినట్లుగా, న్యూ -ఏజ్ యాక్షన్ డ్రామాగా యూనిక్ కథతో ఈ చిత్రం రూపొందుతోంది. అల్లరి నరేష్ ఇంటెన్సివ్ రోల్ ప్లే చేయబోతున్నారు. పూర్తిగా కొత్త లుక్ లో కనిపించనున్నారు. అల్లరి నరేష్ కు జోడిగా అమృతా అయ్యర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో కోట జయరామ్, రావు రమేష్, సాయి కుమార్, ధనరాజ్, హరితేజ లాంటి ప్రముఖ నటీనటులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.

# వధువు వెబ్ సీరీస్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది

సరికొత్త కంటెంట్ తో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటున్న డిస్నీ ప్లస్ హాట్ స్టార్ అందిస్తున్న మరో ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ వధువు. ఈ వెబ్ సిరీస్ లో అవికా గోర్, నందు, అలీ రెజా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ వెబ్ సిరీస్ ను ఎస్వీఎఫ్ బ్యానర్ లో శ్రీకాంత్ మొహ్తా, మహేంద్ర సోని నిర్మిస్తున్నారు. పోలూరు కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ నెల 8వ తేదీ నుంచి వధువు వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కాబోతోంది. ఈ సందర్భంగా వధువు వెబ్ సిరీస్ హైలైట్స్, ఇందులో నటించిన ఎక్స్పీరియన్స్ తెలిపింది అవికా గోర్.

డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో ఇటీవల మాన్షన్ 24 అనే వెబ్ సిరీస్ లో నటించాను. అదే టైమ్ లో వధువు ప్రాజెక్ట్ గురించి చెప్పారు. బెంగాలీ సక్సెస్ ఫుల్ వెబ్ సిరీస్ ఇందును తెలుగులోకి వధువుగా తీసుకొస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ నా దగ్గరకు వచ్చినప్పుడు ఎగ్జైట్ అయ్యాను. ఎందుకంటే ఇలాంటి స్క్రిప్ట్ లో నేను ఇప్పటిదాకా నటించలేదు. నేను గతంలో చేసిన బబ్లీనెస్ ఈ క్యారెక్టర్ లో ఉండదు. ఒక యూనిక్ క్యారెక్టర్ దొరికింది. వధువు వెబ్ సిరీస్‌లో హారర్ ఎలిమెంట్స్ ఉంటాయా అని అందరూ అడుగుతున్నారు. ఇందులో హారర్ ఎలిమెంట్స్ ఉండవు. థ్రిల్లర్ జానర్ లో ఇంట్రెస్టింగ్‌గా సాగుతుంది. మీరు ట్రైలర్‌లో చూసినట్లు మిస్టరీ సన్నివేశాలు ఉంటాయి. టీవీలో సీరియల్స్ చేసిన అనుభవం నాకు ఉంది. టీవీ ఆడియెన్స్ కు ఎలాంటి కంటెంట్ ఇష్టమో..అది వధువు లో ఉంటుంది. ఇప్పటిదాకా ఓటీటీ చూడకుండా టీవీ కంటెంట్ ఇష్టపడేవారు వధువు కోసం ఓటీటీకి వస్తారనే నమ్మకం ఉంది. ఆ సెక్షన్ ఆడియెన్స్ ను



వధువుతో బాగా ఆకర్షించబోతున్నాం. వధువు స్క్రిప్ట్ చెప్పినప్పుడు డైరెక్టర్ అందులోని ప్రశ్నలు నాకు ఇంట్రెస్టింగ్ గా అనిపించాయి. ఇలా ఎందుకు జరిగింది అనే ఎన్నో ప్రశ్నలు స్క్రిప్ట్ లో ఉంటాయి. అవన్నీ ఆడియెన్స్ కు కూడా చాలా ఇంట్రెస్టింగ్ గా అనిపిస్తాయి. బెంగాలీ ఒరిజినల్ వెబ్ సిరీస్ ఇందులోని కొన్ని ఎపిసోడ్స్ చూశాను. జస్ట్ ఎలా ఉంటుందో తెలుసుకోవడానికే ఆ ఎపిసోడ్స్ చూశా. మొత్తం చూస్తే నేను ఇందులా నా వెర్షన్ లో సహజంగా నటించలేనేమో అనిపించింది. వధువు స్క్రిప్ట్ లోని సస్పెన్స్ ఆకట్టుకుంటుంది. వధువులో ఫస్ట్ ఎపిసోడ్ లోనే పెళ్లి సీన్ చేస్తున్నప్పుడు వెబ్ సిరీస్ కోసం మళ్లీ పెళ్లి కూతురు అయ్యా అనిపించింది. చిన్నారి పెళ్లి కూతురు టైమ్ కు వధువు చేసేప్పటికి నటిగా నాకున్న నాలెడ్జ్, అనుభవంలో చాలా మార్పు ఉంది.

## సంక్రాంతి బరిలో


# గెలిచేదెవరు? ఓడేదెవరు?



**టాలీవుడ్‌లో సంక్రాంతికి రెండు.. మూడు సినిమాలు ఒకేసారి రిలీజ్ అయితే థియేటర్ల కోసం గొడవలు.. ఇటు అభిమానుల రచ్చ మామూలుగా ఉండదు. అందులో చిరంజీవి, బాలకృష్ణ లాంటి స్టార్ హీరోలు సినిమాలు ఒకేసారి రిలీజ్ అయితే ఎంత పెద్ద హంగామా ? నడుస్తుందో చూస్తూనే ఉంటాం. అయితే ఒకేసారి రెండు మూడు పెద్ద హీరోల సినిమాలు థియేటర్లకు వచ్చి హిట్ అయిన సందర్భాలు చూస్తున్నాం. అయితే వచ్చే సంక్రాంతికి ఏకంగా ఐదు సినిమాలు థియేటర్లలోకి వస్తున్నాయి.**

సంక్రాంతి అంటే పెద్ద పండుగ కొత్త అల్లుళ్లు.. కొత్త కోడళ్లు.. కోడిపందాలు, పిండివంటలు.. గాలిపటాలు.. వీటితోపాటు కొత్త సినిమాలు థియేటర్లలో సందడి చేస్తాయి. అందులోనూ పెద్ద హీరోల సినిమాలంటే వాటికి ఉండే బజ్ వేరే అని చెప్పాలి. నేనంటే నేనంటూ ఒకరికి మించిన ఒకరు కథలు ఎంచుకుని ముందుకు దూసుకువస్తుంటారు. పండగ అంటే చాలు పెద్దా.. చిన్నా.. అన్న తేడా లేకుండా హీరోలు తెగ పోటీపడిపోతున్నారు.





ఇందులో ఎవరు ముందుకు వస్తారో ? ఎవరు వెనక్కి తగ్గుతారో తెలియటం లేదు గాని ప్రస్తుతానికి ఎవరికి వారు తాము సంక్రాంతి బరిలో ఉంటామని చెబుతున్నారు. మహేష్ బాబు గుంటూరు కారం ఇప్పటికే సంక్రాంతి ఫిక్స్ అయింది. ఈ కారం ఘాటు తెలియాలంటే సినిమా చూడాల్సిందే మరి. అందులోనూ హీరో మహేష్ అంటే ఆ మజానే వేరప్ప. అమ్మాయిల గుండెల్లో యువరాజు ఎప్పటికీ అలానే ఉంటుంది ఆ ముద్ర. గుంటూరు కారం సినిమా యాక్షన్, రొమాంటిక్ ఎంటర్టైనర్ చిత్రం ఇందులో ఇందులో మహేష్, పూజ హెగ్డే, శ్రీలీల, సంయుక్త మీనన్ తదితరులు నటిస్తున్నారు. ఈ సినిమాకి దర్శకత్వం త్రివిక్రమ్ వహిస్తున్నారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్పై సూర్యదేవర రాధాకృష్ణ (చినబాబు) ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. థమన్ స్వరాలు సమకూర్చుతున్నారు.

### ఫస్ట్ స్ట్రైక్ ఎలా ఉందంటే...

మహేష్ బాబు చిటికెవేయగానే..యాక్షన్ ఎపిసోడ్తో మొదలవుతుంది. సంగీత దర్శకుడు థమన్ సమకూర్చిన నేపథ్య సంగీతంతోపాటు యాక్షన్ సీన్స్ వున్నాయి. సన్నకర్ర రవడదెబ్బ.. హుయ్.. హే.. సరసరా సురసుర అంటుంది కారం.

ఆ మరుసటి రోజు వెంకటేష్ సైంధవ్ విడుదలకు సిద్ధమవుతుంది. విక్టరీ వెంకటేష్ 75వ ల్యాండ్ మార్క్ చిత్రం సైంధవ ఈరోజు హైదరాబాద్లోని రామానాయుడు స్టూడియోస్లో కోర్ టీమ్తో పాటు పలువురు ప్రత్యేక అతిథుల సమక్షంలో పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. నిహారిక ఎంటర్టైన్మెంట్ బ్యానర్పై వెంకట్ బోయనపల్లి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నారు.

రవితేజ ఈగిల్ సినిమాలు కూడా ఉన్నాయి. ఇక దిల్ రాజు బ్యానర్లో విజయ్ దేవరకొండ నటిస్తున్న ఫ్యామిలీ స్టార్ సినిమా కూడా సంక్రాంతి రేసులోనే ఉంది. రవితేజ తాజాగా తన కొత్త సినిమాని టాలీవుడ్ సినిమాటోగ్రాఫర్ కార్తీక్ ఘట్టమనేనితో అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే. కార్తికేయ 2 తో పాటు రవితేజ సినిమాలు ధమాకా, డిస్కో రాజా చిత్రాలకు సినిమాటోగ్రాఫర్ గా చేసిన కార్తీక్.. దర్శకుడిగా పరిచ యం అవుతూ ఈ మూవీని డైరెక్ట్ చేస్తున్నాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ సినిమాని ప్రతిష్టాత్మకంగా నిర్మించబోతోంది. ఈ మూవీ టైటిల్ ని నేడు (జూన్ 12) ఒక వీడి యో ద్వారా అనౌన్స్ చేస్తా మంటూ నిన్న తెలియజేశారు. తాజాగా ఆ అనౌన్స్మెంట్ వచ్చేసింది. వీటితోపాటు యువ హీరో తేజ సజ్జ నటిస్తున్న హనుమాన్ కూడా సంక్రాంతి రేసులో ఉంది. అయితే హను మాన్ ఈ రేసు నుంచి తప్పుకుంటుందన్న ప్రచారం గట్టిగా వినిపిస్తోంది. టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ తన ఒక్కో సినిమాను డిఫరెంట్ జోనర్లో రూపొందిస్తుం టాడు. అ వంటి ప్రయో గాత్మక చిత్రంతో



దర్శకుడిగా [illegible] ప్రశాంత్.. ఆ తర్వాత కల్కి, జాంబీ రెడ్డి వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్నాడు. తెలుగులో మొట్ట మొదటి జాంబీ జోనర్లో చిత్రంగా తెరకెక్కిన జాంబీ రెడ్డిలో తేజ సజ్జానే హీరో. ఇప్పుడు వీళ్లిద్దరూ కలిసి రూపొందించిన సూపర్ హీరో చిత్రమే హనుమాన్. ఈ పాన్ వరల్డ్ మూవీలో అమృత అయ్యర్ కథానాయిక. కాగా.. హనుమాన్ షూటింగ్ మొత్తం పూర్తయిందని మేకర్స్ తాజాగా ప్రకటించారు. సంక్రాంతి బాక్సాఫీస్ రంజుగా మారిన సంగతి తెలిసిందే. గుంటూరు కారం, హనుమాన్, సైంధవ్, ఈగల్.. ఈ 4 సినిమాలు సంక్రాంతికి విడుదల కావడం ఖాయమని తేలిపోయింది. విజయ్ దేవరకొండ చిత్రం ఫ్యామిలీ స్టార్ సంక్రాంతి రేసు నుండి వాయిదా పడింది. ఇక తమిళ డబ్బింగ్ చిత్రాలు కెప్టెన్ మిల్లర్, లాల్ సలామ్, అయలాన్ సంక్రాంతికి వస్తున్నప్పటికీ వాటి ప్రభావం తక్కువే. గుంటూరు కారం, హనుమాన్, సైంధవ్, ఈగల్ మాత్రం పోటీ పడుతున్నాయి. వీటికి భారీగా థియేటర్లు దక్కాయి. అయితే లిస్ట్ లో నాగార్జున నటిస్తున్న నాసామి రంగ కూడా ఉంది. ఈ



సినిమాకు చాలా తక్కువ థియేటర్లు రావడంతో సంక్రాంతికి వాయిదా పడే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. అయితే సంక్రాంతి సీజన్ను మిస్ చేసుకో వద్దని నాగార్జున తన టీమ్‌కు సూచించాడు. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ ప్రైమ్‌షో ఎంటర్‌టైన్మెంట్ పతాకంపై కె. నిరంజన్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కాగా, షూటింగ్ మొత్తం పూర్తయిందని సోషల్ మీడియా అకౌంట్స్‌లో ప్రకటించిన మేకర్స్.. మూవీ యూనిట్‌తో చిన్నపాటి వీడియోను కూడా రిలీజ్ చేశారు. ప్రస్తుతానికి పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నట్లు తెలుస్తుండగా.. త్వరలోనే విడుదల తేదీని ప్రకటించనున్నారు.

నాగార్జున నా సామిరంగా సినిమా కూడా సంక్రాంతికి అంటున్నా ఇంత గట్టి పోటీ మధ్యలో రిలీజ్ అవుతుందా ? అన్న సందేహాలే ఉన్నాయి.

ప్రస్తుతానికైతే మహేష్ బాబు గుంటూరు కారం వెంకటేష్ సైంధవ్ రవితేజ ఈగిల్ విజయ్ దేవరకొండ ఫ్యామిలీ స్టార్ సినిమాలు కచ్చితంగా సంక్రాంతి రేసులో ఉండనున్నాయి. మరి ఈ నాలుగు సినిమాల పోటీలో ఎవరు గెలుస్తారు ? ఎవరు ఓడతారు.. ఈసారి సంక్రాంతి బాక్సాఫీస్ విన్నర్ ఎవరు అన్నది ? కాలమే నిర్ణయించాలి.

# ఎమోషనల్ జర్నీగా రూపొందిన డంకీ

బాలీవుడ్ కింగ్ ఖాన్ షారూక్, రాజ్ కుమార్ హిరాణి కాంబినేషన్లో తెరకెక్కిన భారీ బడ్జెట్ మూవీ డంకీ. ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 21న గ్రాండ్ రిలీజ్ కానుంది. ప్రతి రోజు ఈ మూవీ నుంచి రిలీజ్ అవుతున్న మూవీ కంటెంట్ అంచనాలను పెంచుతూ వస్తోంది. ఇప్పటికే డంకీ డ్రాప్ 2 అంటూ లుట్ పుట్ గయా.. సాంగ్ను మేకర్స్ విడుల చేసిన సంగతి తెలిసిందే. ప్రీతమ్ సంగీత సారథ్యంలో ఈ సాంగ్ను సోనూ నిగమ్ అద్భుతంగా పాడారు. దీంతో పాటు డంకీ డ్రాప్ 1 అంటూ ఓ వీడియోను కూడా అంత కంటే ముందుగానే మేకర్స్ ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. వీటిని ప్రేక్షకులు అపూర్వంగా ఆదరించారు. షారూక్, సోనూ నిగమ్ కాంబినేషన్ లో వచ్చిన పాటలన్నీ పెద్ద హిట్ సాంగ్స్ గా నిలిచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు డంకీ కోసం వీరిద్దరూ మరోసారి నికలె ది కబీ హమ్ ఘర్ సే సాంగ్తో మ్యాజిక్ను క్రియేట్ చేశారు. విడుదల చేసిన డంకీ డ్రాప్ 3లోని నికలె ది కబీ హమ్ ఘర్ సే సాంగ్ సినిమాలో ఎమోషనల్ పార్ట్ లో మరో హృద్యమైన పొరను అదనంగా జోడించింది. నలుగురు స్నేహితులు విదేశాలకు వెళ్లాలని తాపత్రయ పడతారు. వారి భావోద్వేగ ప్రయాణంలో ఉండే ఆరాటాన్ని చెప్పే ప్రయత్నం చేశారు. ఈ పాటలో భవిష్యత్తులో బావుండాలనే ఉద్దేశంతో విదేశాల్లో ఉంటుంటారు. అలాంటి వారు తమ మాతృదేశానికి దూరమై దానిపై చూపించే ప్రేమను ఈ పాట వెల్లడి చేస్తుంది. కొన్ని నిజ ఘటనలను ఆధారంగా చేసుకుని రాజ్ కుమార్ హిరాణి.. డంకీ సినిమాను హృద్యంగా తెరకెక్కించారు. ఇది ప్రేమ, స్నేహం వంటి భావోద్వేగాలను ఆవిష్కరించే చిత్రం. సినిమాలో పాత్రలు ఎదుర్కొనే సమస్యలను నవ్వు తెప్పించేలా చూపిస్తూనే గుండె పొరలను తాకేంత భావోద్వేగంతో నిండి ఉండేలా ఆవిష్కరించారు. హర్డీ, మను, బగ్గు, బల్లి అనే స్నేహితులు వారి జీవితాన్ని మార్చే ప్రయాణాన్ని ప్రారంభించినప్పుడు వారికి ఇల్లు, తమకిష్టమైన వారిని చూడాలనే కోరిక ఎలా ఉంటుందనే విషయాన్ని వివరించారు. నికలె ది కబీ హమ్ ఘర్ సే పాటతో మనకు కావాల్సిన వారికి దూరంగా ఉన్నప్పుడు మనసులో ఉండే వేదను పాట రూపంలో చెప్పే ఓ కొత్త ప్రపంచాన్ని పరిచయం చేశారు. హద్దులు దాటి హృదయాలను కలుపుతూ, కలలను నిజం చేసుకోవడానికి సాహసించే వారి చేదు తీపి ప్రయాణాన్ని ఈ పాట తెలియజేస్తుంది.



# సోయగాల సుందరి కేతికశర్మ

సినిమా ఇండస్ట్రీలో సక్సెస్ అందుకోకపోయినా సోషల్ మీడియాలో మాత్రం భారీగా ఫ్యాన్ ఫాలోవర్స్ ను సంపాదించుకుంది కేతిక శర్మ. ఈ బ్యూటీ మొదట సోషల్ మీడియాలో మంచి మోడల్ గా గుర్తింపుని అందుకుని.. ఆ తర్వాత సినిమా ఇండస్ట్రీలో అవకాశాలు అందుకుంది. ఆమె నటించిన మొదటి సినిమా రొమాంటిక్. పూరి తనయుడు ఆకాష్ హీరోగా నటించిన ఈ సినిమా విడుదలకు ముందు మంచి బజ్ క్రియేట్ చేసినప్పటికీ పెద్దగా సక్సెస్ కాలేదు. ఇక ఆ తర్వాత ఆమె మరికొన్ని అవకాశాలు అందుకున్నప్పటికీ కూడా పెద్దగా స్టార్ హీరోయిన్ రేంజ్ లో అయితే గుర్తింపును అందుకోవడం లేదు. అయితే సోషల్ మీడియాలో మాత్రం ఎప్పటికప్పుడు తన గ్లామర్ తో ఉనికిని చాటుకుంటూనే ఉంది. బికినీ కూడా కనిపించేలా తన జీన్స్ పాయింట్‌లో వయ్యారంగా ఫోటోలకు స్టిల్ ఇచ్చింది. గతంలో కూడా ఇంతకంటే ఘాటైన స్టిల్స్ తో మెప్పించిన కేతిక శర్మ ఈసారి మరింత అందంగా ఉంది అంటూ ఆమె ఫాలోవర్స్ పాజిటివ్‌గా రియాక్ట్ అవుతున్నారు. ఇక ఈ బ్యూటీ ఈ స్టిల్ చూస్తూ ఉంటే ఇండస్ట్రీలో మరికొన్ని అవకాశాలు అందుకునేలా ఉంది అంటూ మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044